# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**మంగళవారము, సెప్టెంబర్ 1, 2009**

**13 వ శా. స. II స. వాల్యూం -- V నంబరు -- 3**

**శక సంవత్సరము – 1931, భాద్రపదం – 10**

## TUESDAY, THE 1st SEPTEMBER, 2009

13 L.A. II S. VOL-- V No. - 3

*10 - Bhadra, 1931 - S.E.*

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )

(రెండవ సమావేశము : ఇరవై ఏడవరోజు)

మంగళవారము, సెప్టెంబరు , 2009

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

(వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్న

**4.** ప్రకటనలు

**1.** నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలను సభ ముందు ఉంచుటను గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు మరియు రూల్ **74, 344** క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి

**5.** సభా కార్యక్రమము

**6.** లఘుచర్చ

మన రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం గురించి

**7.** సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

**8.** లఘుచర్చ (కొనసాగింపు)

మన రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం గురించి

**9.** ప్రభుత్వ తీర్మానము

మన రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం గురించి

**10.** ప్రభుత్వ బిల్లు

**2009,** పారిశ్రామిక వివాదముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

**11.** అప్రాప్రియేషన్ బిల్లుపై – చర్చ (ఆమోదించబడినది)

**12.** పదమూడవ శాసనసభ రెండవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

**&&&&&&&&**

(తెలుగుదేశం శాసనసభ్యులు placards చేతబూని సభలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా వారు "అక్రమ ప్రాజెక్ట్‌లు ఆపాలి", "అక్రమ ప్రాజెక్ట్‌లగురించి చర్చించాలి", "అక్రమ ప్రాజెక్ట్‌లపై చర్చ జరగాలి", "కృష్ణా, గోదావరి నదులపై నిర్మాణమవుతున్న అక్రమ ప్రాజెక్ట్‌లపై చర్చ జరగాలి", "కర్ణాటక, మహారాష్ట్రలు నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్ట్‌లపె చర్చ జరగాలి", "అక్రమ ప్రాజెక్ట్‌లపై చర్చ జరగాలి" అని నినదించారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమతమ సీట్లను విడచి ప్రతిపక్షనేత స్థానంవద్ద నిలబడి ఉన్నారు.)

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received notices of Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri B.Satyananda Rao Garu and others regarding submersion of low lying areas after recent rains due to failure of drainage system in twin cities is disallowed.
2. Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding open cast mining in Singareni adversely affecting the lives of people in Telangana area is disallowed.
3. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding the need to discuss the problems of toddy tappers in the State is disallowed.

Please go and take your seats.

(ఈ సందర్భంగా నిలబడి ఉన్న తెలుగుదేశం శాసనసభ్యులు తమతమ సీట్లలో ఆసీనులయ్యారు.)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఎగువ ప్రాంతంలో నిర్మాణమవుతున్న అక్రమ ప్రాజెక్ట్‌లు మనకు తలనొప్పిగా ఉన్నాయన్న మాటపై ఎవరికీ భిన్నాభిప్రాయాలు లేవు. ప్రభుత్వం తన విధి తాను నిర్వహిస్తున్నది. వాటిని అడ్డుకోవటానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. సభలో ఈ విషయం చర్చించాలంటే క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత చర్చిద్దాము. ఈరోజు అప్రాప్రియేషన్ డే. 1.30 లోపల అప్రాప్రియేషన్ బిల్ పాస్ అవ్వాలి. దయచేసి క్వశ్చన్ అవర్‌ను let us limit it to one hour. 9.30నుండి వీటిపైన డిస్కషన్ ఒక గంటపాటు పెట్టుకుందాము. తరువాత we will go to

Appropriation Bill. అప్రాప్రియేషన్‌పై మాట్లాడటానికి అవకాశం ఉన్నప్పటికీ దీనికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలనే తలంపుతో ప్రభుత్వం ఉంది కాబట్టి దీనిపై ప్రత్యేకంగా చర్చ చేపడదాము. అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం ఆపాలనేది అందరి అభిప్రాయం. కాకపోతే సభలో మీరు అక్రమంగా వ్యవహరించే తీరు కొంచెం ఇబ్బందికరంగా ఉంది.

MR. SPEAKER: Now Question Hour. మీరు (తెలుగుదేశంపార్టీవారు) ప్రాధాన్యత ఉన్న అంశాన్ని లేవనెత్తటానికి, స్పీకర్‌గారి ఎటెన్షన్‌ను గెయిన్ చేయటానికి ప్రయత్నం చేశారు. Let us go to Question Hour. Question No.490, Minister for Revenue.

## నక్షత్రపు గుర్తుగల – ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

## రైతుల నుండి భూమి సెస్సు వసూలు

ప్రశ్న నెం.251(490–వి)

సర్వశ్రీ డి. వెంకట బాలవర్ధనరావు(గన్నవరం), దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం), డి. నరేంద్రకుమార్(పొన్నూరు), కె.ఎస్. రత్నం(చేవెళ్ల) – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాసం, పట్టణ భూగరిష్ట పరిమితిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) కృష్ణాజిల్లా నూజివీడు మండలం 1600 ఎకరాల వెంపాడు అగ్రహారం ఇనాం భూమి విషయంలో రైతులకు పట్టాలను మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసిన విషయం వాస్తవమేనా?

ఆ) భారత సుప్రీంకోర్ట్ ఉత్తర్వుల ప్రకారం 1990నుండి రైతులనుండి భూమి సెస్సును వసూలు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఇప్పటివరకు వసూలు చేసిన భూమి సెస్సు వివరాలేమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాసం, పట్టణ భూగరిష్ట పరిమితిశాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) లేదండీ.

ఆ) లేదండీ. అయితే, భారత సుప్రీంకోర్ట్ ఉత్తర్వుల ప్రకారం, సంవత్సరానికి ఎకరాకు ఒక క్వింటాలు వేరుశెనగను లేదా దానికి సమానమైన ధరను కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, గొల్లపల్లి గ్రామంలోని శ్రీ రఘునానథస్వామి దేవాలయం ఎగ్జిక్యూటివ్ అధికారి వసూలు చేశారు.

ఇ) సి.ఎ.నంబరు.2541/1972లో 18-04-1990 తేదీగల కొత్త ఢిల్లీలోని గౌరవ భారత సుప్రీంకోర్ట్ ఉత్తర్వుల ద్వారా వర్తించే 1600 ఎకరాలలో 732 ఎకరాల 62 సెంట్ల విస్తీర్ణం మేరకు వర్తించే దేవాలయం భూమిని సాగుచేస్తున్నట్టి 96 మంది రైతులనుండి చెల్లింపులో భాగంగా రూ.24,70,499 /- (రూపాయలు ఇరువది నాలుగు లక్షల డెబ్బది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే)లను వసూలు చేయటం జరిగింది.

MR. SPEAKER: I request all the Members to cooperate. 9.30కి షార్ప్‌గా మనం క్వశ్చన్ అవర్ క్లోజ్ చేసుకుందాము. ఎక్కువ సప్లిమెంటరీస్ అడగకుండా please cooperate with the Chair.

శ్రీ డి. వెంకట బాలవర్ధనరావు: అధ్యక్షా, అవకాశం కల్పించినందుకు చాలా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ సమస్య చాలా దీర్ఘకాలిక సమస్య. నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీ రఘునాథస్వామివారి దేవాలయం ఉన్నది. 1749వ సంవత్సరంలో అప్పటి జమీందారులు దాదాపు 3,356 ఎకరాల 23 సెంట్లు దానం చేశారు. 1860వ సంవత్సరంలో ఇనాం కమీషనర్‌గారు దీనిని రిజిస్టర్ చేశారు. దరిమిలా ఈ భూమి ఇనాం ఎస్టేటా లేక దేవాలయానికి చెందినదా అనే డిస్ప్యూట్ వచ్చినప్పుడు రైతులందరూ కూడా ఆరోజు హైకోర్ట్‌కు అప్పీలుచేస్తే హైకోర్ట్‌వారు ఇది రైతులకు సంబంధించినదని జడ్జిమెంట్ ఇవ్వటం, తదుపరి ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌వారు సుప్రీంకోర్ట్‌కు వెళ్లటం, సుప్రీంకోర్ట్ కూడా హైకోర్ట్ తీర్పును ఖరారుచేస్తూ సుప్రీంకోర్ట్ ఆ రోజు ఒక డైరెక్షన్ ఇవ్వటం జరిగింది. అక్కడ ఉన్న రైతులందరు భక్తిపూర్వకంగా ఒక క్వింటాలు వేరుశెనగ దేవునికి ఇవ్వమని ఆదేశించటం జరిగింది. వస్తు రూపంలో ఇవ్వటానికి వీలుపడనప్పుడు అప్పుడు ఉన్న అగ్రికల్చర్ కమిషన్ రేట్స్ ప్రకారం డబ్బు కట్టమని చెప్పటం జరిగింది. 1972లో హైకోర్ట్ జడ్జిమెంట్ వచ్చింది. తదుపరి 1990లో సుప్రీంకోర్ట్ జడ్జిమెంట్ వచ్చింది. తదుపరి ఎవరు కూడా పట్టించుకున్న పరిస్థితి లేదు. 2000 సంవత్సరం వచ్చిన తరువాత రైతుల చుట్టూ తిరగటం, వారు అప్పుడు గవర్నమెంట్‌కు అప్పీలుచేస్తే 2003లో అప్పటి ప్రభుత్వం జి.ఓ.నంబర్.430 విడుదలచేసింది. దాని ప్రకారం సుప్రీంకోర్ట్ తీర్పుకు లోబడి ఆంధ్రప్రదేశ్ ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్ట్ 2648 చట్టం ప్రకారం కౌలుదారుకు రైత్వారి కన్వర్షన్ పట్టాలు ఇవ్వవలసినదిగా ఆరోజు పేర్కొనటం జరిగింది. రెవెన్యూశాఖవారు ఆరోజు జి.ఓ.రాగానే .............

మిస్టర్ స్పీకర్: బాలవర్ధనరావుగారూ, మీ క్వశ్చన్ ఏమిటి? గవర్నమెంట్‌నుండి ఏమి కావాలి? మినిస్టర్‌గారిని ఏమి క్వశ్చన్ అడుగుతున్నారు?

శ్రీ డి. వెంకట బాలవర్ధనరావు: ఈ సమస్య నాలుగు దశాబ్దాలనుండి ఉంది. ఆరోజు గవర్నమెంట్ కూడా ఒక హైపవర్ కమిటి వేసింది. జాయింట్ కలెక్టర్‌గారిని సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గాపెట్టి కమిషనర్, ఎండోమెంట్స్; ఆర్.డి.ఓ.; లోకల్ ఎమ్.ఎల్.ఎ.; అసిస్టెంట్ కమిషనర్, ఎండోమెంట్స్‌తో కూడిన ఒక హైపవర్ కమిటి వేయటం జరిగింది. ఈరోజు దాదాపు 1300 మంది చిన్న, సన్నకారు రైతులు సుమారు 1600 ఎకరాలు సాగుచేసుకుంటున్నారు. వారందరికీ మీరు పట్టాలు ఇప్పిస్తారా? ఇప్పించేట్లయితే ఎప్పుడు ఇప్పిస్తారు? వారంతా అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఈరోజు శిస్తు కట్టించుకున్నారు. ఈ భూములు పెట్టుకుని ఋణాలు తీసుకున్నారు. అమ్మకోవటాలు, కొనుక్కోవటాలు కూడా జరిగాయి. 1990 నుండి క్వింటాలు వేరుశెనగ పంట ఇవ్వటానికి ప్రతి రైతు ఎకరానికి సుమారు రూ.22 వేలు కట్టాల్సి వచ్చింది. వారందరూ రెక్కాడితేగాని డొక్కాడని రైతులు. ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసి వీరందరికీ కండిషనల్ పట్టాలు ఇప్పించాలి. ఎప్పటిలోగా పట్టాలు ఇప్పిస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**ఉ.8.40**

శ్రీ సిహెచ్ రామకోటయ్య(నూజివీడు)ః ధన్యవాదాలు అధ్యక్షా, నిజానికి నా నూజివీడు నియోజకవర్గానికి సంబంధించిన దేవాలయ భూములను రైతులు అక్కడున్న అడవిని కొట్టేసి 1798 నుంచి సాగు చేసుకుంటున్నారు. ఆ భూముల విషయంలో డిఫరెంట్ కోర్టుల నుండి డిఫరెంట్ టైమ్స్‌లో డిఫరెంట్ జడ్జిమెంట్లువచ్చాయి. అన్ని జడ్జిమెంట్లు కూడా దేవుడి పూజకివ్వాలి, రైతులు సాగు చేసుకోవాలనే వర్షన్సే వచ్చాయి. చివరికి సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రైతులు కూడా క్వింటాలు వేరు సెనగకాని లేదా దానికి సమానమైన ధర కాని చెల్లించటానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్లు చెల్లిం చటానికి ముందుకొచ్చినప్పుడు దేవస్థానం సిబ్బంది అందుబాటులో లేక, దేవస్థానం వారు అడిగినప్పుడు వీళ్లు చెల్లించలేని పరిస్థితులుతలెత్తాయి. దానికి కారణం ఎండోమెంటు వ్యవస్థలో స్టాఫ్ సరిగా లేరు. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులు వన్‌టైం సెటిల్‌మెంటు కోసం అడుగుతున్నారు. ఎందుకంటే ఆ భూములను ఇప్పటికీ దాదాపు 1300 రైతు కుంటుంబాల వారు వినియోగించుకుంటున్నారు. దాని కోసం ఒక పర్మనెంట్ పరిష్కారం జరగాలని వాళ్లు వందల సంవత్సరాల నుంచి ఆందోళన చెందుతున్నారు. వారి కోరిక మేరకు వన్ టైం సెటిల్‌మెంట్ కోసం అంగీకరించి పర్మనెంట్ పరిష్కారం చూపించాల్సిన అవసరమున్నది. కాబట్టి వారి ఆందోళనను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే దానిపై తగిన నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. ఉమా మహేశ్వర రావుః అధ్యక్షా, ఈ విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులను ఇంప్లిమెంటు చేయటంలో ప్రభుత్వానికున్న ఇబ్బందేమిటని నేను ప్రశ్నిస్తున్నాను. సుప్రీం కోర్టు వారు చాలా స్పష్టంగా ఒక ఎకరాకుఒక క్వింటాలు వేరుసెనగ కాని లేదా దానికి సరిసమానమైన ధర కాని చెల్లించాలని చెప్పిన నేపధ్యంలో వాళ్లు దానికి సిద్ధంగా ఉన్నారు. ఆ చెల్లింపుల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందుల వల్ల కూడా వాళ్లు వన్ టైం సెటిల్‌మెంటు కోసం కోరుతున్నారు. ఈ విషయంలో ఎండోమెంటు డిపార్టుమెంటు వారు, రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఏ నిర్ణయమూ తీసుకోకుండా రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీని వేసి సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఇంప్లిమెంటు చేసి ఆ చిన్న, సన్నకారు రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరుతున్నాను. పట్టాదారు పాసు పుస్తకాలను ఆ రైతులకు ఎప్పటిలోగా ఇస్తారో కచ్చితంగా ఒక డేట్ తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః సార్, ఈ ల్యాండ్ 1993లో ఎస్టేట్ క్రింద డిక్లేర్ చేయటం జరిగిపోయింది. అందువల్ల వారు ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ క్రింద లీగల్ ప్రాసెస్‌లో క్లెయిం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈనాం భూముల క్రింద గుర్తించడం జరిగింది కాబట్టి వాళ్లు ఈ యాక్ట్ క్రింద రావలసివుంటుంది. జాయింట్ కలెక్టర్ పరిధిలో ఈ కేసు ప్రస్తుతం ఉన్నది కనుక వాళ్లు జాయింట్ కలెక్టర్ దగ్గర క్లెయిం చేసుకొని సెటిల్ చేసుకుంటే ముందుగా వారికి హక్కులు ఏర్పడతాయి. జాయింట్ కలెక్టర్ గారు క్వాసీ జుడీషియరీ అథారిటీ గనుక ఆయన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ఇప్పుడు చెప్పలేం. వీలైనంత వేగంగా చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా చెప్పగలం. ఎందుకంటే ఇప్పటికే కమిటీ కాన్‌స్టిట్యూట్ అయ్యింది వారు సర్వే కూడా చేస్తున్నారు. సర్వే పూర్తయిన తరువాత సెటిల్ అయిపోతే డైరెక్ట్‌గా రైతులకు వచ్చేదేమిటి? ఇన్‌స్టిట్యూషన్‌కు వచ్చేదేమిటి అన్నవి చట్ట ప్రకారంగా తేలుతాయి. సెస్ అంటూ కలెక్ట్ చేయటం లేదు కాని సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు టెంపుల్ మెయింటెనెన్స్ కోసం ఒక ఎకరాకు ఒక క్వింటాలు వేరు సెనగ లేదా దానికి సమానమైన ధర చొప్పున చెల్లించటానికి ముందుకొచ్చిన వారినుండి రు. 24 లక్షల డెబ్బది వేల నాలుగు వందల తొంభై తొమ్మిదిరూపాయలు వసూలు చేయడం జరిగింది. ఈ భూముల విషయంలో మిగతా రైతులు కొంతమంది హైకోర్టుకు వేర్వేరు కారణాలతో వెళ్లడం జరిగింది. పెద్ద రైతులకిచ్చారంటూ ఇంకొకరు లోకాయుక్తకు వెళ్లడం జరిగింది. గవర్నమెంటు స్టాండ్ మాత్రం దీనిని ఈనాం అబాలిషన్ యాక్ట్ క్రింద టేకప్ చేయాలన్నది. దాని కోసం రైతులు జాయింట్ కలెక్టర్ గారి దగ్గర క్లెయిం వేసుకున్నారు. జాయింట్ కలెక్టర్ క్వాసీ జుడీషియర్ అథారిటీ కనుక త్వరలోనే ఈ కేసును ఫైనల్ చేసి క్లోజ్ చేయమని చెప్పడం జరుగుతుంది.

శ్రీ డి.ఉమామహేశ్వర రావుః సార్, ఎప్పటిలోగా చేస్తారో స్పెసిఫిక్‌గా ఒక డేట్ చెప్పమనండి .....

మిస్టర్ స్పీకర్ః అది క్వాసీ జుడీషియరీ అథారిటీ గనుక ఎప్పటిలోగా చేస్తారో కచ్చితంగా డేట్ చెప్పటం కష్టమని మంత్రి గారు చెప్పారు కదా .....

## తెలంగాణా ప్రాంతంలో పి.హెచ్.ఇ. శాఖ వారి డివిజన్, సబ్–డివిజన్ కార్యాలయాలు

**ప్రశ్న నెం.252 (230)**

సర్వశ్రీ తన్నీరు హరీష్ రావు (సిద్ధిపేట), ఈటెల రాజేందర్ (హుజూరాబాద్), జి.అరవిందరెడ్డి (మంచిర్యాల), కె. తారకరామారావు (సిరిసిల్లా), డి.వినయ్‌భాస్కర్ (వరంగల్–వెస్ట్) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రిందని సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలోని ప్రజారోగ్యం ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న డివిజను, ఉప డివిజను కార్యాలయాల సంఖ్య ఎంత?

ఆ. సదరు కార్యాలయాలు తెలంగాణా ప్రాంతంలో తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా? అయితే అందుకు గల కారణాలేమిటి?

ఇ. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి) ః**

అ. రాష్ట్రంలోని ప్రజారోగ్యం శాఖలో 22 డివిజన్లు, 57 ఉప డివిజన్లు పని చేస్తున్నాయి.

ఆ. ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో 7 డివిజన్లు, 57 ఉప డివిజన్లు, ఆంధ్ర ప్రాంతంలో 10 డివిజన్లు, 28 ఉప డివిజన్లు, రాయలసీమ ప్రాంతంలో 5 డివిజన్లు, 12 ఉప డివిజన్లు ఉన్నాయి. వీటిని అప్పటి పని భారాన్ని బట్టి ఏర్పాటు చేయడమయింది.

ఇ. ప్రస్తుత పనిభారం ప్రకారంగా ఖమ్మం, మెదక్, మహబూబ్ నగర్, శ్రీకాకుళం జిల్లాలలో డివిజన్లను ఏర్పాటు చేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆర్థిక శాఖతో సంప్రదించి పరిశీలించడమవుతున్నది.

శ్రీ టి.హరీష్ రావుః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని బట్టి చూస్తుంటే స్పష్టమవుతున్నదేమంటే తెలంగాణా ప్రాంతం పట్ల ఈ పాలకులకు ఏ రకమైన వివక్షత ఉందో చూపించడానికి ఇదొక సజీవమైన ఉదాహరణ. ఈ రోజు తొమ్మిది జిల్లాలున్న ఆంధ్ర ప్రాంతంలో పది డివిజన్లు, 28 ఉపడివిజన్లు ఉన్నాయి. కాని పది జిల్లాలున్న తెలంగాణా ప్రాంతంలో ఏడు డివిజన్లు, 17 ఉప డిజన్లు మాత్రమే ఉన్నాయి. అయితే మంత్రి గారు చివరిలో చెప్పిన సమాధానం మేరకు ఆర్థిక శాఖతో సంప్రదించి పరిశీలించడమవుతుందన్నారంటే మేము అసెంబ్లీలో ఈ ప్రశ్న వేసిన తరువాత మాత్రమే ఈ ఫైలు విషయంలో కదలిక వచ్చిందని అర్థమవుతున్నది.అయితే మంత్రి గారిని మేమడిగేదేమంటే మహబూబ్‌నగర్, ఖమ్మం రెండు జిల్లాలకు కలిపి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్, అట్లాగే మెదక్, నిజామాబాద్ రెండు జిల్లలకు కలిపి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్, ఖమ్మం, వరంగల్ రెండు జిల్లాలకు కలిపి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల ఏరకంగా పనులు జరుగుతాయో ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరమున్నది. పైగా ఈ మధ్య కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పనులు కూడా కొత్తగా మంజూరు కావడం జరుగుతున్నందున రెండు జిల్లాలకు కలిపి ఒక డివిజన్ మాత్రమే ఉండడం వల్ల జరిగే పనుల నాణ్యత ఏమేరకు ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో పనులు త్వరగా జరగని పరిస్థితి ఉంటుంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మేము మా తెలంగాణా ప్రాంతంలో జిల్లాకు రెండు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్ల చొప్పున ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఎందుకంటే గుంటూరు జిల్లాలో రెండు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్లను ఏర్పాటు చేశారు కాని మా తెలంగాణా ప్రాంతంలో మాత్రం రెండు జిల్లాలకు ఒక డివిజన్ చొప్పున ఏర్పాటు చేయడం చూస్తుంటే ఈ ప్రాంతం పట్ల గవర్నమెంటుకున్న వివక్షత ఏమిటో తెలుస్తున్నది.నేను మంత్రి గారిని సూటిగా కోరేదేమంటే ఈ విషయంలో ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు కాబట్టి నేటి ఆర్థిక మాంద్యపు పరిస్థితులలో ఆర్థిక శాఖ మంత్రి రోశయ్యగారు కొత్త పోస్టుల వల్ల ఆర్థిక భారం పడుతుందన్న సాకుతో వాటిని ఆపేస్తారన్న అనుమానం మాకుంది. తద్వారా మా తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతుంది మరియు మా ప్రాంతం పట్ల ప్రస్తుత పాలకులు వివక్షత చూపినట్లవుతుంది. కాబట్టి ఆర్థిక మంత్రి గారు కూడా దీనిపై స్పందించాలి. ఈ పోస్టుల మంజూరు విషయంలో ఎప్పుడు చేస్తారన్న దానికి సంబంధించి స్పెసిఫిక్‌గా ఒక డేట్ చెప్పాలని కోరుతున్నాను.

ఒకవైపున ఇవ్వాళ 30 వేల జనాభా దాటిన ప్రతి గ్రామ పంచాయితీని మునిసిపాలిటీగా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం కారణంగా భవిష్యత్‌లో మునిసిపాలిటీల సంఖ్య పెరిగి పని భారం కూడా పెరుగుతుంది కాబట్టి పోస్టుల సంఖ్యను కూడా పెంచాల్సిన అవసరమున్నది. ఈ రోజున ఇతర ఇంజనీరింగ్ విభాగాలైన ఇరిగేషన్, పంచాయితిరాజ్, ఆర్ అండ్ బి మరియు ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలలో జిల్లాకొక సర్కిల్ కార్యాలయం చొప్పున ఏర్పాటు చేస్తే మీరేమో రెండు జిల్లాలకు ఒక డివిజన్ చొప్పున మాత్రమే ఏర్పాటు చేస్తున్నారు.

ఉ.8.50

వెంటనే జిల్లాకు ఒక డివిజను ఏర్పాటు చేస్తూ, భవిష్యత్తులోనైనా ఈ పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటును పటిష్టం చేసి పనులు వేగవంతం చేయడం కోసం ప్రతి జిల్లాకు ఒక సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): సార్, మాకు ఒక మున్సిపాలిటీ వుంది. నల్గొండ మాకు డివిజన్ ఆఫీసు . ప్రతి చిన్న విషయానికి మేము నల్గొండకు వెళ్లవలసి వస్తోంది. ఈ నల్గొండకు కమ్యూనికేషన్ పంపాలన్నా, ఎస్టిమేట్స్ తీసుకెళ్లాలన్నా, మనిషి వెళ్లి రావడానికైనా పని కంటె డబుల్ ఖర్చు అవుతోంది. పరిపాలనా సౌలభ్యం కోసం మనం కార్యాలయాలను పెట్టుకుంటాం . కానీ నేడు పరిపాలనకు విఘాతంగా మారాయి ఈ కార్యాలయాలు . మున్సిపల్ పరిధిని మూడు కిలోమీటర్లని, నాలుగు కిలోమీటర్లని మనం ఒకవైపు పెంచుకుంటూ పోతున్నాం . గ్రామ పంచాయితీల నుంచి ఎందుకు రెసిస్టెన్స్ వస్తోందంటే – గ్రామ పంచాయితీలుంటే అధికారులు అందుబాటులో వుంటారు, మున్సిపాలిటీ అయితే ఈ మాత్రం కూడా పనులు జరగవనే భయం, ఆందోళన ప్రజాప్రతినిధులు, ప్రజలలో వుంది. అందుకని తగు రీతిలో ఈ కార్యాలయాలను పెంచవలసిన అవసరం వుంది. పనులు వేగంగా జరగాలి. Cost effectiveness చూస్తే మున్సిపాలిటీలకు సంబంధించి కొంచెం అటెన్షన్ తక్కువగా వుందనే భావన వుంది. మనం మొన్న ఎకనామిక్ సర్వే పెట్టాం, అందులో వుంది సార్, అర్బన్ ఏరియాలలో పావర్టీ పెరుగుతూ వస్తోందని. అటెన్షన్ కూడా తగ్గుతూ వస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని డివిజన్స్ ఏర్పాటు సహేతుకంగా వుండేలా చర్యలు తీసుకోవాలి. మున్సిపాలిటీలకు సంబంధించి స్థానికంగా కనీసం ఒక్క అధికారినైనా పెట్టాలని నా డిమాండ్.

శ్రీ జె. రంగారెడ్డి (మిరాగలగూడ): అధ్యక్షా, ఇప్పుడు సరిపడ ఇంజినీర్లు, డివిజన్స్ లేకపోవడం వల్ల మున్సిపాలిటీలలో జరిగే పనులు వాటర్ సప్లై స్కీములు గానీ, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు గానీ, ఇవన్నీ బాగా వెనకబడిపోతున్నాయి. దాని వల్ల ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. ఎవరికైనా చెప్పాలంటే ఏ హైదరాబాదుకో, మరొక చోటికో వెళ్లాల్సివస్తోంది. అందుకని ఈ మున్సిపాలిటీలు ప్రజాప్రయోజనకరంగా వుండాలంటే, ఈ పనులు పూర్తి కావాలంటే, మిగతా జిల్లాలలో ఏవిధంగా పెట్టారో, లేనటువంటి జిల్లాలలో కూడా డివిజన్స్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ప్రాంతీయ అసమానతలని గాకుండా ప్రాధాన్యతను బట్టి ఏర్పాటు చేయాలి. అవసరమైన ఈ డివిజన్లు, సబ్‌డివిజన్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల, పోస్టులు క్రియేట్ చేయకపోవడం వల్ల కొంతమంది ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు, ప్రమోషన్లు ఆగిపోతున్నాయి. దయచేసి అన్ని జిల్లాలలో ఒకే రకంగా ఏర్పాటు చేయాలని, పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి. వెంకటేష్ (కర్నూలు)‌ః అధ్యక్షా, తెలంగాణా అంశం వచ్చినప్పుడెల్లా రాయలసీమ విష యాన్ని ప్రస్తావిస్తున్నారు. అన్ని ప్రాంతాలకంటె రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని మీకందరికీ తెలుసు . కావాలంటే దాని మీద ఒక కమిటీ వేయవచ్చు . పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటులో కర్నూలు మిగతా ప్రాంతాలలో ఇంజినీర్లు ఎక్కువగా వున్నారని చెబుతున్నారు. సభ్యులకు నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటుకు సంబంధించి మొత్తం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఎంతమంది ఇంజినీర్లు వున్నారో ఒక్క హైదరాబాదులోనే అంతమంది ఇంజినీర్లు వున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః (మైకు లేదు ) సార్, ఆయన మినిష్టర్‌గారిని అడుగుతున్నారా? లేకుంటే నన్ను ఛాలెంజ్ చేస్తున్నారా? నన్ను ఛాలెంజ్ చేస్తున్నట్లుగా వుంది, నాకు కూడా అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER: He has to ask the Minister and the Minister has to answer that. సభ్యులు మినిష్టర్‌గారినే అడగాలి. ఎవర్ని అడిగినా మినిష్టర్‌గారిని అడిగినట్లే . మీరు మీరు మాట్లాడుకోవడానికి వీలు లేదు. మిమ్ములను ఛాలెంజ్ చేయలేదు. ఇప్పుడే మీరు చెప్పారు, ప్రశ్న వచ్చింది కాబట్టే ఫైలు కదలిక వచ్చిందని. అందుకని ప్రశ్నలు వచ్చేలా మీరు చూసుకోండి. ప్రశ్న వచ్చి అసెంబ్లీలో చర్చజరిగితే ఫైళ్లన్నీ కదులు తాయి. అది ఇంపార్టెంట్.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, రెండు జిల్లాలకు కలిపి ఒక డివిజనే వుంది, ఈ డివిజన్స్ విషయంలో కొన్ని ప్రాంతాలు వివక్షతకు గురవుతున్నాయని కొంత ఆందోళన చెందడం జరిగింది. మేము ప్రశ్న వేసిన తర్వాతే దీని విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని వారు చెప్పడం జరి గింది. ప్రశ్న వారు వేసినా, ప్రభుత్వం పరిశీలనా చేసినా – 2009 ఫిబ్రవరిలో గౌరవ ముఖ్యమంత్రిగారి స్థాయిలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(పబ్లిక్ హెల్త్) సమీక్ష జరిగినప్పుడు ఈ పనుల ఒత్తిడి ఎక్కువగా వుంది, అధిక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్నాయి, ఈ పనులు ఎక్కువగా జరగాలంటే ప్రతి ప్రాంతంలో కూడా ఈ డివిజన్స్ వుండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు ఆనాడు ఇచ్చిన ఆదేశాల మేరకు దానికి సంబంధించిన ఫైలును ప్రాసెస్ చేయడం జరిగింది. అందులో ఖమ్మం జిల్లాకు ఒక డివిజను, మెదక్ జిల్లాకు ఒక డివిజను, మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక డివిజను , అలాగే కోస్తా ప్రాంతంలోని శ్రీకాకుళం జిల్లాకు ఒక డివి జను ఏర్పాటు చేయాలని – అలాగే మెదక్ జిల్లాకు రెండు, మహబూబ్‌నగర్ జిల్లాకు రెండు చొప్పున సబ్ డివి జన్లు అదనంగా తీసుకోవాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి వచ్చాయి. ఇవన్నీ కూడా ఈరోజు ప్రభుత్వ పరిశీల నలో వున్నాయి. వాటిని ఏర్పాటు చేయడానికి అన్ని విధాలా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. తప్పనిసరిగా పనుల ఒత్తిడి తదితర వాటన్నింటినీ అనుసరించి ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ టి. హరీష్ రావు – డేట్ చెప్పండి, డేట్ చెప్పండి అని అడిగారు. )
ఈరోజు ఒక విషయాన్ని మాత్రం గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేయవలసిన అవసరం వుంది. తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి జిల్లాలతో జిహెచ్‌యంసి ని కలిపి చూస్తే number of Divisions 47వున్నాయి, Sub-divisions 119 వున్నాయి. ఆంధ్రప్రాంతంలో 41 డివిజన్లు, 95 సబ్‌డివిజన్లు మాత్రమే వున్నాయి. కాబట్టి ఏదో వివక్షత వుందని, ఒక ప్రాంతానికి ఎక్కువ ఇస్తున్నామని, మరొక ప్రాంతానికి తక్కువ ఇస్తున్నామనే ప్రసక్తే లేదు. ఉన్నటువంటి పనులను బట్టి, ఖర్చు చేసే నిధులు, అభివృద్ధిని బట్టి ఈ ఆలోచన చేయడం జరుగు తుంది. గౌరవ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ, నిధులు ఖర్చు చేయడంలో తేడా వుంద

న్నారు. ఆంధ్రప్రాంతంలోని 9 జిల్లాలలో రూ. 1515కోట్లు ఖర్చు చేస్తుంటే, రాయలసీమలో రూ. 1558కోట్లు ఖర్చు చేస్తుంటే, తెలంగాణా ప్రాంతంలో రూ. 1747కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది, మొత్తం మీద రూ. 4821కోట్లు ఖర్చు చేస్తున్నాం . కేంద్రప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ, వివిధ ఆర్థిక సంస్థల నుంచి వచ్చిన నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఎలాంటి వివక్ష ప్రభుత్వానికి లేదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : సార్, ముందుగా టి.జి. వెంకటేష్‌గారు చేసిన ఛాలెంజ్‌ను నేను స్వీకరిస్తున్నాను. ఏ ప్రాంతం వెనుకబడిందో చర్చించడానికి మేము సిద్ధంగా వున్నాం . ఏ రకంగా తెలంగాణాకు అన్యాయం జరిగిందో చర్చిద్దాం . వారు విసిరిన సవాలును స్వీకరిస్తున్నాను.

MR. SPEAKER : Harishrao garu, if you go on challenging, mike will not be given. Kindly ask the minister. ఇంతటితో వదలేయండి. లేకపోతే we will go to next Question.

శ్రీ టి. హరీష్‌రావు : సార్, వారు విసిరిన సవాలును స్వీకరిస్తున్నాను, ఏ వేదికమీదైనా చర్చించడానికి సిద్ధంగా వున్నాం . మీరు అప్పుడే వారిని ఆపి వుంటే నేను ఇప్పుడు మాట్లాడకుండా వుండే వాణ్ణి కదా ! వారిని ఎలౌ చేసినపుడు మమ్ములను కూడా ఎలౌ చేయాలి కదా సార్ . అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ పరిశీలిస్తామని చెప్పారు. మీరు స్పష్టంగా ఒక డేట్ చెప్పండి. దీని వల్ల మాకు మూడు రకాలుగా అన్యాయం జరుగుతోంది. ఒకటి– చిన్న చిన్న టెక్నికల్ శాంక్షన్స్ కోసం, వర్క్ టెండర్స్ పిలవడం కోసం ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు పోవలసి వస్తోంది. రెండు – ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పోతున్నాయి. మూడు – ఈ ప్రాంత ఉద్యోగులు ప్రమోషన్స్‌లో అవకాశాలు కోల్పోతున్నారు. ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు గనుక వెంటనే ఒక డేట్ ఫిక్స్ చేసి డివిజన్లను ఏర్పాటు చేయండి. ఫిబ్రవరిలో ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేశారని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇస్తే ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు జరగకుండా వుంటుందా? ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇస్తే ఒక పదిహేను రోజుల లోపల లేదా నెల లోపల పనులు జరగాలి. ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చి ఇప్పటికీ తొమ్మిది నెలలైంది. ఇప్పటి వరకు ఎందుకు ఏర్పాటు చేయలేదు? ఇది definite గా తెలంగాణా ప్రాంతం పట్ల వివక్షే . తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది. దీన్ని సరిచేయడానికి మీరు ముందుకు రండి, మీరు ముందుకు వస్తే మేము హర్షిస్తాం, తప్పకుండా అప్రిసియేట్ చేస్తాం . ముందుకు రాకుండా ఇలా ఏదో ఒక మాట చెప్పి తప్పించుకోకుండా చెప్పండి. దీన్ని ఎప్పటిలోగా చేస్తారు, నెల రోజుల్లో చేస్తారా, 15 రోజుల్లో చేస్తారా, ఈ జరిగిన అవకతవకలను ఎప్పటిలోగా సరిచేస్తారో సూటిగా చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇస్తే పనులు జరగలేదని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు సమీక్ష చేశారు కాబట్టే ఎక్కడెక్కడ జిల్లాలకు ఈ డివిజన్లు అవసరమన్నది గుర్తించడం జరిగింది. వారు సమీక్ష చేసిన తర్వాతే నాలుగు జిల్లాలలో ఈ నాలుగు డివిజన్లు పెట్టాలనే ఆలోచన చేయడం జరిగింది. అందులో ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో మూడు డివిజన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు చెప్పిన తర్వాత ఈ ఫైలును ప్రాసెస్ చేయడం జరిగింది. ఇంజినీరింగ్ విభాగం నుంచి ఫైలు వచ్చిన తర్వాత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటులో ఈ ఫైలును ప్రాసెస్ చేసి ఫైనాన్స్ డిపార్టుమెంటుకు 10.08.2009 నాడు పంపడం జరిగింది. 10.08.09 నాడు ఈ ఫైలు ఫైనాన్స్ డిపార్టుమెంటుకు వెళ్లిన తర్వాత, అక్కడి నుంచి ఆ ఫైలు క్లియర్ అయి

మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రిగారి ఆదేశాలు తీసుకుని మాకు వచ్చిన తర్వాత ఈ డివిజన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఉ.9.00

ఈ యొక్క డివిజన్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంటే ప్రభుత్వంలో ఈ పనులు వేగంగా జరగాలనేదే మా ఆలోచన. ఏ ప్రాంతం మీద వివక్షత లేదు. తప్పనిసరిగా ఇవన్నీ ఏర్పాటు చేయాలన్నదే మా ఉద్దేశ్యము. ఈ ప్రాసెస్ అంతా పూర్తి అయిన తరువాత తప్పకుండా ఈ కొత్త డివిజన్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుకని ఈ మూడు ప్రాంతాలతో పోలిస్తే తెలంగాణాలో రు.1747కోట్లు పనులు జరుగుతున్నాయి. కాబట్టి మూడు జిల్లాల్లో అదనంగా డివిజన్సు కావాలని గుర్తించడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాము. కొత్త డివిజన్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.253(278) is withdrawn at the request of the Member. We cannot postpone the question because it is the last day.

## ఎన్.ఎస్.ఎల్.బి.సి. జోన్– II ఆధునీకరణ

ప్రశ్న నెం.254 (491-B)

Sri S.Venkata Veeraiah (Sattupalli) and Sri Thummala Nageswara Rao(Khammam) - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that mixed crop cultivation has been localized by the State under NSLBC Zone-II, Block from 16 to 21/7.
b) whether it has been brought to the notice of the Government that the farmers of upper area resorted to exploit the water for paddy cultivation in their lands;
c) whether there are any proposals with the Government to modernise this project; and
d) the stand of the Government in modernising it either by regulating the cultivation of farmers or to reconstruct the spoiled points of this project?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):

a) Yes Sir.
b) Farmers in the command area are being provided with required quantity of water as per the crops grown.
c) Yes Sir.
d) Modernization of the project includes re-sectioning of the canals to the original standards, lining of the canal at vulnerable reaches and reconstruction/repairs to the damaged structures. There will not be any regulation of crop cultivation under modernisation.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, నాగార్జున సాగర్ డ్యామ్ కాలువకు సంబంధించి బ్లాక్ 16 నుండి 21 వరకు ఆనాడు మాగాణి, ఆరుతడి పంటలకు స్థిరీకరించిన మాట వాస్తవమా, కాదా అని అడిగాము.

ఆరుతడి పంటలకు స్థిరీకరించిన ఖమ్మం జిల్లాకు ఒక లక్షా ఆరువేల ఎకరాలు, కృష్ణా జిల్లాలో 96 వేల ఎకరాలు ఉంది. ఈ మొత్తం గత 25 లేక 30 సంవత్సరాల నుండి వరి పండించడానికి అలవాటు పడ్డారు. అందులో వరి తప్ప వేరే పంట పండించడానికి అవకాశం లేదు. ఇప్పుడు జరిగే మోడ్రనైజేషన్‌లో ఆరుతడి పంటలకు నీళ్లు ఇస్తారా? మాగాణి పంటలకు నీళ్లు ఇస్తారా? వాటికి మీటర్లు బిగించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మీటర్లు బిగిస్తే ఆరుతడి పంటలకు బిగిస్తారా లేక వరి పంటలు పండించడానికి దీనిని స్థిరీకరిస్తారా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: అధ్యక్షా, మా మాజీ ఇరిగేషన్ మంత్రిగారు తుమ్మల నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా , ఈ రోజు ఖమ్మం, కృష్ణా జిల్లాలో 3 లక్షల 70 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి డిజైన్ చేయడం జరిగింది. ఇన్ని సంవత్సరాలుగా క్రింద జోన్‌లో ఉన్న రైతాంగానికి నీళ్లు అందక, యుటిలు, స్ట్రక్చర్స్ కాని శిథిలావస్థలో ఉండడం వల్ల నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద మనం అనుకున్న లక్ష్యం సాధించలేకపోతున్నాము. రు.2వేల కోట్లతో ఈ రోజు ఆధునికీకరణ పనులు చేపడుతున్నా నాణ్యతా ప్రమాణాలు దెబ్బతిని రైతాంగానికి సక్రమంగా నీళ్లు అందడం లేదు. రైతాంగం మొత్తానికి సమాన న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుతున్నాము. ఆరుతడి పంటలలో కొన్నిటికి మాగాణి పంటలు వేయడం వల్ల రైతులలో అసమానతలు పెరుగుతున్నాయి అందుకని స్థిరీకరించబడిన మొత్తం విస్తీర్ణమునకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెప్పాలని కోరుతున్నాను. ఆధునికీకరణ అంటే కేవలం కాలువలు , లైనింగ్ ఒకటే కాదు. సమగ్రంగా నాగార్జున సాగర్ వ్యవస్థను ఆధునికీకరించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన ప్రణాళిక వేయడం ద్వారా నీటిని, వరదను అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎప్పటిలోగా లైనింగ్ చేస్తారు? శిథిలావస్థలో ఉన్న రెగ్యులేటర్‌ను ఎప్పుడు పూర్తి చేస్తారు? మంత్రిగారు తెలపాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారు మీటర్లు అమరుస్తారా అని అడిగారు. ఆధునికీకరణలో భాగంగా మీటర్లు అమర్చే ప్రసక్తే లేదు. ఆరుతడి పంటలకు, వెట్ క్రాప్స్‌కు ఒరిజినల్ లోకలైజ్డ్ ఆయకట్టుకు అనుగుణంగా నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉంటుంది. దానిలో మార్పు ఉండదు. లోకలైజ్డ్ ఆయకట్టు 16 నుండి 20, 21/1, 21/7 మొత్తం కలిపి 3,76,098ఎకరాలు ఉంది. దానిలో ప్రతి సంవత్సరం గ్యాప్ ఆయకట్టు ఏర్పడుతున్న నేపథ్యంలో నీరు చివరిఆయకట్టుకు రాకపోవడం వల్ల ఈ ఆధునికీకరణ పనులు చేపట్టాము. దానిలో భాగంగా ఒక్కొక్క సంవత్సరం 47 వేలు, 67వేలు, 69వేలు ఎకరాల చొప్పున గ్యాప్ ఏర్పడింది. 2004-05 సంవత్సరంలో 94,359 ఎకరాల ఆయకట్టుకు జోన్-2లో 16-21/7లో గ్యాప్ ఏర్పడింది. దీనిని పూరించడానికి ఎటువంటి లోపం లేకుండా ఉండడం కోసం చాలా కాలం నుండి ఉన్న కాల్వల శాశ్వత ఆధునికీకరణ కార్యక్రమాలు చేపడుతున్నాము. దానిలో భాగంగా రాష్ట్రప్రభుత్వం రు.4441 కోట్లతో ప్రతిపాదించి ఈ కార్యక్రమాలు ప్రారంభం చేశాము. ఇప్పటికే రు.661కోట్లతో ప్యాకేజెస్ ప్రారంభం చేశాము. ఈ సంవత్సరం రు.120 కోట్లు ఇప్పటికే ఖర్చు పెట్టాము. మొదటి సంవత్సరం మట్టి రిపెయిర్స్ కార్యక్రమాలు, లైనింగ్ స్ట్రక్చర్స్ ఉంటాయి. దానిని పూర్తి స్థాయిలో ఆరుతడి పంటలకు వెట్ క్రాప్స్‌కు , ఐడి క్రాప్స్‌కు పూర్తి స్థాయిలో నీరు చివరి ఆయకట్టు వరకు వచ్చే విధంగా ఈ కార్యక్రమాలు నాగార్జునసాగర్‌లో చేపట్టబడుతున్నాయి. ఇవి గత 20, 30 సంవత్సరాల నుండి ఉన్నా అవి మరమ్మత్తులకు, ఆధునికీకరణకు నోచుకోలేక పోయారు. చివరి ఆయకట్టు, పై ఆయకట్టు రైతులు పోతున్న

నీటిని వాడుకునే పరిస్థితిలో లేరు. చివరి ఆయకట్టు రైతులను దృష్టిలో పెట్టుకొని ఉన్న నీటి వనరులను ఉపయోగించుకునే విధంగా, ఆధునికీకరణ కార్యక్రమాలు మొదలవుతున్నాయి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః ఆధునికీకరణను వ్యతిరేకించడం లేదు. దానికి ఓ.కె.. దానిలో భాగంగా అశాస్త్రీయంగా లోకలైజ్ చేయబడిన ఈ రెండు లక్షల ఎకరాల వరి పండించే భూములను ఆరుతడి పంటలుగా మార్చ బోతున్నారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః రైతులు లోకలైజ్డ్ ఆయకట్టు ఎంతైతే ఉందో దానిలో మార్పులేమి చేయబడవు. ఆ అనుమానానికి ఆస్కారం లేదు.

MR.SPEAKER: Question No.(255)563 is withdrawn at the request of the Member. Question No.(256) 305 is withdrawn at the request of the Member.

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః ఇది సభలో ఉన్న సభ్యులందరికీ సంబంధించింది. క్వశ్చన్ ఉంది కదా అని ధైర్యంగా ఉన్నాము.

MR.SPEAKER: The Member can withdraw the question at anytime, even after we start discussion. Yes, Mandava Venkateswara Rao Garu, please sit down.

## మహబబూబ్ నగర్ నుండి చెంచుల వలస

ప్రశ్న నెం.257(712)

సర్వశ్రీ పి.రాములు(అచ్చంపేట), రావుల చంద్రశేఖర్ రెడ్డి , ఎ.రేవంత్ రెడ్డి (కొడంగల్), జి.జైపాల్ యాదవ్(కల్వకుర్తి) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. మహబూబ్ నగర్ నుండి ఇతర ప్రాంతాలకు వలసపోయిన చెంచుల సంఖ్య ఎంత?

ఆ. ఇతర ప్రారాతలకు వలస పోయి వివిధ ప్రమాదాలలో మరణించిన అట్టి ప్రజల సంఖ్య ఎంత? మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం సమకూర్చిన ఆర్థిక సహాయం ఎంత?

ఇ. భవిష్యత్తులో చెంచులు వలసపోవడాన్ని నివారించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. బాలరాజు):**

అ. 371 మంది చెంచులు వలసపోవడమయింది.

ఆ. అటువంటి సంఘటనలు ఏవీ ప్రభుత్వం దృష్టికి రాలేదు.

ఇ. ఎన్ఆర్ఇజిఎస్ క్రింద వేతనంతో కూడిన ఉపాధిని సమకూర్చడానికిగాను, ఆర్ఓఎఫ్ఆర్ క్రింద భూమి లేని చెంచులకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి కేటాయించడం వారికి భూమి హక్కులను ఇవ్వడం

చెంచులు వలసను నివారించడానికి ట్రైకార్ క్రింద ఆర్థిక మద్దతు కార్యకలాపాలను చేపట్టి ఆర్థిక సహాయాన్ని అందించడం వంటి వివిధ చర్యలను ప్రభుత్వం చేపట్టింది.

ఉ 9.10

శ్రీ పి. రాములు ః అధ్యక్షా, మంత్రిగారు వ్యక్తిగతంగా చాలా మంచివారు కానీ సమాధానం మాత్రం మంచిగా లేదు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఈ చెంచుల జనాభా అంటే మా జిల్లాకు సంబంధించి 8వేల జనాభా. ఈ 8వేల జనాభా రోజు,రోజుకు అంతరించిపోతుంది. ముఖ్యంగా ఆసియా ఖండములోనే అతి పెద్దదైన నల్ల మల ఫారెస్ట్‌లో ఈ చెంచులు ఆవాసమున్నారు. రోజు,రోజుకు ఈ చెంచు జాతి అంతరించి పోతుంది. అవిద్య, అనారోగ్యం, అడవులు, ఆకలి ఈ నాలిగింటితో వీరు సహజీవనం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వీరికి సరిగా అందడం లేదు. కోట్లాది రూపాయలు మధ్య దళారీలు కాజేయడం జరుగుతుంది. గౌరవ మంత్రిగారిని నేను కోరేదేమిటంటే అంతరించిపోతున్నటువంటి ఈ ఆదిమ జాతులలో వున్న చెంచులకు పునరావాసం కల్పించవల సిన అవసరం వుంది. వాస్తవంగా 371 మంది మాత్రమే వలసలు వెళ్లారని మంత్రిగారు అన్నారు. 8వేల మంది జనాభాలో దాదాపు 2వేల పైచిలుకు చెంచులు వలసలు పోవడం జరుగుతుంది. ప్రభుత్వ అధికారులు కలెక్టరు గానీ, ఆర్‌డిఓ గానీ, తాసిల్దారు గానీ ఇతర ప్రాంతాలకు వెళ్లే వాళ్లను తీసుకువచ్చిన తరువాత వారికి అక్కడ క్కడా కొంత పునరావాసం చేసే చర్యలు చేపట్టడం జరిగింది. వీరు అనారోగ్యంతో ఇతర రాష్ట్రాలకు, ముఖ్యంగా మేఘాలయ రాష్ట్రానికి వలసలు వెళుతున్నారు. దాదాపు రెండు వేల కిలోమీటర్ల దూరానికి వీరు వలస పోతు న్నారు. అక్కడికి కూడా వెళ్లి చనిపోయిన వాళ్లు వున్నారు. వెట్టి చాకిరీ కార్మికులు వున్నారు. వారు అనారో గ్యంతో....

మిస్టర్ స్పీకర్ ః యస్, రేవంతరెడ్డి గారు.

శ్రీ పి. రాములు ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.

మిస్టర్ స్పీకర్ ః మీరు ప్రశ్న అడిగితే కదా రాములు గారూ, మీకు ఏం కావాలి?

శ్రీ పి. రాములు ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యం. మంత్రిగారిని నేను డిమాండ్ చేస్తున్నాను. వీళ్ల సమ స్యల పైన అవగాహన వున్న వ్యక్తిగా దయచేసి ఒక్క నిమిషం సమయం ఇవ్వండి. మొత్తం 109 ఆవాస ప్రాంతాలు వున్నాయి, 2,458 కుటుంబాలు వాళ్లకు వున్నాయి. ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతు న్నారు. ఐటిడి ప్రాజెక్టు శ్రీశైలం వుంది. ఆ అధికారి తొమ్మిది జిల్లాలకు ప్రాజెక్టు ఆఫీసర్. ఈ 6 మండలాలకు ప్రత్యేక అధికారిని నియమిస్తే వారి సంక్షేమాన్ని, అభివృద్ధి కార్యక్రమాలను చూసుకోడానికి అవకాశం వుంటుంది. దయచేసి ప్రభుత్వం దీని మీద స్పందించాలి. వారికి కరెంటు సౌకర్యం లేదు. ఉపాధి పథకం వుంటుంది, ఉపాధి కార్యక్రమం వుంటుంది. ఉపాధి కార్యక్రమంను ప్రభుత్వం పెద్దయెత్తున చేపడుతుంది. ఎక్కడో మారు మూల ప్రాంతాలలో, అడవులలో వున్నటువంటి చెంచులకు ఉపాధి కార్యక్రమాలు ప్రభుత్వం కలుగజేయాలి. ఉపాధ్యాయులుగా పనిచేసేటటువంటి చెంచు ఉపాధ్యాయులు వున్నారు. వారిని ప్రకాశం జిల్లా నుండి మారు మూల ప్రాంతాలకు బదిలీ చేయడం జరిగింది. ఇక్కడి నుండి వేరే జిల్లాలకు బదిలీ చేయడం మంచిది కాదు.

శ్రీ ఎ. రేవంతరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారిని సూటిగా 3 ప్రశ్నలు అడుగుతున్నాను. శ్రీశైల భూగర్భ జల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసినప్పుడు ఏపి జెన్‌కో వాళ్లు ఈ చెంచుల పునరావాసం కోసం ఏమైనా నిధులు కేటాయించారా? ఒకవేళ కేటాయిస్తే ఎన్ని నిధులు కేటాయించారు? ఖర్చు చేసింది ఎంత, లబ్ధిదారులు ఎందరో ఆ లిస్ట్ చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం నల్లమల ఫారెస్ట్‌ను టైగర్ ఫారెస్ట్‌గా ప్రకటించిన తరువాత అక్కడ నివసించే చెంచుల కోసం, పునరావాసం కోసం ఏవైనా నిధులు కేటాయించిందా? ఆ కేటాయించిన నిధులు ఖర్చు పెట్టారా? ఎప్పటిలోగా ఖర్చు పెడతారు? నల్లమల ఫారెస్ట్‌లో నివసించే చెంచులు అటవీ భూముల హక్కు చట్టం ప్రకారం ఎంతమంది భూమి హక్కుల కోసం అప్లయ్ చేశారు? ఎంతమందికి ప్రభుత్వం భూములు కేటాయించింది? ఆ లిస్ట్ కూడా అవసరం. గత 5 సంవత్సరాలలో మహబూబ్ నగర్ జిల్లాలో నివసించే చెంచుల కోసం ఖర్చు పెట్టిన నిధులు, వాటికి సంబంధించిన వివరాలు ప్రభుత్వం ద్వారా తరువాత అయినా మాకు ప్రత్యేకంగా పంపించాలి.

శ్రీ ఎ. సురేష్ (ఎర్రగొండపాలెం): అధ్యక్షా, ఈ చెంచుల వలన కేవలం మహబూబ్ నగర్ జిల్లాకే పరిమితం కాదు. మాది ఎర్రగొండ పాలెం. ముఖ్యంగా దోర్నాల మండలం, ఎర్రగొండ పాలెం రెండు మండలాలలో చెంచుల జనాభా చాలా ఎక్కువగా వుంది. వీరికి సంవత్సరంలో కేవలం 4 నుండి 5 నెలలు మాత్రమే ఉపాధి దొరుకుతుంది. అదికూడా తేనె, బంకను సేకరించడం ద్వారా వీరికి ఉపాధిని కల్పిస్తున్నారు. మిగతా 7 నెలలు వాళ్లకు పని దొరకదు. కాబట్టి వాళ్లు వలసలకు వెళుతున్నారు. ప్రభుత్వం మొదటి ప్రశ్నకు సమాధానంగా 371 మంది చెంచులు వలస పోవడం జరిగిందని చెబుతున్నారు, ఇది చాలా సత్యదూరం. ఈ చెంచులు 5 జిల్లాలలో వున్నారు. ఈ 5 జిల్లాలలో కలిపి ఒక ప్రాజెక్టు ఆఫీసరును ఐటిడిఏ తరపున నియమించడం జరిగింది. ఈ అధికారి శ్రీశైలంలో వుంటారు. ఈ చెంచులు ఉపాధి కోసం లారీ డ్రైవర్లుగా, కొత్తగా వస్తున్న ఇరిగేషన్ ప్రాజెక్టులలో పనిచేయడానికి వెళుతున్నారు. వీరు చనిపోయినప్పుడు సమాచారం లేక, వీరు అసలు ఎక్కడున్నారో ఏవీ రికార్డు కావడం లేదు. ఈ సభలో కూడా చెంచులు, వారి సంఘటనలు ఏవీ ప్రభుత్వ దృష్టికి రాలేదని చెప్పి రెండవ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు, చాలా దురదృష్టకరం. 5 జిల్లాలకు సంబంధించిన సమాచారాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసరు గారు సేకరిస్తే తప్పకుండా వీళ్ల కుటుంబాలకు ఇంకా ఎక్కువగా ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందని ఈ రోజు ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాములు గారు ఈ చెంచు జనాభా 8 వేలు మాత్రమే అని చెప్పడం జరిగింది, కానీ ఒక్క మహబూబ్ నగర్ జిల్లాలో .........

( అంతరాయం )

మహబూబ్ నగర్ జిల్లా సంగతే చెబుతున్నాను నేను. మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించినంత వరకూ 10,406 మంది చెంచు జాతి వున్నారు అక్కడ. వారు చెప్పినట్లుగా గత 5 సంవత్సరాల క్రితం సుమారు 25 శాతం చెంచులు వేరే ప్రాంతాలకు వెళ్లి కూలీ చేసుకొని నివసించే మాట వాస్తవమే. గడచిన 5 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల, వారి సంక్షేమం పట్ల, ఆ కుటుంబాల అభివృద్ధి కోసం చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల దృష్ట్యా ఈ వలసలు తగ్గుముఖం పట్టడం జరిగింది. మేఘాలయ ప్రాంతాలకే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా వలసలు పోవడం అనేది గతం నుండి కూడా వున్నది. మహబూబ్ నగర్ జిల్లా నుండి వలసలు పోవడం అనేది తరచూ జరుగుతా వుంది. అందులో భాగంగానే చెంచు తెగకు చెందిన కుటుంబాలు కూడా వలస పోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇవన్నీ కూడా ప్రభుత్వం గమనించి గత 5 సంవ

త్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో చెంచుల కోసం తీసుకున్నటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు అన్నీ కూడా మంచి ఫలితాలు ఇచ్చి, వారికి ఆర్థికంగా ఉపయోగపడే కార్యక్రమాలుగా ఉపయోగపడ్డాయి. ఈ వలసల నివారణ తగ్గుముఖం పట్టి కేవలం మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రమే 371 మందిని గుర్తించి వారిని కూడా వెనక్కు రప్పించి ప్రస్తుతం పునరావాస కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే వారిని వెనక్కు రప్పించడానికి సుమారు ఒక లక్షా యాభై వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. వెనకకు రప్పించి తక్షణమే స్థానికి అచ్చంపేట తాసిల్దారు గారికి మూడు లక్షలా యాభై వేల రూపాయలు వారికి రివాల్వింగ్ ఫండ్‌ను వారికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కోసం ఇవ్వడం జరిగింది. ఈ డబ్బును వారికి కేటాయింపు చేసి, వారిని ఖర్చు పెట్టమని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగానే యన్ఆర్ఐజెయస్ క్రింద అధికంగా పనులు కేటాయింపు చేసి, వారికి పునరావాసం కల్పించడం జరుగుతుంది. మరీ ముఖ్యంగా దేశంలోనే ఒక బృహత్తరమైన కార్యక్రమం రెండు నెలల వ్యవధిలో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఎవ రైతే భూమి లేనటువంటి నిరుపేదలు వున్నారో, వారికి అటవీ భూముల మీద హక్కులు కల్పించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13,66,794 ఎకరాలు పంపిణీ చేస్తే అందులో 1167 ఎకరాలు 467 మంది గిరిజన కుటుంబాలకు భూమి కూడా ఈ ఆర్ఓయఫ్ఆర్ క్రింద భూమిని కేటాయింపు చేయడం జరిగింది.
ఉ.9.20

అంతే కాకుండా అక్కడ రెవెన్యూ , అసైన్డ్ భూములను, భూమిలేని నిరుపేద చెంచు కుటుంబాలకు కేటాయించడం జరిగింది. భూమి కొనుగోలు పథకం క్రింద భూమిని కొనుగోలు చేసి వారికి కేటాయించడం జరిగింది. భూమిని పంచడమే కాకుండా భూమిని అభివృద్ధి చేసుకోడానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసే కార్యక్రమం కూడా చేయడం జరిగింది. ఈ రకమైన కార్యక్రమాలతోబాటు, మహబూబ్‌నగర్ జిల్లాలోని చెంచులని వైద్య, విద్య పరంగా, ఆర్థికంగా కుడా పైకి తీసుకురావడం జరుగుతోంది. వారికి వ్యవసాయ రుణాలు తోసుకోడానికి కొన్ని ప్రాంతాలలోని బ్యాంకుల సదుపాయం లేదు. గిరిజన సహకార సంస్థ ద్వారా అక్కడ ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు రుణాలను అందించే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేప్పట్టడం జరుగుతుంది. ఈ రకమైన కార్యక్రమాలతోబాటు మినీ గురుకులాలలో చదివే పిల్లల తల్లిదండ్రులకు ఇన్సెన్‌టీవ్స్ ఇవ్వడం జరుగుతోంది. పిల్లలకు వైద్య, విద్య సదుపాయాలతోబాటు పిల్లల తల్లిదండ్రులకు ఇన్సెన్‌టీవ్స్ ఇస్తున్నాము. తద్వారా పిల్లలకు ఉత్సాహం కలుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రత్యేకమైన రాయితీలు కల్పించి వారికి మంచి కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రేవంత్ రెడ్డి గారు ఒక ప్రశ్న అడిగారు. అప్పుడు ఏవైతే పునరావాస కార్యక్రమాలు జరిగాయో వాటి గురించి తప్పకుండా వారికి రాతపూర్వకంగా సమాచారాన్ని అందిస్తాము. గౌరవసభ్యులు సురేష్ గారు ఎర్రగొండపాలెంకి సంబంధించి ప్రశ్న అడిగారు. ఇది కేవలం మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ప్రశ్న. యర్రగొండపాలెంలో ఉన్న చెంచుల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను సజావుగా జరపిడానికి ప్రత్యేకంగా ప్రాజెక్టు ఆఫీసరును నియమించడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, కేంద్రప్రభుత్వం నుండి వచ్చే నిధుల గురించి, ఏ.పి. జెన్కో ఇచ్చే నిధులను గురించి తరువాత చెప్పినా పరవాలేదు. అటవీ భూముల చట్టం ప్రకారం నల్లమల ఫారెస్ట్‌కి సంబంధించి ఎంత మంది అప్లై చేశారు, ఎంత మందికి ఇచ్చారనే వివరాలు గురించి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు చెప్పారు. నల్లమల ఫారెస్ట్ ల్యాండ్‌కి సంబంధిరి ఎంత మంది అప్లై చేసుకున్నారు, ఎంత మందికి ఇచ్చారని అడుగుతున్నారు మినిస్టర్ గారూ.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, ఇప్పుడే చెప్పడం జరిగింది. ఆ వివరాలను వారికి అందచేయడం జరుగుతోంది. మహబూబ్‌నగర్‌లో ఉన్నటువంటి చెంచులకు ROFR కింద పట్టాలు ఇచ్చిన వివరాలు నా దగ్గరున్నాయి. తమ ద్వారా వారికి అందచేయడం జరుగుతుంది.

## ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయి పెంపు

ప్రశ్న నెం. 258(72)

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు (రాజమండ్రి)– గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విధాన పరిషత్తు, ఆసుపత్రుల సర్వీసుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా,

ఆ. రాజమండ్రిలోని ప్రభుత్వ జనరలు ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు కూడా ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా,

ఇ. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, ఇతం సిబ్బంది పదవుల ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విధాన పరిషత్తు, ఆసుపత్రుల సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ డి. నాగేందర్):**

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. రాజమండ్రి జిల్లా ఆసుపత్రిలో మంజూరైన అన్ని పదవులను రెగ్యులరుగా కాని లేదా కాంట్రాక్టు సిబ్బందితో గానీ భర్తీ చేయడమైనది. ఖాళీగా ఉన్న కొన్ని ఉన్నత స్థాయి పదవులైన సివిల్ సర్జన్ల స్పెషలిస్టులు, డిప్యూటి సివిలు సర్జన్ల వంటివి ఖాళీగా వున్నాయి. అవి పదోన్నతి పదవులు. వీటిని త్వరలోనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయడమవుతుంది.

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు : అధ్యక్షా, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజారాజ్యంలో ప్రాధాన్యత బాగా పెరిగింది. గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రజారాజ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. యూజర్ ఛార్జీలను పెట్టడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. స్వయంగా డాక్టర్ అయిన మన ముఖ్యమంత్రి గారు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పించడమే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజర్ ఛార్జీలను కూడా తగ్గించారు. అయితే సిబ్బంది కొరత సమస్యను అధిగమిస్తే అందరికీ ఆరోగ్యం త్వరలోనే సాధ్యం అవుతుంది. గౌరవ మంత్రి గారు మొదటి ప్రశ్నకు సమాధానం అవునని చెప్పారు. 18 ఆసుపత్రుల స్థాయిని పెంచుతూ గత సంవత్సరం జీవో ఇచ్చారు. అది ఎప్పటి లోగా అమలుచేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా రెండవ ప్రశ్నకు సమాధానం చెబుతూ అవును అని అన్నారు. 145 సంవత్సరాల క్రితం స్థాపించిన రాజమండ్రి ప్రభుత్వ

ఆసుపత్రి ప్రధానంగా రైల్వేలైన్‌కి దగ్గరగా ఉంది. హైవేకి చుట్టుపక్కల ఉన్నటువంటి గిరిజన ప్రాంతాలైన రంపచోడవరం, పోలవరం నుండి పెద్ద ఎత్తున అక్కడకి రావడం జరుగుతుంది. రోజుకి అయిదు వందల నుండి ఎనిమిది వందల వరకూ అవుట్ పేషెంట్స్ అదే విధంగా మూడు, నాలుగు వందల మంది ఇన్‌పేషెంట్స్ వస్తుంటారు. రాజమండ్రి ఆసుపత్రిని ఎప్పటి లోగా పూర్తి స్థాయికి తీసుకొస్తారని అడుగుతున్నారు. మంత్రి గారు మూడవ క్వశ్చన్‌కి సమాధానం చెబుతూ ఖాళీగా ఉన్న పోస్టులను అవుట్ సోర్సింగ్ ద్వారా భర్తీ చేస్తామని అన్నారు. ట్రామా కేర్ సెంటర్, సీమాక్ సెంటర్‌కి కోటిన్నర రూపాయలిచ్చి బిల్డింగ్స్‌ని పూర్తి చేయడం జరిగింది. అయిదు సివిల్ సర్జన్ పోస్టులు, 9 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, డిప్యూటి సివిల్ సర్జన్, గైనకాలజిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. ఈ పోస్టులను భర్తీ చేయకపోతే అక్కడ ఉన్నటువంటి సీమాక్ సెంటర్, ట్రామా కేర్ సెంటర్‌లు ప్రారంభోత్సవానికి నోచుకోవు. కాబట్టి ఆ పోస్టులను ఎప్పటి లోగా భర్తీ చేస్తారని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే జనాభా పెరుగుతున్న దృష్ట్యా, అక్కడ ఉన్నటువంటి సర్జికల్స్‌కి, డ్రగ్స్‌కి, ల్యాబ్స్‌కి బడ్జెట్ పెంచే ప్రతిపాదనను చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తోట నరసింహం(జగ్గంపేట) : అధ్యక్షా, మా నియోజకవర్గం జగ్గంపేటలోని 30 బెడెడ్ హాస్పిటల్ కి సంబంధించి అప్పటి వైద్య శాఖా మంత్రి గారు జీవో విడుదల చేయడం జరిగింది. అలాగే 30 బెడెడ్ ఆసుపత్రికి సంబంధించి బిల్డింగ్స్ కూడా కట్టడం జరిగింది. గత ప్రభుత్వం దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ జీవో ఇంప్లిమెంట్ కాలేదు. గత రెండు సంవత్సరాల క్రితం నేను ఇదే విషయం పై ఈ హౌస్‌లో అడిగినప్పుడు మంత్రి గారు స్పందించి దానికి సంబంధించిన స్థాయిని పెంచి, ఎక్విప్‌మెంట్‌ని, స్టాఫ్‌ని కూడా పెంచడం జరిగింది. అయినా ఇంకా పూర్తి స్థాయిలో ఈ ఆసుపత్రి, 30 బెడెడ్ ఆసుపత్రిగా కాలేదు. ఈ ముప్పై పడకల ఆసుపత్రికి సంబంధించి ముఖ్యంగా స్టాఫ్ ప్యాట్రన్‌కి సంబంధించి సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌ని, ల్యాబ్ టెక్నీషియన్స్‌ని, లేడీ గైనకాలజిస్ట్‌ని నియమించవలసిన అవసరం ఉంది. మెట్ట ప్రాంతానికి సంబంధించి ముప్పై గ్రామాలకు సంబంధించిన ఒకే ఆసుపత్రి జగ్గంపేటలో ఉంది. దీనికి సంబంధించిన వివరాలు మంత్రిగారికి నా లెటర్స్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఆ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ముప్పై పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, వైద్య విధాన పరిషత్ నందు ఆప్షన్ ప్రక్రియను పూర్తి చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ సర్జన్, డిప్యూటి సివిల్ సర్జన్ పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయడం జరుగుతుంది. 250 పడకల రాజమండ్రి ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా చేసే ప్రతిపాదన, ఇతర ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉన్నాయి. గౌరవసభ్యులు తోట నరసింహం గారు జగ్గంపేటలోని ముప్పై పడకల ఆసుపత్రికి సంబంధించి అడిగారు. చాలా మంది గౌరవసభ్యులు అడగడం జరిగింది. దీనికి సంబంధించి రెండు వందల కోట్ల రూపాయల ప్రతిపాదనలతో, అన్ని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి 13th Finance Commission ప్రపోజల్స్ ని కేంద్రప్రభుత్వానికి సబ్మిట్ చేయడం జరిగింది. అది వచ్చిన తరువాత మేము చేస్తాము. చాలా మంది గౌరవసభ్యులు ఇతర ఆసుపత్రుల గురించి అడగడం జరిగింది. సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ స్పెషలిస్ట్స్, సివిల్ సర్జన్స్ ఆర్.ఎం.ఒ, డిప్యూటి సివిల్ సర్జన్స్, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, నర్సింగ్ సర్వీసెస్ విషయంలో, పారా మెడికల్ సర్వీసెస్ విషయంలో, మినిస్టీరియల్ సర్వీసెస్ విషయంలో చాలా చోట్ల మేము భర్తీ చేయడం జరిగింది. మాకు శాంక్షన్ అయిన పోస్టులే కాకుండా, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్స్ 166 ఖాళీగా ఉన్నాయి.

ఉ.9.30

అవి త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుంది. అలాగే సిబ్బంది కొరత ఉందని కూడా గౌరవసభ్యులు ప్రస్తావించారు. సిబ్బంది కొరత లేకుండా అన్ని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి నిధుల మంజూరుకు పదమూడవ ఫైనాన్స్ కమీషన్‌కు పంపడం జరిగింది. చాలా మంది గౌరవసభ్యులు చెప్పిన సూచనలనన్నింటినీ కుడా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. త్వరలోనే అన్ని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి పూర్తి స్థాయిలో ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## హైదరాబాదు నగరంలో ఎల్.ఇ.డి. ఎడ్వర్టైజింగ్ స్క్రీన్‌లు

ప్రశ్న నెంబరు.259 (411)

డా. పి.శంకరరావు(సికింద్రాబాదు-కంటోన్మెంటు) - గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్ పరిధులకింద ఉన్న హైదరాబాదులోని వివిధ ముఖ్య కూడళ్లలో పెద్ద ఎత్తున లైట్ ఎమిటింగ్ డియోడ్(ఎల్ఈడి) ప్రకటనల స్క్రీన్లను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) గౌరవ హైకోర్టు, ఎల్ఈడీ ప్రకటనల స్క్రీన్లను ఏర్పాటుచేయకూడదనే సూచనలు ఇచ్చిన విషయం వాస్తవమేనా;

ఇ) గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ప్రకటనల కంపెనీలతో కుమ్మక్కై, హైకోర్టు ఉత్తర్వులను ఉపేక్షిస్తూ అవినీతి పద్ధతులకు పాల్పడుతూ ఎల్ఈడీలను ఏర్పాటుచేస్తున్న విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ) :**

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.పి.శంకరరావు : అధ్యక్షా, మంత్రులు సమాధానంలో ఎప్పుడు కూడా లేదండీ, లేదండీ, లేదండీ, ఉత్పన్నం కాదు అంటారు. ఇది చాలా విచారకరం . వాస్తవాలు వక్రీకరించి చెబితే ప్రజలు గమనిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

1. What are the guidelines to provide permission to LED advertising screens to erect them in GHMC?

2. What kind of measures the Government is taking to prevent vulgar and indecent posters displayed on the main roads? Due to this, number of accidents are taking place.

3. To prevent such accidents, what are the measures the Government is taking?

4. How much revenue is generated out of these hoardings?

5. Is it a fact that the officials of the GHMC are colluded with the advertising agencies?

6. Due to this, the GHMC is loosing the revenue

7. For the missing files, any enquiry is conducted to trace them?

8. What is the enquiry report?

9. Has the Additional Commissioner, GHMC. (Sri Anuradha) been entrusted with the enquiry to trace out the files?

10. What action has been taken on the concerned Officials?

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, తమరు ఒకసారి ఈ ప్రశ్నను చూసినట్లయితే అడిగినటువంటి ఎ,బి,సి మూడింటిలో ఎల్ఈడీ స్క్రీన్ల గురించి ప్రస్తావించడం జరిగింది. ఎల్ఈడీ స్క్రీన్ల గురించి నేను జవాబు చెప్పడం జరిగింది. వారి ఉప ప్రశ్నలలో అసలు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్నటువంటి ఇతర అడ్వర్టైజ్‌మెంట్ బోర్డుల గురించి, ఇతర హోర్డింగుల గురించి ప్రస్తావించారు. అందుకని ఈ ప్రశ్న మాత్రం పూర్తిగా ఎల్ఈడీ స్క్రీన్లకు సంబంధించిన విషయం. ఎల్ఈడీ స్క్రీన్లకు సంబంధించినంతవరకు 2006 జూన్ మాసంలో గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ మెస్సర్స్ ఫ్లైటెక్ ఏవియేషన్ లిమిటెడ్ అనే సంస్థకు అయిదు ఎల్ఈడీ స్క్రీన్స్లు ఏర్పాటుచేయడానికి అనుమతివ్వడం జరిగింది. జె.ఆర్ పవర్స్, రోడ్ నంబరు.2, బంజారా హిల్స్, హైదరాబాదు సెంట్రల్, పంజాగుట్ట, స్ప్లెండిడ్ టవర్స్, బేగంపేట పోలీసు స్టేషన్ దగ్గర, బేగంపేట, అమీర్‌పేట క్రాస్ రోడ్స్, ప్లాట్ నెం .1262, రోడ్ నం .36, జూబ్లీ హిల్స్ వద్ద అయిదు స్క్రీన్లను ఏర్పాటుచేయడం జరిగింది. ఇవి ఏర్పాటుచేసిన తరువాత ఒక ప్రైవేట్ ఇంటరెస్ట్ లిటిగేషన్ పిటిషన్ హైకోర్టులో వేయడం జరిగింది. ఎల్ఈడీ స్క్రీన్లవలన మెయిన్ రోడ్లలో ఉన్నటువంటి ట్రాఫిక్ డిస్టబెన్స్ ఉందని, వెహికల్ డ్రైవర్లకు డ్రైవింగ్‌లో ఈ స్క్రీన్స్లు డిస్రబెన్స్‌గా ఉన్నాయని, వీటివలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ఇటువంటి ఎలక్ట్రానిక్ బోర్డులను రద్దు చేయమని రిట్ పిటీషన్ నం.11760/07లో హైకోర్టు ఉత్తర్వులిచ్చిన తరువాత, వారి ఆదేశాలమేరకు మెస్సర్స్ ఫ్లైటెక్ ఏవియేషన్ లిమిటెడ్‌కు అనుమతి ఇచ్చిన అయిదు స్క్రీన్లను రద్దుచేయడం జరిగింది. అప్పటినుంచి ఎల్ఈడీ బోర్డులు మాత్రం డిస్‌ప్లేలో లేవు. వాటిని తొలగించిమని ఆ సంస్థకు కూడా ఆదేశాలివ్వడం జరిగింది. ఆ విధంగా ఆ బోర్డులను ఆపివేసిన విషయానిన గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ బోర్డుల వలన గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కు ఎంత ఆదాయం వస్తుందని అడిగారు. ఎల్ఈడీ స్క్రీన్లకు కాదు కానీ, ఇతర అడ్వర్టయిజ్‌మెంట్ల బోర్డులనుంచి మాత్రం కార్పోరేషన్‌కు సంవత్సరానికి యాభై మూడు కోట్ల రూపాయలు అడ్వర్టయిజ్‌మెంట్ల రూపేణా వస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## వ్యవసాయ శాస్త్రవేత్తల నియామకం

ప్రశ్న నెం.260(100)

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా:

అ) వ్యవసాయ శాస్త్రవేత్తలను నియమించే ప్రతిపాదన ఏదేని ప్రభుత్వం వద్ద ఉన్నదా;

ఆ) అయితే, ఎన్ని పదవులను ఏర్పాటుచేస్తారు; ఎన్ని పదవులను భర్తీ చేస్తారు;

ఇ) శాస్త్రవేత్తలను ఎప్పటిలోగా నియమిస్తారు;

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి) :**

అ) అవునండీ.

ఆ) అసిస్టెంటు ప్రొఫెసర్లు 196, అసోసియేట్ ప్రొఫెసర్లు 149, ప్రొఫెసర్లు 22 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఇ) పదవులను భర్తీ చేసే ప్రతిపాదనను చురుకుగా పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశాల్లో చిట్టచివరి ప్రశ్న ఇది. ఈ ప్రశ్నకు కూడా మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పలేదు. తిరిగి వచ్చే సమావేశాల్లో కూడా మరలా ఈ ప్రశ్న రాకుండా చూసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. మనకు ఉన్న అన్ని రంగాలలో అత్యధికంగా ప్రాధాన్యత కలిగిన రంగం వ్యవసాయ రంగం. అటువంటి వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ క్షేత్రాలను ఈరోజు మనం నిర్లక్ష్యం చేస్తున్నామనే మాట వాస్తవమని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ వ్యవసాయ క్షేత్రాలు చాలా నిర్లిప్తంగా తయారయ్యాయి. ఆయా క్షేత్రాల్లో ఉన్నటువంటి పోస్టులు కూడా భర్తీ చేయలేకపోతున్నాం. దానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడంతో వ్యవసాయ క్షేత్రాలు చాలా నిర్లిప్తంగా తయారయ్యాయి. 2004 నుంచి ఇప్పటిదాకా ఒక కొత్త విత్తనాన్ని కూడా కనుగొనలేని పరిస్థితుల్లో వ్యవసాయ క్షేత్రాలున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. గతంలో 420 రకాల విత్తనాలు ఉండేవి. కానీ ప్రస్తుతం వాటి సంఖ్య 70 నుంచి 75 మధ్య మాత్రమే ఉంది. మిగిలినవన్నీ కూడా బహుళ జాతి సంస్థలు తయారుచేసిన విత్తనాలనే ఈరోజు మన రాష్ట్రంలొ రైతులు వాడుతున్నారంటే మన వ్యవసాయ క్షేత్రాలు ఏవిధంగా పనిచేస్తున్నాయో ఒకసారి ఆలోచించాల్సిన అవసరముంది. అదే విధంగా ఈరోజు మనకు కేంద్రం కృషి విజ్ఞాన కేంద్రాలను ఎన్నింటిని మన రాష్ట్రానికి మంజూరు చేసింది? ఆ విజ్ఞాన కేంద్రాల ఏర్పాటు ఎన్ని జిల్లాలలో పూర్తి అయ్యాయని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, మనం మన బడ్జెట్‌లో ఈ రంగానికి చాలా తక్కువ నిధులు కేటాయించాం. కేంద్రం కేటాయించిన నిధులకు ఇరవై అయిదు శాతం మాత్రమే జోడించి మనం చేస్తున్నాం తప్ప ఈరోజు వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ చూపడంలేదు.

మన రాజధాని శివార్లలో మూడు వేల ఎకరాలలో ఇక్రిశాట్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. దానిని మెట్ట ప్రాంతాల్లో అవసరమైన విత్తనాలపై పరిశోధన కొరకు ఏర్పాటుచేశారని అనుకుంటాను. ఇప్పటిదాకా మన రాష్ట్రంలోని రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలల్లోని మెట్ట ప్రాంతాల్లో ఏ విత్తనాలు సరిపోతాయో అని ఆ పరిశోధన కేంద్రం ఒక్కటన్నా ఆ పరిశోధన కేంద్రంలో జరిగిందా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్న అడిగింది పోస్టుల రిక్రూట్‌మెంటుకు సంబంధించింది.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, ఆ పోస్టులకు సంబంధించినదే అడుగుతున్నాను. ఆ పోస్టుల భర్తీకి నిధులు కేటాయించనందువల్ల పూర్తిగా నిర్వీర్యంగా పనిచేస్తుందనే మంత్రిగారిని అడుగుతున్నాను. ఫీల్డ్‌లో చాలా పోస్టుల భర్తీ చేయకపోవడంవల్ల ఫీల్డు అసిస్టెంట్లు గానీ, వ్యవసాయ రంగంలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి? మీరు ఆదర్శ రైతులను పెట్టారు. ఆ ఆదర్శ రైతులు ఆ పొలంలో ఏ పంట ఉందో కనుగొనలేని పరిస్థితిలో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : వ్యవసాయ శాఖమంత్రిగారూ, సమాధానం చెప్పండి.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ రంగం చాలా ముఖ్యమైనది. నన్ను చెప్పనివ్వండి సర్.

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికే చాలా సమయమైంది. తరువాత స్వల్ప వ్యవధి ప్రశ్నలున్నాయి. అందుకని చెబుతున్నాను.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, ఇది చివరి ప్రశ్న. ఈరోజు అన్ని రోజుల కంటె ముందుగా కొశ్చన్ అవర్ పూర్తి చేయబోతున్నాం. ఆదర్శ రైతులను ఏర్పాటుచేశారు. వ్యవసాయ రంగం గురించి ఏమాత్రం అవగాహన లేని వారిని ఆదర్శ రైతులుగా మీరు నియమించారు. ఆ విధంగా కాకుండా వ్యవసాయం గురించి అవగాహన ఉన్నవారిని ఆదర్శ రైతులుగా తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా రాష్ట్రంలో వ్యవసాయశాఖలో ఫీల్డ్‌లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టుల సంఖ్యను తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, వంద రోజుల సినిమా అన్నట్లు, 100వ ప్రశ్నకు గౌరవ సభ్యురాలు చాలా ప్రశ్నలు అడిగారు. మీది సినిమా పార్టీ కాబట్టి అందుకోసమే 100వ ప్రశ్న అంటూ, అన్ని ప్రశ్నలు వేశారు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, ప్లీజ్.,

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : గౌరవ సభ్యురాలు శోభానాగిరెడ్డి గారు చెప్పినట్లు ఈ అగ్రికల్చర్ యూనివర్సిటీ క్రింద KVKలు గానీ, యూనివర్సిటీల్లో రిజిస్ట్రార్లు గానీ, కాలేజీలో గానీ వీటన్నింటికీ సంబంధించి 1166 పోస్టులున్నాయి. మేము ప్రభుత్వంలోకి వచ్చేనాటికి 569 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ 9 సంవత్సరాల్లో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. 2006-07లో 202 పోస్టులు భర్తీ చేశాము. ఆ 202 పోస్టులు భర్తీ చేసిన తరువాత కూడా ఈరోజు ఇంకా 367 పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఇటీవలనే 102 పోస్టులు భర్తీ చేయడానికి అనుమతి కూడా ఇవ్వడం జరిగింది. అయినా ఇంకా 265 పోస్టులు ఖాళీ ఉన్నాయి. తప్పకకుండా వీలైనంత తొందరలో భర్తీ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కొత్తగా ఎన్ని KVKలు శాంక్షన్ అయ్యాయని గౌరవ సభ్యురాలు అడిగారు. ఇప్పటికే మన దగ్గర 22 KVKలు ఉండగా మరో 12 KVKలు

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వాటికి సైట్ సెలక్షన్ జరుగుతున్నది. అందరు కలెక్టర్లకు రిపోర్టులు రాశాము. అవి వచ్చిన వెంటనే వాటిని ప్రారంభించడం జరుగుతుంది.

గౌరవ సభ్యురాలు సీడ్ గురించి యూనివర్సిటీలో 2004లో ఎక్కువగా ఉండగా ఇప్పుడు తగ్గాయని అన్నారు. అది నిజం కాదు. ఆరోజు 499 వెరైటీల సీడ్స్ రిలీజ్ చేస్తే, ఈనాడు వివిధ రకాలకు చెందిన 1900 సీడ్స్‌ని రిలీజ్ చేయడం జరిగింది. AEO పోస్టుల గురించి అడిగారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2300 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. I am very happy to tell in the House. దాదాపు అన్నీ పోస్టులు భర్తీ అయ్యాయి. ఇటీవలనే మరో మూడు, నాలుగొందల AEO పోస్టులకి సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అవన్నీ భర్తీ చేయడం జరుగుతుంది. ఆదర్శరైతుల గురించి ప్రస్తావించారు. ఆదర్శ రైతులు ఎవరైతే ఊళ్లల్లో లేరో, ఎవరైతే సక్రమంగా పని చేయడం లేదో.... కొన్ని పారామీటర్లు పెట్టి పని చేయనటువంటి 6600 ఆదర్శ రైతులను తొలగించడం జరిగింది. వీళ్లని ఇంకా ఎంత బాగా విస్తరణ కార్యక్రమంలో ఉపయోగించుకోవాలనే విషయంలో ముఖ్యమంత్రి గారితో ఈరోజు ఒక సమావేశం ఉంది. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే వ్యవసాయమే ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యం. తప్పకుండా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో గానీ రీసెర్చ్‌ని మరింత బలోపేతం చేయడంలో గానీ, యాక్టివేట్ చేయడంలో గానీ ఈ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్న

### జంటనగరాలలో ట్రాఫిక్ సిగ్నల్ల వద్ద పిల్లలను ఎత్తుకుని బిచ్చమెత్తుకొనుటను నిర్మూలించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.486-హెచ్

సర్వశ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర), డా.ఎస్.శైలజానాథ్ (సింగనమల)- గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో సాధారణంగా, హైదరాబాదు, సికింద్రాబాదులలో ముఖ్యంగా చంటి పిల్లలను ఎత్తుకొని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద యాచకులు, భిక్షాటన చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి తేబడిందా ;

ఆ) భిక్షాటన ఒక వృత్తిగా మారి, చంటి పిల్లలను మానసిక, భౌతిక రుగ్మతలకు గురి చేస్తున్నారన్న విషయం వాస్తవమేనా ;

ఇ) సదరు విషయాన్ని మానవ హక్కుల ఉల్లంఘనగా భావించవచ్చునా ;

ఈ) అయితే, సదరు విషయాన్ని నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్) :**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977, భిక్షాటన నివారణ చట్టాన్ని చేసి, భిక్షాటన నివారణపై ముసాయిదా నియమావళిని జారీ చేసింది. భిక్షాటన నివారణపై తుది నియమావళిని ఇంకా జారీ చేయవలసి ఉంది. రాష్ట్రంలో 14 పిల్లల సదనాలు అంటే పిల్లల భిక్షక సదనాలు వున్నాయి. వీటిలో 902 మంది

పిల్లలు ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. యాచకుల కోసం ఒక్కొక్క భవనానికి రు.5.00 లక్షల వంతున ఆశ్రమ సదనాల నిర్మాణానికి రాష్ట్రంలోని 19 జిల్లాలకు రు.97.50 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

డా.ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, ఈ ప్రశ్నను ఇంత మెకానికల్‌గా చెప్పడం మాత్రం కరెక్ట్ కాదు. కొద్దిగా మానవత్వంతో పరిశీలించమని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అంతేకాకుండా ఈ ప్రశ్నకు సమాధానం శిశు సంక్షేమ శాఖకు కూడా సంబంధించినదని నేను అనుకొంటున్నాను. ఒకసారి మనమంతా ఆలోచించాలి. ఈ గౌరవ శాసన సభ కూడా దాన్ని పరిశీలించాలి. అను నిత్యం హైదరాబాదులో, ప్రత్యేకించి వివిధ సెంటర్లలో చూస్తున్నాం, చిన్న పిల్లలను నెలల పిల్లలను చంకలో ఎత్తుకొని... వాళ్లు సోలిపోయి ఉంటారు, నల్లగా మాసిపోయి ఉంటారు. వాళ్లను చూపెట్టి భిక్షాటన చేసే పరిస్థితి మనం చూస్తున్నాం. ఒకసారి మానవతా దృక్పథంతో చూసినప్పుడు అది అత్యంత హృదయ విదారకంగా నాకు కనిపిస్తున్నది. బహుశా ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని పరిశీలించే ఉంటారు. బహుశా ప్రశ్నకి సమాధానం చెప్పినప్పుడు డిపార్టుమెంటు వాళ్లు ఏమి ఆలోచించారో నాకు తెలియదు కానీ మనం ఒక 5 నిమిషాలు ఆ సర్కిల్‌లో నిలబడితే మనకు దగ్గు వస్తుంది. గొంతంతా నస పెడుతుంది. ఆయాసం కూడా వస్తుంది. అటువంటిది ఎటువంటి రక్షణ లేకుండా ఎండకూ, ఆ ధూళికి, పొగకు చిన్న పిల్లలు ఉంటే ఎటువంటి ఇబ్బందీ లేదని చెప్పడం అన్యాయం. అంతేకాకుండా మానవ హక్కుల ఉల్లంఘన క్రిందకు రాదని ఎంత ధైర్యంగా చెప్పారో నాకు అర్థం కావడం లేదు.

నాకు గుర్తున్నంత వరకు 1948లో ఐక్యరాజ్యసమితి తల్లిని చైల్డ్‌ని ఒక యూనిట్‌గా పరిగణిస్తూ మానవ హక్కులలోకి చేర్చింది. 1959లో మన దేశంతో సహా ఈ ప్రపంచంలో అనేక దేశాలు సంతకం పెట్టిన Rights of the Child గురించి గుర్తు చేసుకోవాలి. మనం ఆరోజున ప్రకటించాము, ఈ ప్రపంచంలో ఉన్న పురిటి బిడ్డల పట్ల వాళ్లు సరిగా పెరగడానికి, అమ్మా, నాన్న అభిమానం పొందడానికి, ప్రేమను పొందడానికి ఆరోగ్యకరమైన అంతే కాకుండా మానసికంగా తన ఎదుగుదలకు తోడ్పడే విధంగా పెరగడానికి మేము కృషి చేస్తామని మన భారత దేశం కూడా సంతకం పెట్టింది.

మిస్టర్ స్పీకర్ : శైలజానాథ్ గారూ, కన్‌క్లూడ్ చేయండి.

డా.ఎస్.శైలజానాథ్ : దయచేసి ఈ విషయాన్ని మానవ హక్కుల దృష్టితోనే కాకుండా మానవత్వంతో పరిశీలించాలని కోరుతున్నాను. ఈ హైదరాబాదులో దాదాపు 400 మంది చిన్న పిల్లలతో, పుట్టిన పిల్లలతో యాచన చేసే వ్యాపారాన్ని పెట్టుకున్నట్లుగా అనేక రిపోర్టులు తెలియచేస్తున్నాయి. కనుక దయచేసి మిగతా యాచకులతో సమానంగా కాకుండా మిగతా విషయాలతో చూసినట్లుగా కాకుండా పురిటి బిడ్డలను, ఆ పసి బిడ్డలను భావి భారత పౌరులుగా ఈ దేశానికి బరువుగా మారకుండా మంచి మార్గంలోనూ, మంచి వాతావరణంలో పెరిగే విధంగా ఈ సభ్య ప్రపంచం యొక్క ప్రేమాభిమానాలను పొందే విధంగా ఈ సమస్యను పరిష్కరించమని కోరుతున్నాను.

శ్రీమతి కె.సీతా దయాకరరెడ్డి (దేవరకద్ర) : అధ్యక్షా, శైలజానాథ్ గారు వేసిన ప్రశ్నకు సంబంధించి భిక్షాటకుల గురించి మాత్రమే మాట్లాడారు. కానీ ప్రస్తుత బిజీ ప్రపంచంలో, అందరూ బిజీగా ఉన్న ఈ

టైములో ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర హాకర్స్ కూడా చాలా ఎక్కువై పోయారు. వీరు ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అమ్మడం జరుగుతున్నది.ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర బెగ్గర్స్ గురించి ఆలోచించుకుంటూనే, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర ఎవరైతే అమ్ముకుంటున్నారో వాళ్లకు కూడా సరైన జీవనోపాధి కల్పించాలి. ఎందుకంటే ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర రెడ్ సిగ్నల్ పోయి గ్రీన్ సిగ్నల్ పడినప్పుడు వాహనదార్లు స్పీడ్‌గా వెళుతుంటే వాళ్లకు అడ్డం పోతుంటారు. అటువంటప్పుడు సమస్య వస్తుంది. కాబట్టి వాళ్లకు ఒక ప్రత్యేకమైన ఏరియా ఏమన్నా కేటాయించి వాళ్లను అక్కడ అమ్ముకునేటట్లు చేయమని మంత్రి గారిని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : స్పీకర్ సార్, ఇప్పటికే మన రాష్ట్రంలో 11 జిల్లాల్లో చైల్డ్ బెగ్గర్ హోమ్స్ పని చేస్తున్నాయి. కానీ ఎవరో వాలంటరీ ఆర్గనైజేషన్ హైకోర్టుకి వెళితే, హైకోర్టు నిర్ణయం ప్రకారం మరలా 19 చోట్ల బెగ్గర్ హోమ్స్ నిర్మించాలని నిర్ణయించి ఒక్కొక్క దానికి రు.5.00 లక్షల చొప్పున మొత్తం రు.97.50 లక్షలు బడ్జెట్ కూడా రిలీజ్ చేయటం జరిగింది.

**ఉ.9.50**

కర్నూలు, వరంగల్ మరియు శ్రీకాకుళంలలో చైల్డ్ బెగ్గర్ హోమ్స్ నిర్మాణం కూడా జరిగింది. మిగతావి కూడా ప్రాసెస్‌లో వున్నాయి. ఈ సందర్భంగా తమకు మనవిచేసేదేమంటే, ఇది మనమందరం కూడా ఆలోచించాల్సిన విషయం. అందుచేతే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సంవత్సరం రు. 14.47 కోట్లు అదనంగా మంజూరు చేసి, మేము ఒక ఆలోచన ఆలోచిస్తున్నాం. ఏదన్నా ఒక మంచి నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్‌ను తీసుకుని, వారికి ఈ బెగ్గర్ హోమ్స్ మెయిన్‌టెయిన్ చేయడం ఎంట్రస్ట్ చేద్దాము అని ఆలోచిస్తున్నాం. ఈ రు. 14.47 కోట్లతో వివిధ జిల్లాల్లో వున్నటువంటి చిల్డ్రన్ హోమ్స్ అన్నీ కూడా ఎన్‌జీఓలకు అప్పజెప్పి, వాళ్ల ద్వారా చేయిస్తే కొంచెం ఎఫెక్టివ్‌గా చేస్తారు, వారి మీద చక్కగా పర్యవేక్షణ చేద్దామనే ఆలోచన కూడా చేస్తున్నాము. 1977 లో యాక్టు ఎనాక్ట్ అయ్యింది. కానీ, డ్రాఫ్ట్ రూల్స్ కూడా ఫ్రేం అయ్యాయి. ఫైనల్ రూల్స్‌కి సంబంధించిన ఫైలు సర్క్యులేషన్‌లో వుంది. త్వరలో ఒక మంచి ఎఫెక్టివ్‌గా పనిచేసే ఎన్‌జీఓలను తీసుకుని, వారికి ఎంట్రస్ట్‌చేసి, వారి మీద పర్యవేక్షణ చేస్తూ, నిరంతరం మరింత ఎఫెక్టివ్‌గా పనిచేయించాలనే ఆలోచన జరుగుతోంది. ఈ సంవత్సరం సఫిషియెంట్ బడ్జెట్ వుంది కాబట్టి, తప్పకుండా రెండు, మూడు నెలల్లోనే మంచి ఎన్‌జీఓలను ఐడెంటిఫై చేసి వారికి ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నాము.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఇప్పుడు నా బాధేమిటంటే ఈ ప్రశ్నని చిన్న పిల్లల బెగ్గర్‌లాగా చూస్తున్నారనేది నా బాధ. రు. 14 కోట్లతో చిన్న పిల్లల బెగ్గర్ హోమ్స్‌ని వేరే వాళ్లకిచ్చి జరిపించడం నాకు ఆనందమే. I am very happy about it. కాకపోతే, ఇది అట్లా కాదు. పురిటిబిడ్డలు.. వాళ్లు అడగరు. వాళ్ల అమ్మలో, లేకపోతే ఒక మహిళ భుజంపైన ఎత్తుకుని అక్కడ అడుక్కుంటూ వుంటుంది. తద్వారా ఆ చిన్న పిల్లలు వాళ్లు నాశనమైపోతున్నారు. నేను అడిగేది ఒక్కటే. Mother and child is a unit. ఇది ప్రపంచం మొత్తంగా ఐక్యరాజ్య సమితి కూడా ఒప్పుకున్న అంశం. Both mother and child would be treated as a single unit. దయచేసి, ఆ సెంటర్‌లో వున్న మదర్ అండ్ చైల్డ్‌ని ప్రొటెక్ట్ చేసి, ఆ పసిపిల్లల భవిష్యత్తును కాపాడమనేది నా కోరిక.

శ్రీమతి వంగా గీత విశ్వనాథ్ (పిఠాపురం): థాంక్యూ సార్.. ఇప్పుడు శైలజానాథ్ గారు వేసిన ప్రశ్న చాలా మానవతా కోణంలో చూడాల్సింది. ఎన్‌జీఓలకు ఈ యొక్క బాధ్యత అప్పజెప్పాలని మినిస్టరు గారు

చెప్పారు. దీనికి కావాల్సింది హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్‌లో చూడాల్సిన అంశమిది. ముఖ్యంగా ఇక్కడ ట్రాఫిక్ గాని, ఉమన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ గాని, సోషల్ వెల్ఫేర్ గాని వీళ్ల మధ్య కోఆర్డినేషన్ కూడా వుండాలి. ఆ మూడు డిపార్టుమెంట్ల కోఆర్డినేషన్‌తో, ఎందుకంటే మన రాష్ట్రంలో ఉపాధి హామీ ఇటువంటి ఎన్నో పథకాలున్నాయి. వాళ్లని ఆ పథకాల్లోకి తీసుకువచ్చి కూడా, వాళ్లు ఈ విధంగా బెగ్గర్స్ కావడానికి అనేక కారణాలుంటాయి. కౌన్సిలింగ్ కూడా చాలా అవసరం సార్. కావాలని కూడా వాళ్లు చిన్నపిల్లలను, నెలల పిల్లలను తీసుకువచ్చి అమ్మడమనేది ఒక అలవాటుగా మారింది కాబట్టి, దీనికి పోలీసు ట్రాఫికింగ్ డిపార్టుమెంటు గాని, ఉమన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ గాని, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఇవన్నీ వుండి మినిస్టర్ గారు చెప్పినట్టుగా ఎన్‌జీఓలకు అప్పజెబితే ఈ సమస్యకు పరిష్కారముంటుంది. మానవతా కోణంతో చూడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: Minister Garu.. Please sit down. Jayasudha Garu..

శ్రీమతి జయసుధా కపూర్(సికింద్రాబాద్) : సేమ్ క్వశ్చన్ అధ్యక్షా. కాకపోతే శైలజానాథ్ గారు.. ఒక చిన్న అంశం వదిలేసారు. ఇప్పుడు ఈ బెగ్గర్స్ సిగ్నల్స్ దగ్గర చాలాచోట్ల ఎస్పెషల్లీ జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ ఇక్కడంతా చూస్తున్నప్పుడు, దాదాపుగా ఒక 4, 5 సంవత్సరాలుగా నేను వాళ్ల మీద ఒక షార్ట్ ఫిల్మ్ చేయాలనుకుని కొంచెం స్టడీ చేసాను. అయితే కొంతవరకు నాకు తెలిసిందేమంటే ఈ బెగ్గర్స్‌లో చాలా మంది హ్యాండికాప్డ్‌లాగా వున్నారు గాని, వాళ్లు నిజంగా హ్యాండీకాప్డ్ కాదు. కాబట్టి, అలాంటి చోట్ల యాక్చ్యువల్‌గా ట్రాఫిక్ పోలీసులు వీళ్లని అలౌవ్ చేయకూడదు. కానీ, వీళ్లకీ, వాళ్లకీ.. డెయిలీ వీళ్లు సంపాదించే డబ్బులో కొంత ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్నారనేది కూడా అక్కడ చెబుతూ వున్నారు. ఇది ఎంతవరకు నిజం? దీని మీద చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : స్పీకర్ సార్, యాక్టులోనే ప్రొవిజన్ వుంది. వీళ్లను ఐడెంటిఫై చేయడానికి, not below the rank of sub-inspector… యాక్టులోనే ప్రొవిజన్ వుంది. వాళ్లను ఐడెంటిఫై చేసి ఈ బెగ్గర్ హోమ్స్‌కు చేర్చడానికి. శైలజానాథ్ గారు చెప్పినట్లు this amount is not allocated only to the child but also to the mother. ఛైల్డ్‌తోబాటు వారి మదర్‌కు కూడా ప్రొవిజన్ వుంది. బెగ్గర్స్ అందరికీ కూడా ప్రొవిజన్ వుంది. రు. 14 కోట్ల 47 లక్షలతో కూడా కేవలం చిన్నపిల్లలకు మాత్రమే కాదు, మదర్‌కు కూడా ప్రొవిజన్ వుంది. తప్పకుండా వారిని కూడా ఆ హోంలో చేర్చి వారి సంరక్షణ కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. కొంచెం ఎఫెక్టివ్‌గా దీని మీద కొంచెం ప్రత్యేకమైన దృష్టి పెట్టాం. రెండు, మూడు నెలలోనే ఒక మంచి ఎన్‌జీఓలను వెతికి, వారికి ఈ డ్యూటీ అంతా కూడా ఎంట్రస్ట్ చేస్తాము. తప్పకుండా, ఇదంతా ఎఫెక్టివ్‌గా చేయాలన్న ఆలోచన వుంది.

Mr. SPEAKER: I am to make some announcements to the House.

## ప్రకటనలు

## 1. నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలను సభ ముందు ఉంచుటను గురించి

I am to announce to the House that as per the proviso of Rule-41and also Sub-Rule 7 of Rule-51 of the Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, answers to 87 Starred Questions, 24 Unstarred Questions and 41 Short Notice Questions for which answers have been received and are not entered in the list, till 01-09-2009 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

## 2. నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు మరియు రూల్ 74, 344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి

I am to announce to the House that the respective Starred, Unstarred Questions and notices received under Rule-74 and Rule-344, which were admitted and for which answers were not yet received, the Ministers concerned are directed to furnish the replies directly to the Members

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO OPPOSITION PARTIES)

## సభా కార్యక్రమము

MR. SPEAKER : No, No.. It is already 10 AM. We cannot continue like this. ఇప్పుడు మీరే ఫిక్స్ చేస్తారు, మీరే దాన్ని వ్యతిరేకిస్తారు, సభ ఎట్లా జరుపుకునేది? Please sit down.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగిస్తుండగా, అధికార పక్ష సభ్యులు కొందరు తమ స్థానాల వద్ద నిలబడి కూర్చోండి అని అనసాగారు)

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట): సార్, ఏసిడిపి గురించి స్పెషల్ మెన్షన్ సార్..

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : సార్, ఏసీడీపీ గురించి చెప్పమనండి సార్.

MR. SPEAKER: What is that you want? ACDP గురించి మీరు తరువాత మాట్లాడండి.

(అంతరాయం కొనసాగింపు)

(INTERRUPTONS CONTINUED)

See, ఇప్పుడు మనమే అజెండా మారుస్తాము, మనమే దాన్ని వ్యతిరేకిస్తాము. ఈ విధంగా చేస్తే ఎట్లా? It is not proper. Please sit down.. Please take your seats…

(INTERRUPTONS CONTINUED)

(తె.దే.పా. గౌ. సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరుతూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

Please take your seats.. Mandava Venkateswara Rao Garu.. ఆయన ఫస్ట్ అడిగారండీ. (శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు గారిని ఉద్దేశించి)

శ్రీ మండవ వెంకటేశ్వరరావు (నిజామాబాద్-రూరల్): అధ్యక్షా, క్వశ్చన్ కూడా ఇందులో వుండింది. మేమంతా ఆశతో వున్నాం. అలాగే, ఈ వంద రోజులు కూడా చూసి, తరువాత కూడా కార్యక్రమాలకు వెళుతూ వుంటే ఎమ్మెల్యేలు అందరికీ కూడా ఈ విధమైన ఇబ్బంది వస్తూవుంది. కనీసం బోరుగాని, చిన్న చిన్న పనులు గాని చేయాలంటే ఇబ్బంది వస్తూవుంది. ఒక సాంప్రదాయంగా కాన్స్టిట్యూయెన్సీ డెవలప్మెంట్ ఫండ్స్ అని పెడుతున్నారు. కనుక, రోశయ్యగారిని, అలాగే ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని అందరి తరపున కోరుతున్నాం సార్.. ఖచ్చితంగా కూడా కోటి రూపాయలిచ్చి, కనీసం ధరలు పెరిగిన పరిస్థితులలో ఆ ఒక్క కోటి రూపాయలు కూడా ఏవిధంగానూ చాలవు. అలాగే..

MR. SPEAKER: No, that question has been postponed. The Member who has put the question has withdrawn it. He has every right to do so under the rules.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : సార్, అందుకనే అందరి తరపున అడుగుతున్నాను. రోశయ్య గారిని ఖచ్చితంగా అడుగుతున్నాను. ఏమీ చెయ్యలేని పరిస్థితుల్లో వున్నాము. రోశయ్య గారూ, ప్రభుత్వం స్పందించాలి. లక్షల కోట్లలో మేము అడిగేది ఒక్క కోటి రూపాయలు. ఏమీ చెయ్యలేని పరిస్థితిలో వున్నాము. (మైకు లేకుండా)

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమ స్థానాల వద్ద నిలబడ్డారు)

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, రోశయ్యగారు రెడీగా వున్నారు.

MR. SPEAKER: If the interruptions would continue like this, I am going to adjourn the House.

(Interruptions Continued)

I would adjourn the House for ten minutes.

(The House then adjourned for ten minutes at 9-56 PM)

(The House re-assembled at 10.24AM with the Hon.ble Deputy Speakerin the Chair)

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంత ముఖ్యమైన సబ్జెక్టును గురించి ఇంతకు ముందే అంటే గడచిన ముప్పై రోజులలో మాట్లాడితే బాగుండేది. ఇది సభ్యుల ఆవేదన, వారి నియోజక వర్గానికి సంబంధించిన అంశం. శాసనసభ సమావేశాలు మొదలు పెట్టి ఈరోజుకు ఇరవై ఎనిమిదవ రోజు. ఈ రోజు మీరు ఆవేదన తెలిపితే ఎట్లా? ముందే మీరు దాని గురించి ప్రతిపాదించి వుంటే ప్రభుత్వం తరఫు నుంచి ఏదైనా స్పందించే అవకాశం ఉండేది. ఆఖరు రోజున మనం దీని గురించి మాట్లాడాల్సిన దుస్థితిని తెచ్చుకున్నాం. So-many important subjects were not discussed. 28, 29 days are over. ముందే మీరు దాని గురించి స్పందించి వుంటే, ముందే ఈ అంశాన్ని లేవనెత్తి వుంటే తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి స్పందించేవారు.

డా. కె. రోశయ్య:- అధ్యక్షా, పార్టీలతో నిమిత్తం లేకుండా అందరు కూడా కోరుతున్న అంశం ఒకటేనని వారు నాతో మాట్లాడినప్పుడు నాకు అర్థమయింది. నేను వారికి మనవి చేసేదేమిటంటే ఈరోజున అక్రమంగా నిర్మాణం చేస్తున్న ప్రాజెక్టుల నిలుపుదల మీద చాలా ప్రధానమైన అంశాన్ని చర్చిద్దామని అది కూడా ఉదయం 9.30కు మొదలు పెట్టి 10.30 వరకు ముగించి తర్వాత అప్రాప్రియేషన్ బిల్స్‌కు వెడదామనుకున్నాం. కేవలం మనం ప్రజలకు సేవ చేయడమే తప్ప ఇందులో ఇచ్చే డబ్బు ఒక్క రూపాయి కూడా జేబులోకి వచ్చేది ఉండదు. కాని ప్రజలు ఏమనుకుంటారనేది కూడా ఆలోచించండి. అన్ని పార్టీల వారు చెప్పింది నేను అర్థం చేసుకున్నాను. మాకు కొంత వెసులుబాటు ఇవ్వండి. ఇవ్వాళ ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా సూటిగా నేను కమిట్‌మెంటు ఇవ్వగలిగిన పరిస్థితులలో లేను. కౌన్సిల్‌లో కూడా సభ్యులు దీని గురించి అడుగుతున్నారు. ప్రభుత్వానికి సాధ్యమైనప్పుడు మీ అందరి ఆలోచనలకు తగినటువంటి రీతిలో స్పందించాలనే ఉంటుంది కాని మీరు చెప్పిన మాటలు వినకుండా ఉండేవాళ్లం కాదు. మీరు చెప్పిన మాటలు ముఖ్యమంత్రిగారు మరియు మేం కూడా వింటున్నాం. పరిస్థితుల గురించి మొన్న బడ్జెట్ ప్రజెంటేషన్ అప్పుడు చెప్పాను, మధ్యలో కూడా చెప్పాను. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సూటిగా ఈ కోర్కెను అంగీకరించలేము. కాని నాకు కూడా ఆలోచన ఉంది. పరిస్థితులు కొంచెం మెరుగైన తర్వాత చూసుకుందాం. నా రిక్వెస్టు ఏమిటంటే కనీసం ఇప్పుడైనా అంటే ఇప్పుడు 10.30 A.M అయింది సూటిగా ఆ డిస్కషన్ మొదలు పెట్టండి. దయచేసి ఒక గంటలో ముగించండి. నేను మరీ మరీ చెప్పేదేమిటంటే 1.30 P.M లోపల అప్రాప్రియేషన్ బిల్స్ కావాలి.

(టి.డి.పి సభ్యులు అప్పటిలోగా రోశయ్య గారు మనసు మార్చుకుంటారేమో అని అన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మనసులు మారాలి, మనుషులు కూడా మారాలి. మనందరం సభ సజావుగా జరగాలని కోరుకోవాలి.

డా. కె. రోశయ్య:- అంత తేలికగా సరేనని, తర్వాత లేదంటే బాగుండదు కదా.

(ఈ దశలో శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు లేచి ఒక నిమిషం మాట్లాడటానికి అవకాశమివ్వమని కోరసాగారు )

MR.DY.SPEAKER:- No, no, we leave it at that. Please Co-operate. ఈ సబ్జెక్టు ప్రధానమైన సబ్జెక్టు కనుక దీని గురించి చర్చించుకుందామని ప్రతిపక్ష సభ్యులు రిక్వెస్ట్ చేశారు. ఒక గంట సమయం దానికి కేటాయించుకున్నాం . ముద్దుకృష్ణమ నాయుడు గారు మీ ఒక్కరికి ఒక్క నిమిషం ఇవ్వాలంటే మీరొక్కరే కాదు మాట్లాడటానికి. No, I can't allow. I will tell you the reason why I cannot allow. Once I allow you I will have to give opportunity to everybody. It concerns the whole House but not to one Member alone. Please sit down. Minister has replied. మీరు వ్యక్తపరచిన సమస్య గురించి మినిస్టర్ గారు చెప్పాల్సిన విధానంలో చెప్పారు. We will leave it at that. దయచేసి మీరందరూ సహకరించండి.

## లఘుచర్చ

## మన రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం గురించి

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు(ఖమ్మం): - అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రానికి అత్యుత ప్రాధాన్యత కల్గిన విషయం గత అరవై సంవత్సరాలలో అన్నపూర్ణగా బాసిల్లినటువంటి ఆంధ్ర రాష్ట్రం ఎగువ రాష్ట్రాల యొక్క దుశ్చర్యల వల్ల కావచ్చు లేదంటే వాళ్లకు ఉన్నటువంటి వెసులుబాటు కావచ్చు లేకపోతే వాళ్లకు ఉన్న అడ్వాంటేజెస్‌ను దృష్టిలో పెట్టుకొని దిగువన ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడానికి, భవిష్యత్తులో ఈ రాష్ట్రం మళ్లీ ఆకలి రాజ్యంగా మార్చడానికి ఎగువన ఉన్న రాష్ట్రాలు ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటక నిర్మితం చేస్తున్న అక్రమ ప్రాజెక్టుల మీద, గతంలో మూడు రాష్ట్రాల మధ్యన కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి బచావత్ ట్రిబ్యునల్ గాని గోదావరి ట్రిబ్యునల్స్ యొక్క తీర్పులకు భిన్నంగా మూడు రాష్ట్రాలకు కేటాయించిన నీటిని మించి వాడుకునే దుశ్చర్యలకు పాల్పడుతోంది.

ఉ. 10.30

ఆకలిరాజ్యంగా మార్చడానికి ఎగువన వున్నటువంటి రాష్ట్రాలు ముఖ్యంగా మహారాష్ట్ర మరియు కర్ణా టక రాష్ట్రాలు నిర్మితం చేస్తున్నటువంటి అక్రమ ప్రాజెక్టుల మీద గతంలో మూడు రాష్ట్రాల మధ్యన కుదిరినటు వంటి ఒప్పందాలను ఉల్లంఘించి, బచావత్ ట్రిబ్యునల్, గోదావరి ట్రిబ్యునల్స్ యొక్క తీర్పులకు భిన్నంగా, ఈ మూడు రాష్ట్రాలకు కేటాయించినటువంటి నీటిని మించి వాడుకునేటటువంటి దుశ్చర్యలకు పాల్పడుతుంది. ఈనాడు మన రాష్ట్రంలో వున్నటువంటి అన్ని రాజకీయపార్టీలు, ముఖ్యంగా మనల్ని ఈ శాసన సభకు, అధికా రానికి పంపించినటువంటి ఆంధ్ర ప్రజల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, అందరం ఏకత్రాటిగా ఒకే మాట మీద నిలబడి ఈ విషయాన్ని పరిశీలించుకోలేకపోతే, ఈ విషయాన్ని పరిష్కారం చేసుకోలేకపోతే, జాతి మనల్ని క్షమించదు అని చెప్పి మీకు నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాబట్టి కృష్ణా, గోదావరి జలాల్ని

ముఖ్యంగా ఈ యొక్క రెండు నదుల ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో వున్నటువంటి లక్షలాది ఎకరాలకు పూర్వీకులు కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం చేశారు. మనం కూడా చాలా ప్రాజెక్టులకు రూపకల్పన చేశాం. అవి ఈనాడు పూర్తి చేసుకునేందుకు మనం ప్రయత్నాలు చేస్తున్నాం. కానీ, పైన జరుగుతున్నటువంటి సంఘటనల్ని చూస్తే, ఆ రెండు రాష్ట్రాల యొక్క విన్యాసాలు చూస్తే, ఇవన్నీ కూడా మాన్యుమెంట్స్‌గా మిగిలిపోయే పరిస్థితి తప్ప ఆంధ్ర ప్రజలకు ఏ మాత్రం కూడా, ఇప్పుడు నిర్మితమయినటువంటి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులతోపాటు, ఆఖరికి కృష్ణా, గోదావరి, డెల్టాలు శాశ్వితంగా, ఆంధ్రను అన్నపూర్ణగా మార్చినటువంటి ఆ డెల్టాల పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా మారుతుంది. అందుకని, పూజ్యులు, ఎన్.టి.రామారావు గారు అధికారంలోకి వచ్చినప్పుడు తరువాత మాకు కూడా రెండు, మూడు సార్లు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అవకాశం వచ్చింది. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ అరవై రెండు సంవత్సరాల్లో ఎక్కువ భాగం కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని పరిపాలించినా, మూడు సార్లు తెలుగు దేశం పార్టీకి రాష్ట్రాన్ని పరిపాలించే అవకాశం వచ్చింది. అధికారంలోకి వచ్చినటువంటి మొట్టమొదట్లోనే కృష్ణా నది మీద అప్పటికే మనం కేటాయించినటువంటి 800 టి.ఎం.సి.ల నీటిని వాడుకోవడానికి ప్రాజెక్టులను పూర్తిచేసుకున్నాం. కానీ, మిగులు జలాల మీద మనకు హక్కు వుంది. నీటిని వాడుకొనే అవకాశం వుంది. 2000వ సంవత్సరంలోపల ఈ ప్రాజెక్టులను పూర్తిచేసుకోవడం, కరువుపీడిత ప్రాంతాలైనటువంటి రాయలసీమ, మెట్ట ప్రాంతాలకు అవకాశం కల్పించాలనే సదుద్దేశంతోటే,ఆనాడు మిగులు జలాలతోటి ప్రతిపాధించినటువంటి తెలుగు గంగ గానీ, అదేవిధంగా వెలిగొండ గానీ, హంద్రీ-నీవా గానీ, గాలేరు-నగరి గానీ, ఎస్.ఆర్.బి.సి. గానీ, ఎస్.ఎల్.బి.సి.ని మేము రూపకల్పన చేశాం. ఎస్.ఎల్.బి.సి.ని, ఎస్.ఆర్.బి.సి.ని పూర్తి చేసుకోగల్గినాం. ఒకటి ఏదైతే పర్మిషన్లు వచ్చినాయో, ఆనాడు చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్న కేంద్రంలో ముఖ్యంగా కరువు ప్రాంతాలైనటువంటి తెలంగాణ, రాయలసీమకు సంబంధించిన ప్రాజెక్టులైన ఇక్కడ వరద కాలువగానీ, శ్రీరాంసాగర్ సెకెండ్ స్టేజ్‌గానీ, పులిచింతల గానీ అదే విధంగా బీమ గానీ, ఇటువంటి కృష్ణా డెల్టా మాడ్రనైజేషన్ పథకాలకు ఆనాడు 1997-98వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పర్మిషన్లు తీసుకువచ్చాం. పర్మిషన్లు తీసుకుని వచ్చిన తరువాత కృష్ణా డెల్టా మాడ్రనైజేషన్‌తోటి, నాగార్జునసాగర్ మాడ్రనైజేషన్‌తోటి ఈ యొక్క మిగిలినటువంటి నీటిని ఎస్.ఎల్.బి.సి.కి, ఎస్.ఆర్.బి.సి.కి కేటాయించమని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాం. ఎస్.ఆర్.బి.సి.కి పర్మిషన్ వచ్చింది. దాని వల్ల రెండు లక్షల చిల్లర ఎకరాలకు నీరు అందే విధంగా రాయలసీమలో ఆ ప్రాజెక్టును పూర్తిచేసుకోగలిగాం. పూజ్యులు, ఎన్.టి.రామారావు గారు ఏదైతే మంచినీటికి కేటాయించినటువంటి తెలుగు గంగ ప్రాజెక్టును మద్రాస్ రాష్ట్రానికి పైపుల ద్వారా 15 టి.ఎం.సి.ల నీటిని పంపించడానికి మన రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పుకుంటే, కాదు రాయలసీమ ద్వారా పోతున్నటువంటి ఈ పైపులైన్ ద్వారా కాదు, ఓపెన్ కెనాల్ ద్వారా నీటిని తీసుకెళ్లి ఈ యొక్క రాయలసీమ ప్రాంతానికి సాగునీరు ఇవ్వాలని చెప్పి ఆనాడు ప్రతిపాధించాం.దానికి కూడా కృష్ణా మాడ్రనైజేషన్‌ను చూపించి, 28 టి.ఎం.సి.ల నీటిని కేంద్ర ప్రభుత్వం ద్వారా, సి.డబ్ల్యూ.సి.ద్వారా పర్మిషన్‌ను తీసుకువచ్చాం. ఆ రకంగా రాయలసీమలో వున్నటువంటి తెలుగుగంగ, ఎస్.ఆర్.బి.సి.ల నిర్మాణం పూర్తిచేసుకుంటూనే, తెలంగాణ ప్రాంతమైనటువంటి ఎస్.ఎల్.బి.సి.ని, నాగార్జునసాగర్ నుంచి తక్షణమే నీరు వచ్చే అవకాశం వుంది, తరువాత టన్నెల్ ద్వారా ఎస్.ఎల్.బి.సి.ని పూర్తిచేసుకోవచ్చు అని చెప్పి టన్నెల్ పర్మిషన్స్‌కు ప్రయత్నం చేస్తూనే, పెద్ద ఎత్తిపోతల పథకమైనటువంటి, ఆసియాలో అత్యంత ఎత్తైనటువంటి ఎత్తిపోతల పథకం ''ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం'' నిర్మాణాన్ని పూర్తిచేశాం. ఆ ప్రాజెక్టు పూర్తయిన తరువాత, గోదావరి జలాలను కూడా వాడుకోవాలని సంకల్పించాం. గతంలో ఇచ్చంపల్లి, పోలవరం వరకే పరిమితమై సముద్రజలాల్లో కలుస్తున్నటువంటి వేలాది టి.ఎం.సి.ల నీటిని ఈ రాష్ట్రం వాడుకోలేకపోయింది. కాబట్టి, నైసర్గికంగా గోదావరి నది క్రింది ప్రాంతంలో వుండడం మూలాన, ఏ రిజర్వాయర్ కట్టినా గ్రావిటితోటి తెలంగాణ ప్రాంతానికి గానీ, ఆంధ్ర

రాష్ట్రానికి  గానీ నీరు వచ్చే అవకాశం లేదు, ఇచ్చంపల్లి అంతర్‌రాష్ట్ర వివాదాలతోటి వుంది కాబట్టి తప్పనిసరిగా ఎత్తిపోతల పథకాలే రాష్ట్రానికి శరణ్యమని చెప్పి, ఎస్.ఎల్.బి.సి.ని పూర్తిచేసినటువంటి ఆ యొక్క సంకల్పంతోటి తెలంగాణ జిల్లాల్లో గుత్పా, అలీ సాగర్ గానీ, ఈనాడు దేవాదుల గానీ,అదేవిధంగా  దుమ్ముగూడెం గానీ, తాటి పూడి పుష్కర ఎత్తిపోతల పథకాలకు ఆనాటి ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో రూపకల్పన చేసి, పనులు మొదలుపెట్టామని చెప్పి మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేగాకుండా కృష్ణా నది మీద మిగులు జలాలతోటి హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలిగొండ ప్రాజెక్టులకు  కూడా రూపకల్పన చేశాం. ఎందుకంటే 2000వ సంవత్సరంలో క్రొత్త ట్రిబ్యునల్ వస్తుంది. ఆ ట్రిబ్యునల్ వచ్చేలోపు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా ఈ ప్రాజెక్టులను చూపించి, వాటి ద్వారా మళ్లీ రేపు రాబోయే మిగులు జలాల వాటాలో గానీ, లేకపోతే నడుస్తున్నటు వంటి ప్రాజెక్టులకు  నీటిని కేటాయించేదాంట్లో ట్రిబ్యునల్ ముందు మనం వాదించవచ్చు. రాయలసీమకు న్యాయం చేయవచ్చనే ఉద్దేశంతోటి  హెచ్.ఎన్.ఎస్.ఎస్.ను, జి.ఎన్.ఎస్.ఎస్.ను, వెలిగొండను రూపకల్పన చేశాం. ఆ రకంగా కృష్ణా గోదావరి జలాల్లో వున్నటువంటి జలాల్నే వాడుకోవడమే గాకుండా మిగులు జలాలను వాడుకో వడానికి కూడా ఆనాటి ప్రభుత్వం నిష్కల్మషంగా పనిచేసింది. ఆనాడు కూడా కర్ణాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డ్యామ్ ద్వారా జల చౌర్యానికి  పాల్పడింది. ఆనాడు రాజకీయంగా మాకు ఇబ్బందులున్నా, మేము సపోర్ట్ చేసే ప్రభుత్వం కేంద్రంలో వున్నా, ప్రధాన మంత్రి పదవి పోవడానికి గానీ, కేంద్ర ప్రభుత్వం కూలిపోయినా సరే, ఆంధ్ర ప్రజల యొక్క అవసరాలు తీర్చాలి, మనల్ని ఆదరించినటువంటి ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయకూ డదు,  రాజకీయ కారణాలతోటి ఈ ప్రాజెక్టును  కనుక మనం ఆమోదిస్తే, మన కాలంలో చరిత్రహీనులమైపోతా మనే ఉద్దేశంతోటే ఆనాడు కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేయినా సరే ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణాన్ని ఆపడానికి ప్రయ త్నం చేశామని చెప్పి కూడా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నుండి  చప్పట్లు)

ఆనాడు కర్ణాటక ప్రభుత్వం ఆల్‌మట్టి ప్రాజెక్టును 524 మీటర్ల ఎత్తులో నిర్మించడానికి శాంక్షన్ తీసుకు న్నది. ప్లానింగ్ కమీషన్‌లో, అప్పుడు కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వుంది, ఎవరు ఆనాడు ప్రధాన మంత్రి అని నేను చెప్పదలచుకోలేదు. అయినా సరే అటువంటి పర్మిషన్లు ఇచ్చినదాన్ని కూడా రాజకీయ కోణంలో ప్రయత్నం చేశాం.  న్యాయపరంగా ప్రయత్నం చేశాం. ముగ్గురు ముఖ్యమంత్రులను  కమిటీలో వేయించి, ఆ యొక్క ముగ్గురు ముఖ్యమంత్రుల తీర్పును ఆనాటి ప్రధాన మంత్రిగారు ఒప్పుకునేదానికి మేము ఒత్తిడి తీసుకువచ్చాం. అప్పుడు కూడా 524 మీటర్ల ఎత్తున గేట్ల నిర్మాణం చేస్తే, ఆల్‌మట్టి డ్యామ్‌లో సుమారు 270 టి.ఎం.సి.ల నీరు నిల్వ వుండే అవకాశం వుంది. ఎప్పుడు వాళ్లు 160 టి.ఎం.సి.ల నీటిని వాడు కునే అవకాశం వుంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఆల్‌మట్టిని మేము  నిరోధించాలనేటటువంటి సంకల్పంతోటి, రాజ కీయ పోరాటం చేస్తూనే, ముఖ్యమంత్రుల ద్వారా ప్రధాన మంత్రి మీద ఒత్తిడి తీసుకువస్తూనే, న్యాయస్థానం ద్వారా కూడా ఆల్‌మట్టి మీద పెద్దయెత్తున మేము తిరుగుబాటు చేశాం. దానివల్ల ఆనాడు అధికారంలో వున్న టువంటి కేంద్ర ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా, కేంద్ర ప్రభుత్వం అధికారం నుంచి పడిపో యినా ఆల్‌మట్టి డ్యామ్‌ను 519.00 మీటర్ల ఎత్తుకు నిరోధించాం. దానివల్ల కేవలం ఆ డ్యామ్ నీటి నిల్వను 126 టి.ఎం.సి.లకే పరిమితం  చేశాం. 120 టి.ఎం.సి.ల నీటిని నిల్వచేసుకునేందుకు డ్యామ్ నిర్మాణాన్ని చేపట్టేందుకు వాళ్లకు హక్కు వుంది.  కేవలం పాయింట్ ఆరు టి.ఎం.సి.ల నీటికే పరిమితం చేసి, న్యాయ స్థానం యొక్క ఒప్పందం ప్రకారం 24 మీటర్లు  పెట్టాల్సినటువంటి ఆల్‌మట్టి గేట్లను 519 మీటర్లకు నిరోధించి, ఆనాడు కృష్ణా జలాలను రక్షించుకున్నామని చెప్పి కూడా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రకంగా ఆల్‌మట్టిని నిరోధించగ ల్గింది. రాజకీయ కారణాల ద్వారా రాజకీయ పోరాటం చేస్తూనే, కేంద్రంలో వున్నటువంటి అధికారాన్ని కూడా

త్యజించి ఆనాడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కృష్ణా నది జలాలను కూడా కాపాడుకున్నాం.

అదేవిధంగా గోదావరి నది విషయానికొస్తే, మనం నిర్మాణం చేసుకోవాల్సినటువంటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు రెండు కూడా అంతర్‌రాష్ట్రంలో వున్నటువంటి ఇబ్బందులు వున్నాయి. కాబట్టి ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్మాణం చేసుకోవాలని, ఇందాక నేను చెప్పినటువంటి అన్ని ఎత్తిపోతల పథకాలకు రూపకల్పన చేసి కొన్నింటిని మొదలుపెట్టించుకోగలిగాం. ఈ రకంగా గోదావరి నది జలాలను వాడుకోవడానికి మనం ప్రయత్నం చేస్తుంటే, ఈనాడు రెండు రాష్ట్రాలు కూడా, ఇటు కృష్ణానది మీద అటు గోదావరినది మీద రెండు అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి వాళ్లు వాడుకోవాల్సినటువంటి నీళ్లు, వాళ్లకు హక్కు వున్నటువంటి నీళ్లు, ఆ రాష్ట్రాలకు కేటాయించబడినటువంటి నీళ్లను వాడుకోగా, ఇప్పుడు మన రాష్ట్ర వాటా నీళ్లను కూడా వాళ్లు వాడుకోవడానికి పూనుకున్నారు. దీన్ని మనమందరం ఏకకంఠంతోటి, ముక్తకంఠం తోటి నిరోధించుకోలేక పోతే, మనం నిజంగా చరిత్రహీనులమయ్యే అవకాశాలున్నాయి. అందుకనే ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని తెలుగు దేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ యొక్క అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం నిలుపుదల కాకపోతే, కృష్ణానది మీద జరుగుతున్నటువంటి ప్రాజెక్టుల నిర్మాణం మనకు తెలియంది కాదు, గోదావరి నది జలాల మీద తెలుగు దేశం పార్టీ గత ఐదు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నటువంటి బాబ్లీ ప్రాజెక్టుతో సహా పన్నెండు ప్రాజెక్టుల యొక్క తతంగం మనకు తెలియంది కాదు. ఆఖరుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయి.
ఉ.10.40

సుప్రీం కోర్టు, కేంద్ర ప్రభుత్వం, జల సంఘం, ప్రధాన మంత్రి ఆజ్ఞలను పట్టించుకోకపోవడం మూలానా ఈ నాడు 12 ప్రాజెక్టులు నిర్విరామంగా పూర్తి అయినాయి, నిర్విఘ్నంగా వాళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా వున్నారు. బాబ్లీ ప్రాజెక్టుని తెలుగుదేశం పార్టీ ఫోటోలు సుప్రీం కోర్టులో చూపిస్తే, ఆ ఫోటోలు చూసిన తరువాత జడ్జిగారు చెప్పారు. '' మీరు ఎట్టి పరిస్థితులో గేట్లు పూర్తి చేసుకోవద్దు, తీర్పు వచ్చేవరకు గేట్ల నిర్మాణం ఆపండని చెప్పి '' స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినా కూడా మొండిగా మహారాష్ట్ర ప్రభుత్వం గేట్ల నిర్మాణం కూడా పూర్తి చేసింది. ఈ నాటికి బాబ్లీ ప్రాజెక్టుకి ఎగువన వున్న అన్ని ప్రాజెక్టులు జలాలతోటి కళ,కళ లాడుతుంటే మనకు వరప్రసాదమైనటువంటి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు వెలవెలా పోతున్నది. త్రాగడానికి కూడా మంచినీరు లేకుండా కరీంనగర్, వరంగల్ జిల్లాలో ఒకళ్లని ఒకళ్లు కత్తులతో పొడ్చుకొనే రోజులు దాపురించాయి. ఈ రకమైన దుర్భరమైన పరిస్థితి. ఈ నాడు ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు పడుతున్నప్పుడే ఈ పరిస్థితి వుంటే, వర్షపాతం తక్కువ వున్నప్పుడు మన పరిస్థితి ఏమిటో, మన భవిష్యత్తు ఏమిటో, మన రాష్ట్రం యొక్క స్థితి ఏమిటో మనందరం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అందుకనే ఈ ప్రాజెక్టులను అక్రమ నిర్మాణ స్థాయిలో ఆపగల్గాలి. ఈ నాడు కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోవుంది. ప్రక్కన ఉన్న మహారాష్ట్రలో కాంగ్రేస్ పార్టీ అధికారంలో వుంది. ఇక్కడ కూడా రెండవ సారి కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రజల అభీష్టంమేరకు వచ్చినటువంటి మనం, ప్రజలకు జరిగే అన్యాయాల్ని, అక్రమాల్ని, ఆపలేకపోతే గతంలో చెప్పినట్లు చరిత్ర హీనులు కావడం ఖచ్చితం అనే విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ యొక్క పోరాటంలో అక్రమ కట్టడాలను నిలిపే భాగంలో ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లిప్తంగా, నిస్తేజంగా, అలక్ష్యం వహించిన మాట గతంలో జరిగినటువంటి కార్యక్రమాలవల్ల మనం అర్థం చేసుకుంటున్నాము. సుప్రీం కోర్టులో సక్రమంగా వాదించలేకపోయారు, ట్రిబునల్ ముందు మన వాదనలు సక్రమంగా వినిపించలేకపోయాము. దానివల్ల రాష్ట్ర లొసుగులను అడ్డం పెట్టుకొని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులు పూర్తి

చేసుకొనే స్థితికి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి స్థిరమైనటువంటి ఆలోచనలతోటి ప్రాజెక్టుల నిలుపుదలకు పూనుకోకపోతే ఆంధ్రప్రదేశ్ ఎడారి కావడం, అన్నపూర్ణంగా బాసిల్లినటువంటి రాష్ట్రం ఆకలిచావులకు గురిఅవడం తప్పదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందుకని ఈ ప్రాజెక్టుల నిలుపదలలో నిర్లక్ష్యం వహించిన రాష్ట్ర ప్రభుత్వం, ఎదురు దాడికో లేకపోతే ఒక్కళ్లను ఒకళ్లు విమర్శించుకోవడానికో ఈ సభను వాడుకోకుండా ఈయొక్క అంశాన్ని ప్రస్తావించుకోకుండా ఎవరంవున్నా తెలుగు ప్రజలయొక్క ఆశీర్వాదంతో వచ్చినటువంటి మనం, వాళ్లయొక్క అభిమానంతో వచ్చినటువంటి మనం, వాళ్ల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన మనం, వాటిని అందరం ఏకమాట మీద ఈ ప్రాజెక్టులు నిలుపదల చేయాల్సిన అవసరం వుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణం యొక్క నిలుపుదల్లో నిర్లక్ష్యం, నిద్రమత్తు వీడమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మిగతా విషయాల్లో ఏ రకమైన శ్రద్ధ చూపుతున్నారో అదే విధంగా వీటిపైన శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. కొన్ని విషయల్లో ముఖ్యంగా, బ్రాహ్మణీ స్టీల్సు కోసం డబ్బులు ఇప్పించమని చెప్పి మన ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రి గారిని అడిగారు, తప్పులేదు. అదే విధంగా వేరే ప్రాజెక్టుల కోసం వేరే రకమైన అభ్యర్ధనలు మనం చూస్తున్నాము. ఈ రాష్ట్రంలో వున్న 8.50 కోట్ల ప్రజల యొక్క జీవితానికి సంబంధించిన సమస్య . రెండు ప్రధానమైన నదులు ఎడారులుగా మారిపోతావుంటే, దీని మీద ప్రస్తావించ లేకపోతే దీని మీద స్పందన లేకపోతే ఏమి అనుకుంటారో మనందరం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఇల్లీగల్ ప్రాజెక్టుల మీద కూడా ప్రధానమైన వ్యక్తులకు పవర్ ప్రాజెక్టు వున్నాయి. ఆ ప్రాజెక్టుల మూలనే ఆ ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొని రాలేకపోతున్నారని కొంతమంది అనుకుంటున్నారు. ఇది చాలా విచారించ తగ్గ విషయం . ఒకవేళ అటువంటివి వుంటే అంతకంటే పాపం మరొకటి వుండదు. ఒకవేళ వాటి కోసంఆ ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొనిరాకపోతే అంతకంటే ఘోరం మరొకటి వుండదు. కాబట్టి సాక్షాత్తు ముఖ్యమంత్రిగారి బంధువులయొక్క పవర్ ప్రాజెక్టులు వున్నాయని మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు చెబుతూవుంటే దీనిని ఏ రకంగా అర్ధం చేసుకోవాలి. రాష్ట్ర ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అవి ఇల్లీగల్ ప్రాజెక్టులు అయితే వాటిని ఆపివేసే దానికి మన వంతు ప్రయత్నం , రాష్ట్ర ప్రజలను దృష్టిలో పెట్టుకొని చేయకపోతే, పవర్ ప్రాజెక్టులు అల్లుళ్ల కోసం లేకపోతే తోడి అల్లుళ్ల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడం సమంజసం కాదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ఈ యొక్క ప్రధానమైన సమస్య, రాష్ట్ర ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం ఇది, భవిష్యత్తులో దీనివల్ల వచ్చేటటువంటి పరిణామాలు ఈరాష్ట్రం ఎదుర్కొబోయే తీవ్ర సమస్యలకు ప్రధానమైన సమస్య. కాబట్టి అందరం ఏకకంఠంతో వీటిని నిరోధించడానికి వీటిని ఆపేదానికి ప్రయత్నం చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఇ. అనిల్ కుమార్(బాల్కొండ): అధ్యక్షా, ఇవాళ ఇల్లీగల్ ప్రాజెక్టుల నిర్మాణంలో సెంట్రల్ వాటర్ కమీషన్ పర్మిషన్ లేకుండా సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చినా, ఎవ్వరి మాట వినకుండా అన్నీ వాళ్లే చేసుకుంటూ,మహారాష్ట్ర, కర్నాటక, రాష్ట్రాలు మనకు వచ్చే వాటర్‌ని ఇల్లీగల్‌గా దోచుకుంటున్నారు. ఈ వాటర్ ట్రిబునల్ ఆ రోజు ఎందుకు వేసినట్టు? ఈ రోజు వాళ్లు ఉల్లంఘిస్తుంటే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నట్టు? నా నియోజకవర్గంలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు వుంది. శ్రీరామ్‌సాగర్ రిజర్వాయర్, అక్కడ గుత్పా, అలీసాగర్ లిఫ్టులు కట్టారు. వాటర్‌ని లిఫ్టు చేసి ఇరిగేట్ చేయాలన్నది ముఖ్యోద్దేశం . కాని వాటర్ లేకపోతే కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి లిఫ్టులు కట్టి ఏమి లాభం? ఇవాళ ఆ ప్రాజెక్టులు నిరుపయోగంగా వున్నాయి. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు గ్రావిటీ ద్వారా 18 లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ముఖ్యంగా నిజామాబాదు, వరంగల్, ఖమ్మం, అదిలాబాదులో కొంత భాగం, కరీంనగర్ జిల్లాలకు సాగునీరు, త్రాగు నీరు అందిస్తుంది. రేపు బాబ్లీ ప్రాజెక్టు అక్రమ కట్టడాలవల్ల ఇంకా వాళ్లు కడుతున్న 11 బ్యారేజిలు అని వాళ్లు చెబుతున్నారని కాని అవి ప్రాజె

క్టులని, ఆ కట్టడాలవల్ల రేపు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఎడారిగా మారి 18 లక్షల ఎకరాలకు నీరు అందే అవకాశం లేదు. ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్నాయి. కాబట్టి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు తెలంగాణాలో గ్రావిటిద్వారా వాటర్ వస్తున్నాయి. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కట్టేటప్పుడు మనకు 90 టిఎంసిలు వాటర్, అదే మహరాష్ట్రకు 6o టిఎంసిల వాటర్ వినియోగించుకోవాలని ఆ రోజు బచావత్ ట్రిబునల్ అవార్డు ద్వారా ఆ రోజు ముఖ్య మంత్రిగా వున్న వెంగళరావు గారు అలాగే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా చవాన్‌గార్ల మధ్య ఒప్పందం కుదిరింది.

ఉ.10.50

అధ్యక్షా, ఈ రిజర్వాయర్ మొత్తం 126 కిలో మీటర్లు spread అయింది. ఈ రోజు బాబ్లీ ప్రాజెక్ట్ కడుతున్నారు. కాని, ఆ బాబ్లీ ప్రాజెక్ట్ శ్రీరాం సాగర్ రిజర్వాయర్‌లో వుంది. ఆ శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ రిజర్వాయర్‌లో వుంది కాబట్టి, అదే వారు వయొలేట్ చేస్తున్నారు. ఈ బాబ్లీ ప్రాజెక్ట్ కట్టడం అది వయొలేషన్ క్రిందకు వస్తుంది. సెంట్రల్ వాటర్ కమిషన్ బచావత్ అవార్డు వయొలేషన్ క్రిందకు వస్తుంది. దాని గురించి ఇప్పటి వరకు మనం ఎంతవరకు పోరాటం చేశాం? ఈవాళ శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ 1975వ సంవత్సరంలో ఇవి Jeyuk Vadi and Sri Ram Sagar మధ్య 60 TMC of water can be used by the Maharashtra and whatever is the remaining that should be used by Andhra Pradesh. అయితే ఈ 60 TMC water they already constructed a project. Majjelgaon 12.4 TMC, Doodna 14 TMC, Manjra 11.2 TMC, Terna 11 TMC, Vishnupuri 11.4 TMC which is equal to 60 TMC of Water, already utilize చేసుకోగా మళ్లీ ఈవాళ ఈ బాబ్లీ ప్రాజెక్ట్ కట్టడం ఏమిటి? బాబ్లీ ప్రాజెక్ట్‌లో 2.74 TMC Water use చేసుకుంటున్నామని చెబుతున్నారు. It is not 2.74 TMC ఈ బాబ్లీ ప్రాజెక్ట్‌కి ఈ రోజు ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నదేమిటంటే 2.74 టి.ఎం.సి., వాటర్‌తో 22 వేల ఎకరాలు మరియు 15 గ్రామాలకు త్రాగు నీరు ఇస్తున్నారని అన్నారు. కాని, 2.74 టి.ఎం.సి., వాటర్ అని చెబుతున్నారు. కాని దీని వల్ల ఎంత నష్టం వుందంటే ఈవాళ ఈ బాబ్లీ ప్రాజెక్ట్ కట్టడం వల్ల ఈ శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ ఎత్తు వచ్చేసి 109.1 ఫీట్ అలాగే ఈ బాబ్లీ ప్రాజెక్ట్ ఎత్తు వచ్చేసి 107.25 ఫీట్ . Difference of heightలో almost 60-70 TMC of water store అయి వుంటుంది. అయితే ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నదేమిటంటే ఎస్.ఆర్.ఎస్.పి., ప్రాజెక్ట్ నిండినప్పుడు బాబ్లీ గేట్‌పై వత్తిడి పెరిగి automotic గా అవి అంత అవి తెరుచుకుంటాయి. అంటే 60 TMC of the Water is going back which is equal to 62.7 TMC లాస్ వుంటుంది. దీని గురించి మనం ఎప్పుడైనా ఆలోచించామా? అలాగే, వాళ్లు 11 అక్రమ బ్యారేజెస్ కడుతున్నారు. 11 barrages which is equal to 27 TMC. అవి పూర్తి అయితే టోటల్‌గా 100 TMC of water will be used illegally by Maharashtra state. మనం ఇప్పుడు మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవల్సిన అవసరం వుంది. రేపు ఈ శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ ఎడారిగా మారితే ఈ 6 జిల్లాల పరిస్థితి ఏమిటి? They are already following the Central Water Commission guidelines. ఏవైతే గైడ్ లైన్స్ వున్నాయో సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చిన తర్వాత కూడా they already violated it. కంటెమ్ట్ ఆఫ్ ది సుప్రీం కోర్ట్ అని చెప్పేసి మొన్ననే we filed a case against them. ఆ కేసు ఇక్కడి వరకు వచ్చిందంటే మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది? మన రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది, మహా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది. ఒక అన్నదమ్ముల వివాదాన్ని తల్లిదండ్రులు పరిష్కరించాలి. అంటే ఈ రోజు కేంద్రప్రభుత్వం they should intervene and resolve the problem what we are having. మన రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది. I would appreciate if the Central Government intervenes and resolves this problem. ఈవాళ మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమ బాబ్లీ ప్రాజెక్ట్‌ను ఆపుతే, తప్పకుండా శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్

క్రింద ఆయకట్టుకు లాభం జరుగుతుంది. కనుక మీరు ఇంటర్‌వీన్ అయి ఈవాళ ప్రధాన మంత్రి గారు, సోనియా గాంధీ గారు అందరు కూడా ఇన్‌వాల్వ్ అయి ఈ రెండు రాష్ట్రాల వివాదం ఏదైతే వుందో దానిని పరిష్కరించాలని మేము కోరుతున్నాం.

MR. DEPUTY SPEAKER: You need to conclude.

శ్రీ ఇ. అనిల్ కుమార్: అధ్యక్షా, కృష్ణ నదిపై కూడా అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు.

MR. DEPUTY SPEAKER: We have fixed some time limit. You have already exhausted your time. Now please conclude.

శ్రీ ఇ. అనిల్ కుమార్: అధ్యక్షా, కాబట్టి ఈవాళ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొని వచ్చి మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతారా లేక రేపు మహారాష్ట్రలో ఎలక్షన్స్ వున్నాయి కాబట్టి వారి ప్రయోజనాలను కాపాడుతారా అనేది మీరే తెల్చుకోవాలని ఈ సందర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ ఇ. రాజేందర్(హుజూరాబాద్): అధ్యక్షా, గత నెల రోజులుగా నిరీక్షిస్తున్నాం, మొన్న రోశయ్య గారు బడ్జెట్ ప్రవేశపెడుతూ ఒక గొప్ప మాట అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికమాంద్యం వచ్చినప్పటికి భారత దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వుండడానికి కారణం వ్యవసాయ రంగమే అని చెప్పారు. ఆ వ్యవసాయానికి, ఆ భూమికి ఆదుకునేటటువంటి కన్నతల్లికి నీళ్లే ప్రధానమైనది. భారత దేశంలో 35 జిల్లాలు అత్యంత క్షామ పీడిత జిల్లాలుగా గుర్తించబడితే దాంట్లో 9 జిల్లాలు తెలంగాణ ప్రాంతానికి చెందినవి. ఇది అత్యంత బాధకరమైనదని మీ ద్వారా ఈ సభకు తెలియజేసుకుంటున్నాను. మేము అడుగుతున్నాం ఈవాళ ప్రపంచ వ్యాప్తంగా జలాల మీద అనేకరకాలైన న్యాయ సూత్రాలు వున్నాయి. ఒక ఫరక్కా బ్యారేజీని రెండు దేశాలు పంచుకున్న చరిత్ర ఈ ప్రపంచంలో వుంటే ఈ రోజు భాక్రానంగల్ లాంటి ప్రాజెక్టులో రాష్ట్రాల మధ్య నీటి విభజన సవ్యంగా జరుగుతున్న ఈ సందర్భంలో ఈవాళ శాస్త్రబద్ధంగా 1969వ సంవత్సరంలో బచావత్ అవార్డ్ కాన్‌స్టిట్యూట్ అయి 1975-80 సంవత్సరం వరకు 10 రకాల ఒప్పందాలు చేసుకున్నటువంటి చరిత్ర కళ్లముందు కదులాడుతుంటే ఈవాళ ఆ చేసుకున్న ఒప్పందాలన్నియూ కూడా నిర్వీర్యమైపోయి తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారుతున్న ఈ సందర్భంలో ఖచ్చితంగా ఈ సభ దాని మీద దృష్టి పెట్టాల్సిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. 1963వ సంవత్సరంలో జవహర్‌లాల్ నెహ్రూ గారు భూమి పూజ చేసినటువంటి ఎస్.ఆర్.ఎస్.పి., ప్రాజెక్ట్. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ గారి ప్రకారంగా 14 లక్షల 40 వేల ఎకరాలకు నీరు ఇస్తామని మనం వ్రాసుకున్నాం. ప్రపంచంలో ఎక్కడ కూడా దాదాపు 46 సంవత్సరాల కాలం పాటు ఒక ప్రాజెక్ట్‌కు భూమి పూజ చేసి పూర్తి చేయకుండా, నీళ్లు రాకుండా వున్నటువంటి ఏకైక ప్రాజెక్ట్ ఎస్.ఆర్.ఎస్.పి., ప్రాజెక్ట్ మాత్రమే అనే విషయాన్ని మరిచిపోవద్దు. అనేక సందర్భాలలో మేము చెప్పాం, ఈ పనులను చూసి నత్తలు కూడా సిగ్గుపడుతున్నాయనే సందర్భాలు కూడా వున్నాయి. ఎందుకంటే మా గౌరవనీయులు పొన్నాల లక్ష్మయ్య గారు ఇక్కడ మంత్రిగా వున్నారు, నేను ఒకటే అడుగుతున్నాను ఈవాళ గుండెల మీద చేయివేసుకొని చెప్పండి ఒక నాడు ఎస్.ఆర్.ఎస్.పి., ప్రాజెక్ట్ 112 టి.ఎం.సి., వాటర్ కెపాసిటీ అని మనం వ్రాసుకున్నాం. ఈవాళ 90 టి.ఎం.సి., నీటి సామర్థ్యం అని వ్రాసుకున్నాం. కాని, ఈవాళ మీ ప్రకారంగా 87 టి.ఎం.సి., నీళ్లు కూడా అక్కడ స్టోర్ అయ్యే ఆస్కారం లేని మాట వాస్తవం కాదా అని నేను మనవి చేస్తున్నాను. ఈనాటికి కూడా మీరు చెబుతున్నట్లు ఖమ్మం జిల్లా సంగతి దేవుడెరుగు,నల్గొండ జిల్లా సంగతి దేవుడెరుగు ఈవాళ ఆ ఎస్.ఆర్.ఎస్.పి., ప్రాజెక్ట్ క్రింద సాగు అవుతున్న ఆదిలాబాద్, నిజామాబాద్, కరీం నగర్, వరంగల్ జిల్లాలలో

అయినా కడుపు నిండా పొలాలకు నీళ్లు పారిన చరిత్ర వుందా అని తమరి ద్వారా మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. మంత్రి గారికి బాగా తెలుసు ఈవాళ 284 కిలో మీటర్ల నుంచి 340 కిలో మీటర్ల వరకు దాదాపు 4 లక్షల 40 వేల ఎకరాలకు ఈనాటికి కూడా చుక్క నీరు లేని మాట వాస్తవం కాదా అని నేను మనవి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మొత్తం ఎస్.ఆర్.ఎస్.పి., కాలువ క్రింద 14 లక్షల 40 వేల ఎకరాలకు నీరు ఇచ్చి తీరుతానని నల్గొండ జిల్లాలో అర్భాటంగా కాలువలలో నీళ్లు వదలి పెట్టి ఈనాటి నుంచి నీళ్లు వస్తాయని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు నీళ్లు వదలి పెట్టిన తర్వాత మా ఖమ్మం జిల్లాకు కాని, మా నల్గొండ జిల్లాకు కాని ఒక చుక్క నీరైనా ఇచ్చారా అని నేను అడుగుతున్నాను. ఎంత దౌర్భాగ్యం అంటే, బాధకరమైనదంటే ఈవాళ దేనికైనా శాస్త్ర విజ్ఞానం వుంది. ఈవాళ ఎస్.ఆర్.ఎస్.పి., below L.M.D., క్రింద మా కాలువ కెపాసిటీ రికార్డుల ప్రకారంగా 7,000 క్యూసెక్కులు అని చెప్పారు. ఈవాళ 3,400 క్యూసెక్కుల నీళ్లు వదలి పెడుతే పట్టుమని నాలుగు సార్లు తెగిపోయిన చరిత్ర వుంది. ఈవాళ నేను మంత్రి గారిని ప్రశ్నించదలుచుకున్నాను నాగార్జున సాగర్ రైట్ కెనాల్ క్రింద మనం వదిలిపెడుతున్న నీళ్లు ఎన్ని? అక్కడ పారుతున్న భూమి ఎంత? ఈవాళ 11 వేల క్యూసెక్కుల నీళ్లు వదిలిపెడుతే దాదాపు 12 లక్షల ఎకరాలకు నీళ్లు పారుతున్నాయని మీరు చెబుతున్నారు కదా ! మరి 3,400 క్యూసెకుల నీళ్లు వదలి పెట్టేటటువంటి 3,400 క్యూసెక్కుల క్యారియింగ్ కెపాసిటి వుండేటటువంటి ఆ కాలువ 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఎట్లా ఇస్తారని మంత్రి గారు లెక్కలు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇంకా ఆ ప్రాజెక్టు సెకండ్ విడత నిర్మాణం పూర్తి అయినప్పటికీ ఆ కాలువలలో తుమ్మ చెట్లు మొలుస్తున్నటువంటి పరిస్థితి వుంది. ఆ కాలువలో నీళ్లు ఎన్నటికి వచ్చే ఆస్కారం లేదు. దాని మీద ఈవాళ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ క్రింద కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 2 లక్షల 20 వేల ఎకరాలకు నీరు తెస్తామని చెప్పారు. అంతేకాదు నిజాం సాగర్ ఆయకట్టు క్రింద నీళ్లు పారకపోతే ఆ భూములను స్థిరీకరించడం కోసం గుప్తా ఆలీసాగర్ ఎత్తిపోతల పథకాన్ని కూడా అదే ప్రాజెక్టు మీద పెట్టిన విషయాన్ని మరచిపోవద్దని మనవి చేస్తున్నాను.

ఉ.11.00

బాబ్లీతో సహా 12 ప్రాజెక్టుల గురించి మాత్రమే ఇప్పటివరకూ మాట్లాడటం జరిగింది. కాని, కొత్తగా తెలిసిన వార్త ఏమిటంటే, బ్రిడ్జ్ కం బ్యారేజ్‌లు మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్నవి 16 ప్రాజెక్టులయితే, వారి లెక్కల ప్రకారమే దానిలో వాడుకోదలచిన నీరు 14.05 టిఎమ్‌సిలు. కాని, ఇక్కడ గుర్తించవలసింది, గమనించవలసింది, సీరియస్‌గా తీసుకోవలసిన అంశం మరొకటి ఉంది. అధ్యక్షా, కృష్ణా, గోదావరి నదులు జీవనదులు. ఆ నదులలో 365 రోజులు కూడా నీరు ఉంటుంది. కాని, ఈ రోజు గైక్‌వాడ్ నుండి శ్రీరామ్‌సాగర్ డిస్టెన్స్ 600 కి.మీ. ఈ 600 కి.మీ లలో దాదాపుగా 40 నుంచి 50 కిలో మీటర్ల పరిధిలో, ఒక్కొక్క రోడ్ కం బ్యారేజ్ కడితే, ఈ బ్యారేజ్ కింద నీటి నిల్వ 50 కిలో మీటర్ల మేరకు పారి ఉంటుంది. అంటే, 365 రోజులూ ఈ ప్రాజెక్టు నీటితో ఉండే ఆస్కారం ఉంది. పడవటి నీరు అంటే, ఎప్పుడైతే వరదలు వస్తాయో అప్పుడే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వచ్చే ఆస్కారం ఉంది. పడవటి నీరు గోదావరి నదిలో పారే ఆస్కారం లేదు. ఎస్ఆర్ఎస్పికి చుక్క నీరు వచ్చే ఆస్కారం లేదు. నేను మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను. 87 టిఎమ్‌సిల నీరు 14 లక్షల 40 వేల ఎకరాలకు కాకుండా, 2 లక్షల 80 వేల ఎకరాలు కావచ్చు, దాదాపు 18 లక్షల ఎకరాలకు రెండు కాలాలలో పండే పంటలకు దాదాపు 200 టిఎమ్‌సిల కంటే ఎక్కువ నీళ్లు కావాలి. మరి ఇన్ని లక్షల ఎకరాలకు 90 టిఎమ్‌సిల నీటి కెపాసిటీతో ఏ విధంగా నీరు ఇస్తారో సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మహారాష్ట్ర లో మరొక దుర్మార్గం జరగబోతోంది. మహారాష్ట్రలో ప్రభుత్వ పరమైన లిఫ్టులు మాత్రమే కాకుండా, అక్కడి ప్రభుత్వం స్వయంగా మహారాష్ట్ర రైతాంగానికి ఒక్కొక్క ఎకరానికి రు.50,000 చొప్పున లోన్లు ఇచ్చి, ఎత్తుపోతల పథకానికి రైతులను ప్రోత్సహిస్తున్నారంటే, 365 రోజులు కూడా వారు నీరు తోడుకుపోయే ఆస్కారం ఉంది. అన్నింటి కంటే దుర్మార్గమైనది, అన్నిటి కంటే బాధాకరమైన విషయం ఏమిటంటే, ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టులు కడుతున్నప్పుడు, మహారాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడైతే వారు భూములు ఆక్రమించుకుంటున్నారో వారికి పూర్తి స్థాయిలో కంపల్షన్ ఇవ్వడం జరిగింది. కాని, బాబ్లీ ప్రాజెక్టు ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు నిండితే, బ్యాక్ వాటర్ నిల్వ ఉండే మా ప్రాంతంలో 17.5 ఫీట్ల బ్యాక్ వాటర్లో ఈ ప్రాజెక్టు కట్టబడింది. అన్నింటి కంటే దుర్మార్గమైనది ఏమిటంటే, ప్రపంచంలో ఎక్కడా కూడా రివర్స్ గేట్లు పెట్టే చరిత్ర లేదు. కాని, బాబ్లీ ప్రాజెక్టుకు మాత్రం రివర్స్ గేట్లు పెట్టిన చరిత్ర ఉంది. అంటే బాబ్లీ ప్రాజెక్టుకు వారు నీరు తోడుకుంటే, ఎస్ఆర్ఎస్పి నిండా నీరు ఉంటే, ఆ వెయిట్కి ఆ ప్రెజర్కి మళ్లీ గేట్లు ఓపెన్ అయి, ఈ ఎస్ఆర్ఎస్పి నీరు అటు పోయే ప్రమాదం ఉంది కాబట్టి, గోదావరి నది మీద నిర్మించబోతున్న ప్రాజెక్టును ఆపే పరిస్థితి ప్రభుత్వానికి లేకపోవచ్చు. కాని, కనీసం రివర్స్ గేట్లు పెట్టే ప్రయత్నాన్ని అయినా వారు ఆపుచేయాలని నేను మనవిచేస్తున్నాను. దీనిని ఆపడం కోసం, గతంలో పార్లమెంటులో మా ఎం.పి వినోద్రావుగారు, ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులు దయాకరరావు గారు ప్రయత్నం చేశారు. కాని, ప్రభుత్వానికి నిజాయితీ లేకపోతే, ప్రభుత్వం ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటే, దీన్ని కాపాడుకోవలసిన బాధ్యత ఈ భూమి పుత్రులుగా, ఈ గడ్డ బిడ్డలుగా వారికి ఉంది కాబట్టే వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు దీనిపై క్లియర్గా తీర్పు ఇచ్చింది. కేంద్రంలో, మహారాష్ట్రలో, ఆంధ్రప్రదేశ్లో కూడా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. న్యాయసూత్రాలు ఉండి కూడా, ప్రజాస్వామ్య దేశంలో ఇంత బురిడోజ్ చేస్తుంటే, రాష్ట్ర ప్రయోజనాలను కాపడటం కోసం ప్రధానమంత్రి గారు ఎందుకు ఇంటర్ఫియర్ కావడం లేదని అడిగిన సందర్భం కూడా ఉంది. ప్రధానమంత్రి గారు కల్పించుకొని ఈ ప్రాజెక్టులో రివర్స్ గేట్లు పెట్టకుండా చూడాలని సుప్రీంకోర్టు కూడా క్లియర్గా చెప్పిన విషయం మంత్రిగారు మరచిపోకూడదని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూమి పూజ జరిగింది, ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉన్న పీరియడ్లో ఈ ప్రాజెక్టు కట్టబడింది అనే విషయాలను నేను మాట్లాడదలచుకోలేదు. నేను ప్రభుత్వాన్ని ఒక్కటే అడగదలచుకున్నాను. ఈ రోజు మహారాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్దఎత్తున ఈ కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో, ప్రభుత్వపరంగా ఆపే ప్రయత్నం ఎందుకు

చేయడంలేదు? గౌరవ ఎం.పి లు సుప్రీంకోర్టుకు వెళ్లినప్పుడు కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంలో కూడా, ప్రభుత్వం తనకు తానుగా విత్డ్రా అయిన సందర్భాలు ఉన్నాయి.

అధ్యక్షా, ప్రభుత్వానికి నేను ఒకటే క్లియర్గా చెప్పదలచుకున్నాను. గోదావరి నది మీద పోలవరం ప్రాజెక్టు 360 టిఎంసిలు, దుమ్ముగూడెం ప్రాజెక్టు మాత్రమే కాకుండా అనేక రకాల ఎత్తుపోతల పథకాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. కాబట్టి, క్షామపీడిత ప్రాంతాలైన తెలంగాణా ప్రాంతాలలో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆత్మహత్యలు జరగకుండా ఉండాలంటే, రైతాంగం మూడు పూటలా బువ్వ తినే పరిస్థితి రావాలంటే, తెలంగాణా ప్రాంతం ఎడారిగా మారకుండా ఉండాలంటే, దయచేసి ప్రభుత్వం తక్షణమే కల్పించుకొని

అక్రమంగా కడుతున్న 16 ప్రాజెక్టులను ఆపడం కోసం , అన్ని పార్టీల నాయకులు ఢిల్లీకి వెళ్లి వీటిని ఆపే ప్రయత్నం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కృష్ణా నదిలో 811 టిఎమ్‌సిలు మన వాటా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు ఇవ్వడం కోసం అనేక రకాల ఎత్తుపోతల పథకాలను ప్రభుత్వం చేస్తోంది. ప్రపంచంలో అత్యధిక వలసలు ఉన్న జిల్లా పాలమూరు జిల్లా. అనేక సందర్భాలలో ముఖ్యమంత్రులు దత్తత తీసుకున్న జిల్లా పాలమూరు జిల్లా. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులకే నీరు లేకపోతే, ఇప్పుడు కడుతున్న ఎత్తుపోతల పథకాలకు ఏ విధంగా నీరు వస్తుందో ప్రభుత్వం చెప్పాలని నేను మనవిచేస్తున్నాను. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో తమరికి నల్గొండ జిల్లా గురించి తెలుసు. అనేక మంది శాస్త్రవేత్తలు, రాజరెడ్డి గారి లాంటి పెద్ద మనుషులు ఏమి అంటారంటే, భూగర్భ జలాల ద్వారా నల్గొండ జిల్లాకు కనుక నీరు రాకపోతే, కేవలం త్రాగునీటిలో మాత్రమే విషం కాదు, పండే పంటలలో కూడా ఫ్లోరైడు వచ్చి తిండి గింజలు కూడా విష పూరితమయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. త్రాగు నీరు పూర్తి స్థాయిలో రావాలంటే, కర్నాటక ప్రభుత్వం కడుతున్న అక్రమ ప్రాజెక్టులు తక్షణమే ఆపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఒక గొప్ప మాట చెప్పారు. రాష్ట్రప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇవ్వడం కోసం కమిట్‌మెంట్ అయ్యిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎందుకంటే, ఇప్పటికే అప్పుల పాలిట పడిన తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాల్వల క్రింద నీరు పారే వారికి ఎకరానికి దాదాపు రు.50,000 ఖర్చు అవుతుంది. మేము ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేయదలచుకున్నాం. తెలంగాణా ప్రాంతం వెనుకబడింది అని అంగీకరించబడిన తర్వాత, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్న ఈ సందర్భంలో, ఈ నదుల మీద అక్రమ ప్రాజెక్టులు కడితే, ఎడారిగా మారేది కేవలం తెలంగాణా ప్రాంతమే. తెలంగాణా ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉంది కాబట్టే ప్రభుత్వం స్పందించడం లేదనే విషయం అర్థమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం భేషజాలకు పోకుండా, ప్రభుత్వం అన్ని పార్టీల నాయకులతో డెలిగేషన్ తీసుకువెళ్లి, అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపుటకు ప్రభుత్వం ముందుకు రావాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ముఖ్యమంత్రి గారు సభలోకి రావలసిందిగా కోరడం జరిగింది)

శ్రీ కె. సాంబశివరావుః అధ్యక్షా, ఈ రోజు సభలో చాలా సున్నితమైన సమస్యపై చర్చ జరుగుతోంది. దీనికి సంబంధించి తుమ్మల నాగేశ్వరరావు గారు ఎంతో అనుభవంతో సవివరంగా రాజకీయాలకు అతీతంగా ప్రెజెంట్ చేశారు. ముఖ్యంగా కృష్ణా జలాలకు సంబంధించి, మనకు కేటాయించిన 811 టిఎమ్‌సిలలో, కర్నాటక, మహారాష్ట్రల నుంచే 524 టిఎమ్‌సిల నీరు మనకు రావలసిన పరిస్థితి ఉంది. అదే విధంగా శ్రీశైలం, నాగార్జున సాగర్ కుడి ఎడమ కాల్వలు, కృష్ణా డెల్టా వీటి కింద నికర జలాలను కేటాయించడం జరిగింది. అలాగే, మన రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించిన గాలేరు, నగరి, తెలుగుగంగ లాంటి తొమ్మిది ప్రాజెక్టులు కూడా 237 టిఎమ్‌సిల మిగులు జలాలపై ఆధారపడి నిర్మించ తలపెట్టాము.

ఉ. 11.10

( ముఖ్యమంత్రి గారు సభలోకి రావాలని కొందరు తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు కోరారు.)

MR.DEPUTY SEPAKER: It is brought to my notice. Please leave it to me. ఆయనని మాట్లాడనివ్వండి.

శ్రీ కె. సాంబశివరావు (కొత్తగూడెం): మన రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించినటువంటి గాలేరు, నగరి, తెలుగు గంగ వంటి 9 ప్రాజెక్టులు కూడా 237 టిఎంసిల మిగులు జలాలపై ఆధారపడి నిర్మించ తల పెట్టిన ప్రాజెక్టులు. ఇదే సందర్భంలో కర్ణాటక తనకు కేటాయించిన 734 టిఎంసిల కన్నా అదనంగా మరో 276 టిఎంసిలను వాడుకునే విధంగా 55 ప్రాజెక్టులను కడుతున్నారని వార్తలు వస్తున్నాయి. అదే విధంగా మహరాష్ట్ర తనకు కేటాయించిన జలాల కంటే అదనంగా మరో 400 టిఎంసిలను వాడుకునే విధంగా బాబ్లీతో సహా దాదాపు 14 ప్రాజెక్టులను నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తునట్లూ, అవి పూర్తి అయినట్లూ కూడా వార్తలు వస్తున్నాయి. ఈ తరుణంలో మన రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న కృష్ణా గోదావరీ నదులకు సంబంధించిన నికర జలాలపై ఉపయో గించుకున్న ప్రాజెక్టుల భవిష్యత్తు అగమ్యగోచరంగా అయ్యే పరిస్థితి వచ్చింది. దీనితో బాటు మిగులు జలాలపై ఆధారపడి నిర్మించాలనుకున్న అన్ని ప్రాజెక్టుల పరిస్థితి త్రిశంకు స్వర్గంగా మారే పరిస్థితి వచ్చింది. దీనికి కారణం ఎవరనేది మనం సుస్పష్టంగా మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. ఈ వైఫల్యానికి కారణం రాష్ట్ర ప్రభు త్వమే అని స్పష్టం చేయదలచుకున్నాను. ఏ ప్రభుత్వం అయినా తన రాష్ట్రానికి నష్టం రావాలని కోరుకోదు. అదే సందర్భంలో తనకు చేతనైన మేరకు తగు ప్రయత్నాలు చేయడంలో వైఫల్యం చెందిన కారణంగానే ఇటువంటి పరిస్థితి తలెత్తిందని నేను భావిస్తున్నాను. దీనికి కారణం అని ప్రధాన ప్రతి పక్షంలో ఉన్న తెలుగుదేశం వారినో, మరొకరినో నిందించలేము . ఖచ్చితంగా ఎవరు అధికారంలో ఉన్నారో వారినే ప్రశ్నిస్తాం. ఈ వైఫల్యానికి దీనికి నైతిక బాధ్యత వహించవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని నేను కోరుతున్నాను. అదే విధంగా ఈవేళ ఉన్న పరిస్థితులలో రోశయ్య గారు పెద్దలు, అదే విధంగా పొన్నాల లక్ష్మయ్య గారు ఉన్నారు, వారిని పేరు పెట్టి మాట్లాడుతున్నానని భావించవద్దు. అలాగే మన ముఖ్యమంత్రి గారు. ముగ్గురూ సమర్ధులే. రోశయ్య గారు తమ వాక్చాతుర్యంతో ఎవరినైనా ఒప్పించగలుగుతారు. లక్ష్మయ్య గారు తమ ఎదురుదాడితో ఎవరినైనా కంట్రోల్ చేయగలుగుతారు. అలాగే మన ముఖ్యమంత్రి గారు పోరాట పటిమకు పేరుగా చెప్పబడుతున్నారు. వీరు ముగ్గురూ తమ శక్తియుక్తులను, వాదనా పటిమను ఉపయోగించడంలో ఎందుకు వైఫల్యం చెందుతు న్నారని నేను ప్రశ్నిస్తున్నాను.

అదే విధంగా ముఖ్యమంత్రి గారు గతంలో ఒక ప్రకటన చేశారు. అన్ని పార్టీలను కలిపి ప్రధానమంత్రి వద్దకు తీసుకువెడతానని. ఇప్పటి వరకూ తీసుకువెళ్లడంలో ఎందుకు వైఫల్యం చెందారో చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారి మీద ఉందని, దానికి కారణం చెప్పాలని ముఖ్యమంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. ఇదే సంద ర్భంలో ఒకటి ఆదర్శంగా తీసుకోవాలి. కర్ణాటక అయినా, మహరాష్ట్ర అయినా, తమిళనాడు అయినా ఇటు వంటి పరిస్థితులు ఉత్పన్నం అయినపుడు, ఆ రాష్ట్రాల ప్రయోజనాలకు భిన్నంగా ఏమి జరిగినా, ఆ రాష్ట్రాలలో ఉన్న అధికార ప్రతిపక్షాల వారు ఎటువంటి తేడా లేకుండా, సంయుక్తంగా ఉద్యమ రూపంలో యుద్ధప్రాతిపదిక మీద ఒకే తాటిపై నిలబడి పోరాటాలు చేసి వాళ్ల రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటున్న పరిస్థితిని మనం చూశాం. ఇక్కడ ఆ విధంగా అందరినీ కలుపుకుని తీసుకువెళ్లడంలో ముఖ్యమంత్రి గారు వైఫల్యం చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందిందో చెప్పవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంలో నాలో ఒక ప్రశ్న తలె త్తుతోంది. ముఖ్యంగా ఈ పరిస్థితులు ఇలా వుంటే, రేపు భవిష్యత్తులో రూ.1 లక్షా 50 వేల కోట్లతో తలపెట్టిన

ఈ ప్రాజెక్టుల గతి ఏమవుతుంది? ఉన్న ప్రాజెక్టులకే దిక్కు లేదు. మరొక రూ.1 లక్షా 50 వేల కోట్లతో మరి కొన్ని తలపెడితే వాటిని ఎప్పుడు పూర్తి చేస్తారు? పూర్తి చేసినా ఏ విధంగా నిర్వహిస్తారు? దానికి అవసరమైన మెకానిజం ఉందా అని ప్రశ్నిస్తున్నాను. ఎందువల్లనంటే ఎక్కడ జలాశయం ఉంటే అక్కడ వారే పెత్తనం తీసు కుంటున్నారు. జలాశయాలను రక్షణ ప్రాంతాలుగా ప్రకటన చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకురా వలసిన అవసరం ఉందని మీ ద్వారా కోరుతూ, ఈ సందర్భంగా నేను వారికి విజ్ఞప్తి చేసేది ఒకటే. ఈవేళ ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయకపోతే, తుమ్మల నాగేశ్వరరావు గారు చెప్పినట్లు, ఈ రాష్ట్ర ప్రజలకు తీవ్రమైన ద్రోహం చేసినట్లు అవుతుంది. వీటిని పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా అవసరమైన సంకల్పబలంతో అందరినీ కలుపుకుని తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఉంది. రోశయ్య గారు చెప్పారు, వీధి పోరాటాలు చేయలే మని. వీధి పోరాటాలు చేయలేకపోవచ్చు, కాని మీకు 33 మంది పార్లమెంటు సభ్యులున్నారు. కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది. రాజశేఖర రెడ్డి గారి మీద ఆధారపడి కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. ఖచ్చితంగా మీ ప్రభావాన్ని అక్కడ చూపాలి. అక్కడి ప్రభుత్వాన్ని లొంగదీయాలి. లేకపోతే రాజశేఖర రెడ్డి గారు తలపెట్టిన జల యజ్ఞం ఆయనకు జలగండంగా మారే పరిస్థితి వస్తుందని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసు కువెళ్లడంలో ఆ వైపుగా వారు ప్రయత్నం చేస్తే, తప్పకుండా మా వంతు సహకారాన్ని మేము అందిస్తాం. తద్వారా రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడుకుందాం. పార్టీలకు అతీతంగా రాష్ట్రానికి మేలు చేయడంలో పోటీ పడదాం. ఒకరిని ఒకరు తిట్టుకోవడం, విమర్శించడం కాకుండా అందరం కలిసి ముందుకు పోదామని మనవి చేస్తున్నాను.

( ముఖ్యమంత్రి గారు సభలోకి రావాలని కొందరు తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు కోరారు.)

MR.DEPUTY SPEAKER: I have already advised. The Chief Minister is in the Council. ముఖ్యమంత్రి గారు కౌన్సిల్‌లో ఉన్నారు.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ(నిజామాబాద్-అర్బన్) : అధ్యక్షా, మన హక్కుకు సంబంధించిన జలాలను, తన హక్కు కాని జలాలను మహారాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతూ వుంటే దానికి సంబంధించి ప్రేక్షక పాత్ర వహి స్తున్న పరిస్థితికి ఈ చర్చ అక్కరైంది. శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు నిర్దేశించిన 195 టిఎంసిల జలాలను , వాటికి సంబంధించి ఎస్ఆర్ఎస్‌పి నుంచి 126 కిలోమీటర్ల దూరం వరకూ మహరాష్ట్రలో 55 కిలోమీటర్ల దూరం వరకూ మన బ్యాక్ వాట ర్సు ఉండే పరిస్థితి. అక్కడ ముంపుకు గురయ్యే భూముల గురించి, వంతెన నిర్మాణాలకు సంబంధించి రూ.6 కోట్లు మనం డబ్బు కట్టిన ప్రాంతంలో 55 కిలోమీటర్ల దూరం వరకూ మహరాష్ట్రలో ఉన్న 45 కిలోమీట ర్ల వరకూ చొచ్చుకు వచ్చి, మన హక్కు ఉన్న ప్రాంతంలో బాబ్లీ ప్రాజెక్టును నిర్మాణం చేస్తున్నారు. దీనికి సంబంధించి మహరాష్ట్ర ప్రభుత్వం అక్కడున్న గయక్వాడ్ ప్రాజెక్టు కింద గాని, సిద్ధేశ్వర ప్రాజెక్టు కింద గాని, 60 టిఎంసిల నీటిని వాడుకునే హక్కు వుంటే, ఈవేళ బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం వల్ల, దాదాపు 1070 లెవెల్ వరకూ కూడా బ్యాక్ వాటర్సును గేట్సు ద్వారా డ్రా చేసుకోవడం వల్ల 65 టిఎంసి వాటర్‌ను మనం నష్టపోయే పరిస్థితి. అంతే కాక మరలా కట్టబోతున్న మరో 11 ప్రాజెక్టుల వల్ల మరో 56 టిఎంసిలు, ఈ విధంగా 65 మరియు మరో 60 టిఎంసిలకు సంబంధించి ప్రాజెక్టులు చూపించడం జరిగింది. వాటికి సంబంధించి ఫుల్ లెవెల్లో డ్రా చేసుకుంటే 90 టిఎంసిలు. అంటే దాదాపు 211 టిఎంసిల నీటిని వాళ్లు వాడుకునే పరిస్థితి. 211 టిఎంసిలు వాళ్లు వాడుకుంటే నిజానికి వాళ్లకున్న హక్కు 60 టిఎంసి 1975 గోదావరి జలాల ట్రిబ్యునల్ డిసైడ్

చేసినపుడు అప్పుడు 19 టిఎంసిలే వాడుకునేవారు. అంటే వెరసి 79 టిఎంసిల నీటినే వాడుకోవాలే తప్ప, 211 టిఎంసిల నీళ్లకు వాళ్లు ప్రాజెక్టులు నిర్మిస్తూ వుంటే మనం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నాం. మనకు రావలసిన 191 టిఎంసిలు కొల్లగొట్టుకుని, ఈవేళ వాళ్లు 211 టిఎంసిలు వాడుకుంటూ వుంటే, పార్లమెంటులో అనేక మంది ప్రతినిధులు ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం అందరం సిద్ధంగా వున్నారు. కాని ప్రభుత్వం వైపు నుంచి చొరవ చూపడం లేదు. కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌కు సంబంధించి గేట్లు పెట్టవద్దని మధ్యంతర ఉత్తర్వులు వస్తే, ఆ ఉత్తర్వులు అమలు జరిపే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేసిన పరిస్థితి లేదు. కనీసం పర్యవేక్షణ లేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు బయటకు వచ్చి ఉద్యమాలు చేస్తే, మహా ధర్నాలు, బస్సు రోకోలు, లాఠీఛార్జీలు జరిగితే కూడా ప్రభుత్వం ఇక్కడున్న పార్లమెంటు సభ్యులను తీసు కువెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి, మహారాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి, మన హక్కులను కాపాడే ప్రయత్నం ఏ కోశాన్నయినా చేసిందా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.
ఉ.11.20

ఈ రోజు మనం ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నాం. నిజాంసాగర్ ప్రాజెక్టుని14లక్షల80 వేల ఎకరాలకు నీరు అందించేందుకు కట్టుకొన్నాము. ఈ ఆరు జిల్లాలు ఎడారిగా మారే పరిస్థితిని నివారించే ప్రయత్నంలో ప్రభుత్వం సంపూర్ణంగా వైఫల్యం చెందింది. అంతేకాదు, అలీసాగర్, గుత్పా ఎత్తిపోతల పథకం పేరుతో నిజామాబాద్‌లో నిజాం సాగర్ ఆయకట్టుని కాపాడే ఉద్ధేశ్యంతో వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా, నేడు నీరు లేని పరిస్థితి అక్కడ ఉంది. కట్టినటువంటి ప్రాజెక్టులు కూడా వృధా అయ్యే పరిస్థితి అక్కడ ఉంది. ఉన్న ప్రాజెక్టులకు గతి లేదు కానీ, ప్రాణహిత, చేవెళ్ల పేరుతో ఎస్.ఆర్.ఎస్.పి. రిజర్వాయర్ నుండి లిఫ్ట్‌చేసే పరిస్థితి ఉంది. వేల కోట్ల రూపాయలను మనం వెచ్చిస్తున్నా, కనీసం, మన హక్కులను కాపాడుకొని, మన ప్రాజెక్టులు వృ ధా కాకుండా కాపాడే ప్రయత్నంలో మనం సంపూర్ణంగా విఫలమౌతున్నామని తెలియజేస్తున్నాను. 'మడమ తిప్పం' అని ముఖ్యమంత్రి గారు, వారి పార్టీ నాయకులు అంటుంటారు. అసలు మడమ అనే దాన్ని ముందుకు పెట్టారా? అని అడుగుతున్నాను. మహారాష్ట్ర నుండి వచ్చే జలాల విషయంలో పోరాటం మొదలు పెట్టారా ఈ విషయంలో పార్లమెంట్ ప్రతినిధులు వారి వైఖరిని వినిపిస్తున్నారా? వారి వైఖరి ఏమిటో అర్థం కావడం లేదు. మహారాష్ట్ర వారు సంపూర్ణంగా గేట్లను నిర్మించిన పరిస్థితి ఉంది. మన హక్కుగా ఉన్న జలాలను వారు కొల్లగొట్టుకొని పోతుంటే, దాన్ని నివారించడానికి ఈ ప్రభుత్వం ఏ విధమైన ప్రయత్నాలు చేస్తోంది. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం మన 42 మంది పార్లమెంట్ సభ్యులను ఏ విధంగా కూడగడుతుందని అడుగుతున్నాను. ఏ విధంగా కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెస్తుంది? ఏ విధంగా మహారాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి మనకు న్యాయం చేస్తుందన్న విషయం తేలాల్సి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన వైఖరి ఉండాలని కోరుతున్నాను. దీని విషయంలో ఒక అథారిటీని ఏర్పాటు చేసి, జుడీషియల్ పవర్స్ ఇచ్చి, ప్రాజెక్టు మానిటరింగ్ కోసం కృషి చేయాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, సభలో చాలా ముఖ్యమైన సమస్యపై చర్చిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే బాగుండేది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు కౌన్సిల్ లో ఉన్నారు. వారికి చెప్పాను. ఇద్దరు మంత్రులు ఇక్కడ ఉన్నారు. ముఖ్యమంత్రి గార్కి ఆల్‌రెడీ కబురు చేశాము. వారు వస్తారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, మన రాష్ట్రానికి సంబంధించిన చాలా ముఖ్యమైన సమస్య ఇది. ఎందుకంటే, అటు కృష్ణా నదిపైన, ఇటు గోదావరి నదిపైన మనకు రావాల్సిన నీరు రాకుండా అనేక అక్రమ ప్రాజెక్టులు కట్టారు. ఈ కట్టడాల వల్ల మన రాష్ట్రానికి రాబోయే కాలంలో ఎడారిగా మారే పరిస్థితి రాబోతోంది. పార్టీలకు అతీతంగా ఈ సమస్యపైన అందరం సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది. కృష్ణా నదిపై, కృష్ణా దాని ఉపనదులపై 55 బ్యారేజీలు ఈ నాడు నిర్మాణం చేయడం జరుగుతోంది. ఈ 55 బ్యారేజీల నిర్మాణం పూర్తి అయితే, మనకు రావాల్సిన 150 నుండి 200 టి.ఎమ్.సి.ల నీరు అదనంగా వారు వాడుకోడానికి అవకాశం ఏర్పడుతోంది. ఈ విషయం మనం చెప్పడమే కాకుండా, కర్నాటకలో ఉన్న ఇంజనీర్స్ 'మీ రాష్ట్రానికి రావాల్సిన నీటిని రానీయకుండా Barrages cum Bridges అనేకం నిర్మాణం చేస్తున్నారు, దీని వల్ల మీ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది, మీ రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, మీకు గానీ ఏమైనా ఆలోచన ఉందా? అని మనకు చెప్పే పరిస్థితి రావడం జరుగుతోంది. మన రాష్ట్రానికి సంబంధించిన ఇరిగేషన్ ఇంటెలిజన్సీ, ఆ విజిలెన్స్ వారు, మన రాష్ట్ర సరిహద్దుల్లో ఏమి జరుగుతోంది, మనకు రావాల్సిన నీరు రాకుండా అక్రమ ప్రాజెక్టులేమైనా నిర్మాణం చేస్తున్నారా? అనే వాటిపైన విజిలెన్స్, నిఘా అనేది ప్రత్యేకంగా ఉండాలి. మరి ఆ నిఘా ఉందా? ఉంటే నిద్ర పోతోందా? వారు ఎప్పటికప్పుడు మన దృష్టికి ఎందుకు తీసుకురావడం లేదన్న విషయాన్ని ఈ రోజు ఆలోచన చేయాల్సి ఉంది. కృష్ణా ప్రధాన నదిపైన కె.1 లో ఏడు బ్యారేజీలను నిర్మాణం చేస్తున్నారు. కె.3 ఘట ప్రభ 20 బ్యారేజీలు, 56 టి.ఎమ్.సి.ల నీటి లభ్యత జరిగేటటువంటి ఉపనది అది. దీనిపైన 20 బ్యారీజీలను నిర్మాణం చేస్తున్నారు. కె.4 'మల ప్రభ' దీనిపై పది బ్యారేజీలను నిర్మాణం చేస్తున్నారు. 364 టి.ఎం.సి. నీరు ఆ ఉపనదిలో లభించే పరిస్థితి ఉంది. కె.5లో భీమ నదిపైన18 బ్యారేజీలు నిర్మాణం చేస్తున్నారు. 85 టి.ఎం.సి. నీరు లభించే పరిస్థితి ఉంది. తుంగ కృష్ణా ఉపనది ఇది చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం ఆరు మాసాల పాటు రెగ్యులర్‌గా వర్షాలు వస్తుంటాయి. ఈ నది నుండి కె.8 ద్వారా 430 టి.ఎమ్.సి.ల నీరు లభ్యం కావడం జరుగుతోంది. దీనిపైన కూడా అనేక బ్యారేజీలను నిర్మాణం చేసి, మనకు రాకుండా అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు. దీని ద్వారా వచ్చే నీటితోనే శ్రీశైలం, నాగార్జున సాగర్ డ్యామ్స్‌లోకి నీరు వచ్చే పరిస్థితి ఉంది. ఈ రకంగా, కర్నాటక ప్రభుత్వం అక్రమంగా 'బచావత్' ఇచ్చిన తీర్పుకి విరుద్ధంగా 55 బ్యారేజీల నిర్మాణం చేసి, మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 150 నుండి 200 టి.ఎమ్.సి.ల నీటిని హైజాక్ చేసి మళ్లించడానికి కావాల్సిన ప్రయత్నం వారు చేస్తున్నారు. ఈ విషయంలో మన ప్రభుత్వం ఏ రకంగా స్పందిస్తుందో ఆలోచించాలని కోరుతున్నాను.

కృష్ణా డెల్టా గానీయండి, నాగార్జున సాగర్ కుడి ఎడమ కాల్వల క్రింద ఉన్న ఆయకట్టు కానీయండి, హైదరాబాద్ జంటనగరాలకు మంచి నీరు, తెలంగాణా, రాయల సీమలకు మంచి నీరు ఇటువంటివి అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా కొత్తగా అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేస్తున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోంది. ఈ ప్రాజెక్టులకు నీరు రావాలంటే, ఈ జిల్లాలకు త్రాగునీరు, సాగు నీరు అందాలంటే, ఎగువ ప్రాంతాల్లో అక్రమ ప్రాజెక్టులు వారు నిర్మిస్తున్నందువల్ల, రాబోయే కాలంలో ఈ జిల్లాలు, ఈ ప్రాంతాలన్నీ ఎడారిగా మారే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేస్తున్నాను. వారు 'వంతెన పేరుతో వంచన' చేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. గోదావరి నదిపై 13 ప్రాజెక్టులు అక్రమంగా నిర్మాణం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులకు అక్రమంగా నిర్మిస్తుంటే సుప్రీమ్ కోర్టు కూడా మందలించింది. సి.డబ్ల్యు.సి. అనుమతి లేకుండా, సుప్రీం కోర్టు కట్టవద్దని, స్టాటస్‌కో మెయింటేన్ చేయాలని చెప్పినా, వాటిని లెక్క చేయకుండా తమ ఇష్టం వచ్చినట్లు వారు Bridges cum Barrages నిర్మాణం చేస్తుంటే, మన ప్రభుత్వం ఏమి చేస్తోందని ఈ రోజు రాష్ట్ర ప్రజలు అడిగే పరిస్థితి వస్తోంది. వీటిని అడ్డుకోకపోతే తీవ్రమైన

పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తోంది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుని జల యజ్ఞం పేరుతో కేవలం యజ్ఞాలు చేసుకోడానికే దాన్ని ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇప్పటికే దాంట్లోకి నీరు రావడం లేదు. తెలంగాణాలో త్రాగు, సాగు నీరు అందాలంటే, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి నీరు రావడం వల్లే అది సాధ్యమౌతుంది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుని చూస్తే, చాలా ఆందోళన కరంగా, బాధా కరంగా కనిపిస్తోంది. అందుకే, కేవలం ఇది యజ్ఞాలు చేసుకోడానికే పనికి వస్తుంది తప్ప మరొకటి కాదని నేను చెప్పాను. ఈ విషయాన్ని ప్రత్యేకంగా గమనించాల్సిన అవసరం ఉంది. కర్నాటక వారు మనలను చుట్టు ముట్టేస్తున్నారు. మంజీరాకి వచ్చే నీటిని కూడా రానీకుండా చేస్తున్నారు. హైదరాబాద్‌కి మంచి నీరు ఇచ్చేందుకు మనం సింగూరు ప్రాజెక్టుని నిర్మించుకొన్నాం. హైదరాబాద్‌కి మంచినీటిని రానీకుండా, మెదక్, నిజామాబాద్‌కి సాగు నీరు రానీయకుండా కర్నాటక వారు మంజీరా నదిపైన అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం చేయడం జరుగుతోంది. కర్ణాటక వారు గోదావరి నదిపైన, అలాగే మరికొన్ని ఉపనదులపైన మంజీరా, కృష్ణా నదులపైన మూడు వైపుల నుండి కర్నాటక, మహారాష్ట్రాల వారు వారి ఇష్టానుసారంగా ఈ నిర్మాణాలు సాగిస్తున్నారు. పెన్నా నది ద్వారా మనకు 74 టి.ఎం.సి.ల నీరు వస్తోంది. దీనిపైన కూడా వారు ప్రాజెక్టులు కట్టారంటే ఎంత దారుణమో అర్థమౌతోంది. ఒక లక్ష ఎకరాలకు పెన్నా నది ద్వారా సాగు నీరు అందే పరిస్థితి ఉంది. బచావత్ ఇచ్చిన తీర్పుకి విరుద్ధంగా, కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మిస్తున్నాయి. సుప్రీం కోర్టు, ఇచ్చిన ఆదేశాలను లెక్క చేయడం లేదు. సి.డబ్ల్యుసి. వారి అనుమతి లేకుండా, తమ ఇష్టం వచ్చినట్లుగా అడ్డగోలుగా, అక్రమ ప్రాజెక్టులు నిర్మాణం చేస్తుంటే, మనం ఇక్కడ రాజకీయాలు చేసుకొంటూ, ఒకరిపై ఒకరం ఆరోపణలు చేసుకొంటూ కూర్చొంటే కాదు.

**ఉ. 11.30**

మొత్తం మన రాష్ట్రం ఇంటరెస్టు, రాష్ట్ర ప్రజల ఇంటరెస్టును దృష్టిలో పెట్టుకొని పార్టీలకతీతంగా అందరికందరం ఈ విషయంలో ఏకమై కదిలి కేంద్ర ప్రభుత్వం మీద, CWC మీద తగిన వత్తిడి తీసుకు వచ్చి ఆ ప్రాజెక్టులను ఆపాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఈ సమావేశంలోనే ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టి దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సిన అవసరం ఉంది. ఈ తీర్మానం ద్వారా కర్ణాటక మరియు మహారాష్ట్ర ప్రభుత్వాలు అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను తక్షణమే ఆపివేయాలని ఏకగ్రీవంగా ఆమోదించి పంపించాల్సిన అవసరం ఉంది. అందుకోసం మన అన్నీ పార్టీలు ఏకమవుదాం. ప్రధాన మంత్రి దగ్గరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను పిలిపించి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపించవలసిన అవసరం ఉంది. అందుకు గాను అన్ని పార్టీల వారినీ ప్రభుత్వం కేంద్రం వద్దకు తీసుకెళ్లాల్సిన అవసరమున్నది. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే ఇది పెద్ద పని కాదు. ఈ విషయానికి మనమందరం తగిన ప్రాధాన్యతనిచ్చి ఈ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపకపోతే మన రాష్ట్రం మొత్తం అంధకారంగా మరియు ఎడారిగా మారి రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ ప్రాజెక్టులను ఆపడం కోసం ఒక తీర్మానాన్ని మనమందరం ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, దిగువున ఉన్న రాష్ట్రంగా మనకు పైనున్న రాష్ట్రాల వారు నిజాయితీగా నీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని అమలు చేయకపోతే, నిబంధనలను, తీర్పులను ఉల్లంఘించి వ్యవహరిస్తే ఏమవుతుందో మనందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో మనం మాట్లాడుకొంటున్నాం. గోదావరి నది సంగతి మనందరికీ తెలిసిందే. ప్రాణహిత కంటే పైన ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అలాగే ప్రాణహిత కంటే క్రింద ఉన్న పోలవరం ప్రాజెక్టు తప్ప గ్రావిటీ ద్వారా నీరందే ప్రాజెక్టు మరొకటి లేదు. అందుచేత గోదావరి

నదిలో పుష్కలంగా నీరున్నా కూడా మనం వాటిని పొందలేని పరిస్థితులున్నాయి. ఈ నేపథ్యంలో నేను ఒకసారి 06.10.1975 న వెలువడిన గోదావరి ట్రిబ్యునల్ తీర్పులోని కీలకాంశాలను ప్రస్తావిస్తాను. జలక్‌వాడి పైనున్న పైథానీకి పైన 19 టిఎంసీల నీళ్లు వాళ్లు వాడుకోవచ్చు. ఆ క్రింద గోదావరిలో గానీ, పూర్ణా నదిలో గానీ మంజీరాలో గానీ ఈ మూడూ కలిపి 60 టిఎంసీల నీరు వాళ్లు వాడుకోవచ్చు. కానీ ఇవ్వాళ సమస్య ఏమిటంటే వాళ్లు జలక్‌వాడి పైన 312 టిఎంసీల నీరు వాడుకోవడానికి ప్రాజెక్టులు నిర్మించుకున్నామని అంటున్నారు. 23 పాజెక్టులకు వివరాలిచ్చారు. 249 పథకాల వివరాలు ఇవ్వలేదు. వారికి హక్కు 19 టిఎంసీలకు మాత్రమే ఉంటే 42 టిఎంసీలకు సంబంధించిన ప్రాజెక్టులను నిర్మాణం చేసేసుకున్నామని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమంటున్నదంటే 249 పథకాల వివరాలు సమర్పించమని వాళ్లను అడిగామంటున్నారు. 1975 నాటికే ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలి. 34 ఏళ్ల తరువాత ఈవేళ ఈ ప్రాజెక్టుల వివరాలు మీరు ఇవ్వండని అంటే మనం వాళ్లను లెజిటిమేట్ చేయడం అవుతుంది. 1975 తరువాత అక్రమంగా కట్టిన, కడుతున్న ప్రాజెక్టుల వివరాలు ఇవ్వండి, మేము లెక్కలు చూసుకుంటాము అంటే మనం పూర్తిగా వాళ్ల బుట్టలో పడినట్లవుతుంది. ఈ సందర్భంగా నేను ఇరిగేషన్ మంత్రి గారిని, న్యాయ నిపుణులను కోరేదేమంటే ఆ ప్రాజెక్టులను లెజిటిమేట్ చేయబోకండి. అంతగా ఉంటే ఆ 23 ప్రాజెక్టులను వారు గనుక సాధికారికంగా 1975 కంటే ముందు గానే కట్టినట్లు చూపితే వాటిని అంగీకరిద్దాం. దాని వల్ల మనకు ఒకటి, లేదా ఒకటిన్నర టిఎంసీ నష్టమవుతుంది. కాని ఆ పైన ఒక్క చుక్క నీటిని కూడా వాళ్లు అదనంగా వినియోగించుకున్నట్లైతే మన 60 టిఎంసీలకు హక్కు పోయినట్లే అని మనం సుప్రీం కోర్టులోను, రేపొద్దున రాబోయే ట్రిబ్యునల్‌లోనూ మన వాదన స్పష్టంగా వినిపించాలి. లేకపోతే 21 టిఎంసిలు మనం నష్టపోతాము. పైథాని క్రింద 60 టిఎంసీలకు హక్కు ఉంటే మనందరం మాట్లాడుకుంటున్న బాబ్లీ గురించిన ఆందోళన మనందరికీ తెలుసు. కానీ ఎస్ఆర్ఎస్పీ రిజర్వాయర్‌లో 20 అడుగుల మేరకు వారు నీరు వాడుకునే అవకాశాన్ని కల్పిస్తే రివర్సబుల్ గేట్లు పెట్టుకొని 65 టిఎంసీల దాకా కొల్లగొట్టే అవకాశం ఉందని ప్రభుత్వమే చెబుతున్నది. ఇవాళ ట్రిబ్యునల్ ముందు మనం వాదించవలసింది ఏమిటంటే ఈ విషయాన్ని మనం వారి దృష్టికి తీసుకు రావాలి. ఇప్పుడు నేను చెబుతున్న విషయాలను మినహాయిస్తే మిగతా విషయాలలో ప్రభుత్వ వాదన సబబుగా ఉంది. కానీ 249 పథకాలు పైథానీకి పైన మీరు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించకండి. ఇదే కాక 11 బ్యారేజీలు, 2 కెటి వార్లు, 3 హై లెవల్ బ్యారేజీలు గోదావరి మీద వాళ్లు కడుతున్నారు. అంటే మొత్తం కలిపి 32 టిఎంసీల నీరు గోదావరి నది మీద అక్రమంగా మహారాష్ట్ర వినియోగించుకుంటున్నది. మనకి ప్రాణహితకి పైన గోదావరి నీళ్లు ప్రతి చుక్క ప్రాణసమానమైనవి. కాబట్టి ఈ 32 టిఎంసీలు మనం పోరాడి సాధించుకోవాలి. ఈ అక్రమాన్ని అరికట్టాలి. ఇది మన హక్కు, మన ధర్మం. కానీ మంత్రిగారిచ్చిన వివరణలో ఈ కన్సర్న్ లేకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. వాళ్లు 1471 చెరువులు, 2 సరస్సులు మన గోదావరి పరీవాహక ప్రాంతంలో నిర్మించామని చెప్పారు. దానిలో వారు పైథానీకి పైనున్న 249 పథకాలకు సంబంధించిన లెక్కలుచెప్పలేదు.వాటికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే మన దగ్గర ఒప్పుకొన్నది 495 మాత్రమే. అంటే ఇంకా 976 పథకాలను వాటర్ బాడీస్ గోదావరీ పరీవాహక ప్రాంతంలో లెక్కలు లేవు. ఆ వివరాలు ఇవ్వలేదు. ఇవన్నీ కలిపితే ఇంకా 20 నుంచి 50 టిఎంసీల వరకు కావచ్చు. ఆ వివరాలు కూడా లేవు. కాబట్టి ప్రమాదం ఇంకా ముంచుకు వస్తుంది. బాబ్లీ మాత్రమే కాదు, మిగిలిన వాటి కోసం వారు ఇచ్చే సమాచారం కోసం మనం వేచి ఉండటం కాకుండా మనకు మనమే ఒక టీమ్‌ను క్వైట్‌గా పెద్ద ఆర్భాటం లేకుండా పంపిస్తే 15 రోజుల పాటు ఆ ప్రాంతాలను దర్శిస్తే తెలుసు కోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఆ ప్రయత్నం చేయాలి.

ఇక కృష్ణా నది గురించి చెప్పాల్సివస్తే ఆల్‌మట్టి విషయం అందరికీ తెలిసిందే. 516.6 మీటర్లకే 155 టిఎంసీలు వారు తీసుకునే హక్కు ఉన్నా వారి హక్కు కన్నా దాన్ని పెంచే ప్రయత్నం చేసి మనం అడ్డుకోగలిగినా కూడా వారు కొంత వరకు కృతకృత్యులయ్యారు. దాని వల్ల దాదాపు 442 టిఎంసీలు వాళ్లు తీసుకు పోయే అవకాశం దొరికింది. అదీ కాకుండా ఇతర పథకాలు గురించి చెప్పారు. అలాగే మహారాష్ట్ర 17.84 టిఎంసీలు వాడుకోవడానికి హక్కు ఉంది. ఆ పైన అదనంగా మరొక 32 టిఎంసీలు అంటే దాదాపు 50 టిఎంసీలు వాళ్లు వాడుకునే ఏర్పాట్లలో ఉన్నారు. మహారాష్ట్ర వల్ల 32 టిఎంసీలు, కృష్ణా జలాల విషయంలో కర్ణాటక వారు బహుశా వందలాది టిఎంసీల నీరు పెంచుకుంటూ పోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో మనం ట్రిబ్యునల్ ముందు పోరాడుతున్నాము. వారు స్టే కి అంగీకరించక పోయినా, వారేమి చెప్పినా వారికి భవిష్యత్తులో హక్కు ఉండదని తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు. దానికోసం మనం గట్టిగా పోరాడుదాం. కానీ ఇవాళ ప్రస్తావనకు రాని అంశం ఒకటి చెప్పదలచుకున్నాను. కృష్ణా నది మీద 1975 ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 120 టిఎంసీల నీటిని పశ్చిమానికి కేవలం జల విద్యుత్ ప్రాజెక్టుల కోసం వృధాగా మళ్లించి మనం నిర్మించుకున్నాం. అది చిన్న విషయం కాదు. 120 శతకోటి ఘనపుటడుగులు అంటే 120 టిఎంసీల నీరు అని అర్థం. దానిలో టాటా ప్రాజెక్టుకి అప్పర్‌భీమా బేసిన్‌లో 48 టిఎంసీల ఒప్పుకోగా, క్రింద కోయినా బేసిన్‌లో 1920 మెగావాట్లకు 72 టిఎంసీల నీరు, ఈ రెండూ కలిపితే 120 టిఎంసీలు. టాటాకేమో 298 మెగావాట్లు. ఈ 120 టిఎంసీల విషయంలో గతంలో చేసిన ఒప్పందాలు పునరాలోచించి ఇప్పుడు కావాలంటే విద్యుత్ విషయంలో మహారాష్ట్రకు ప్రత్యామ్నాయాన్ని ఇచ్చి ఈ 120 టిఎంసీలను కేవలం విద్యుత్ కోసం ఉపయోగించి వాళ్లు అరేబియా సముద్రంలో వదిలి పెడుతున్నారు. దీనిని ఈ మూడు రాష్ట్రాల వాళ్లు ఉపయోగించుకోవడం లేదు కాబట్టి ఈ 120 టిఎంసీలను పూర్తిగా రక్షించుకొని దాన్ని పంచుకునే ఏర్పాటు చేస్తే అన్ని రాష్ట్రాలకు న్యాయం జరుగుతుంది. ఈ కీలకమైన అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. విద్యుత్ కోసం వృధాగా నీటిని పంపించినట్లైతే 2009లో అంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులో ఇది ప్రమాదకరమైనది. ఆనాడు దురుద్దేశం లేకపోయినా ఈ విషయాన్ని ఆలోచించకుండా చేశారు. అదీ కాక 120 టిఎంసీల నీటిని దానికోసం పంపిస్తున్నారని అన్నారు. ఉదాహరణకు కోయినాలో ఫేజ్.4 1000 మెగావాట్ల ప్రాజెక్టు ఈ మధ్యనే వచ్చింది. కాబట్టి దీనికి సంబంధించిన లెక్కలు లేవు. దీన్ని పూర్తిగా పునరాలోచించాలి. అట్లాగే వాటర్ ట్రిబ్యునల్‌లో షేరింగ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్‌కి మనకి ఇప్పటి దాకా ఏర్పాట్లు లేవు. దయచేసి ఈసారి ట్రిబ్యునల్‌కు వెళ్లే ముందు షేరింగ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ చేయండి. లిస్టు.1 –56లోని ఏడవ షెడ్యూల్‌లో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి బాధ్యతలు ఉన్నాయి. అంతర్జాతీయ జల వివాదాన్ని మాకేమీ తెలియదని పట్టించుకోకుండా ఉంటే, మీరు మీరే చూసుకోండని రాష్ట్రాల మధ్య యుద్ధ వాతావరణం సృష్టించటమంటే అంత కంటే దారుణం ఏమీ లేదు. ప్రధానమంత్రి గారికి, జాతీయ ఇరిగేషన్ మంత్రి గారికి బాధ్యత ఉంది. కాబట్టి మీరు లిస్ట్.1–56 వ ఐటెమ్ క్రింద బాధ్యత తీసుకోండి అని మనం చెప్పొచ్చు.

ఉ.11.40

కాబట్టి పార్లమెంట్ ఒక చట్టం చేయాలి. వెంటనే అంతర్ రాష్ట్ర జలవివాదాలపై ఒక చట్టం చేయండి. భారతదేశంలో రాష్ట్రాలమధ్య భారత ప్రభుత్వం ఇంత అచేతనంగా ఉండటం చాలా దారుణం. కేవలం రాజకీయ కారణాలవల్ల, మహారాష్ట్రలో ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఏ మాట అంటే ఏమవుతుందోననే భయంతో చేస్తున్నారు తప్ప రాజ్యాంగబద్ధమైన బాధ్యతను విస్మరిస్తున్నారు. కాబట్టి వెంటనే భారత ప్రభుత్వ జ్యూరిస్‌డిక్షన్‌గా డిక్లేర్‌చేసి చట్టాన్నిచేసి ప్రధానమంత్రిగారు, భారత

ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా, కీలకమైన అంశమైన ఈ 120 టి.ఎం.సి.లు పశ్చిమానికి వెళ్లి అరేబియా మహా సముద్రంలో వృథాగా కలుస్తున్నది. ఈ నీటిని రక్షించే ఏర్పాట్లు వెంటనే చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతు శెలవుతీసుకుంటున్నాను.

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, అంతర్ రాష్ట్ర జలవివాదాలు, అట్లాగే అక్రమ ప్రాజెక్ట్‌ల నిర్మాణాలను అడ్డుకునే కార్యక్రమం రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం స్పష్టంగా చేస్తుందనే నమ్మకం మాకుంది. నేను మా జిల్లాగురించి అందరికీ ఒక విన్నపం చేయాలనుకుంటున్నాను. కొన్ని ప్రాంతాలు ఎడారిగా మారిపోబోతున్నాయని చాలామంది మాట్లాడారు. I am sympathetic towards them. ఆల్‌రెడి ఎడారిగా మారిన జిల్లా. వ్యవసాయ యోగ్యమైన భూమి 35 లక్ష ల ఎకరాలు ఉంటే కేవలం లక్ష ఎకరాలకు మాత్రమే నీటిపారుదల సౌకర్యం ఉన్న జిల్లా. జలయజ్ఞం తరువాత కూడా ఇంకొక 4 లక్షల ఎకరాలకు మాత్రమే నీటిపారుదల వచ్చే జిల్లా. కాబట్టి అందరినీ నేను కోరుకుంటున్నాను. ఇక్కడ ఉన్న గౌరవ శాసనసభ్యులు పార్టీలకు అతీతంగా స్పందించాలి. అత్యంత వెనుకబడిన ప్రాంతాల, వ్యక్తుల అభివృ ద్ధి కోరుకునేవారైతే మీరందరూ దయచేసి ఈ వివాదాలు సమసిన తరువాత, క్రొత్త కృష్ణా అకార్డ్ వచ్చిన తరువాత, అనంతపురం జిల్లాను ఎడారికాకుండా కాపాడమని కోరుకుంటున్నాను. రాయల కాలంలో కట్టబడిన దాదాపు 2,000 పైచిలుకు చెరువులు ఉన్నాయి. కనీసం అన్ని చెరువులు నింపే కార్యక్రమాన్ని అయినా ఈ శాసనసభ ఆలోచించాలని కోరుతున్నాను. అనంతపురం జిల్లా అంటే అనాథ జిల్లా కాకుండా చూసే కార్యక్రమాన్ని స్వీకరించమని మరొక్కసారి మీద్వారా కోరుకుంటున్నాను. దయచేసి అన్ని పార్టీలవారు, అందరూ పెద్ద మనసుతో రానున్న కాలంలో అనంతపురం జిల్లాకు మరిన్ని నీరు ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటరమణారెడ్డి(భూపాలపల్లె): అధ్యక్షా, ఈరోజు మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్నటువంటి ప్రాజెక్ట్‌లపైన చర్చచేసే సందర్భంలో మాట్లాడటానికి నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం ఏదైనా ఉందంటే అది జలయజ్ఞం.

ఈ రాష్ట్రం పూర్తిగా సస్యశ్యామలం కావటానికి, ఈ రాష్ట్రంలో ప్రవహిస్తున్న గోదావరి నదిపైనగాని, కృష్ణా నదిపైనగాని, ఇంకా మిగిలిన అన్ని నదులపైన ప్రాజెక్ట్‌లు పూర్తిచేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవటానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈనాడు మహారాష్ట్ర ప్రభుత్వం శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు 10 కిలోమీటర్లపైన నిర్మిస్తున్న బాబ్లి ప్రాజెక్ట్ నిర్మాణంవల్ల రాబోయే రోజుల్లో ముఖ్యంగా తెలంగాణ జిల్లాలైన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు రావటానికి ఇబ్బందికరంగా పరిణమిస్తుందనే విషయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన విషయం ఈ

సందర్భంగా గుర్తుచేస్తున్నాను. మనపైన ఉన్న రాష్ట్రాలు అక్రమ ప్రాజెక్ట్ల నిర్మాణాలు చేసే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వాటిని నిలుపుదలచేయటానికి ఈనాడు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నది. అందులో ప్రధానంగా కేంద్ర జలవనరుల సంఘంవద్దకు వెళ్లి మన ప్రభుత్వం తన వాదనను వినిపించటం జరిగింది. కేంద్రప్రభుత్వంవద్ద, ప్రధానమంత్రివద్ద మన రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను విన్పించిన తరువాత కూడా మొండిగా ఈరోజు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్లు క డుతోంది. మన ప్రభుత్వం చూస్తూ ఊరుకోకుండా 2005 సంవత్సరంలోనే సుప్రీంకోర్ట్లో పిటిషన్ వేయటం జరిగింది. పిటిషన్వేసి రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా మన వాదనను విన్పించటం జరిగింది. ఈ ప్రాజెక్ట్లు కట్టకూడదు, కట్టినట్లయితే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ప్రాంతం అంధకారంగా ఉంటుందనే విషయం కూడా ప్రభుత్వం వాదిస్తోంది.

ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏమీ చేయటంలేదు, ఏదో చేయాలనే మాట ప్రతిపక్ష పార్టీలవారు చెబుతున్నారు. 33 మంది పార్లమెంట్ సభ్యులగురించి కూడా గౌరవసభ్యులు మాట్లాడుతున్నారు. మొన్న గెలిచిన పార్లమెంట్ సభ్యులుగాని, గతంలో ఉన్న పార్లమెంట్ సభ్యులుగాని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంవద్దకు, కేంద్ర జలవనరుల మంత్రిగారివద్దకు, భారత ప్రధానివద్దకు కూడా వెళ్లి అయ్యా, ఈ ప్రాజెక్ట్ల నిర్మాణం ఆపాలని చాలా గట్టిగా తమ వాదనను వినిపిస్తున్నారు. రాజకీయాలు చేయకుండా, ఎవరూ రాజకీయ దృక్పథంతో చూడకుండా ఉండాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్ట్ల ఆపుదలకు ఈ రాష్ట్రప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తున్నది. మీ అందరకూ తెలుసు. వచ్చే నెల 8వ తేది కేసు పోస్టింగ్ అయినది. ఈ ప్రాజెక్ట్లను ఆపుదల చేయించటంలో తప్పకుండా సుప్రీంకోర్ట్ ఇంటర్ఫేరై ఆపుచేస్తుందనే నమ్మకం ఉన్నది. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు సభలో ఉండాలి, సభలో లేరు. దీనిపై ముఖ్యమంత్రిగారికి ఎంతో చిత్తశుద్ధి ఉన్నది. ప్రాజెక్ట్ల నిర్మాణం చేపట్టాలనే సంకల్పం ఎంత ఉన్నదో అక్రమ ప్రాజెక్ట్లను ఆపుచేయటానికి అంతే సంకల్పంతో పనిచేస్తున్నారు. మా జిల్లా మంత్రి లక్ష్మయ్యగారు అనేక సందర్భాలలో సుప్రీంకోర్ట్కు వెళ్లి అక్కడ ఉన్న మంచి ఎక్స్పర్ట్స్ అయిన అడ్వకేట్స్తో మాట్లాడారు. మన గౌరవ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీగారు కూడా పర్సనల్గా ఒక అడ్వకేట్నుపెట్టి కొట్లాడుతున్నారు. మా పార్టీవారు కూడా కొట్లాడుతున్నారు. తప్పకుండా ఈ ప్రాజెక్ట్ల నిర్మాణం ఆపాలి.

తెలంగాణ ప్రాంత ప్రయోజనాలు కాపాడటానికి అందరం కలసికట్టుగా ప్రయత్నం చేయాలి. దానిపై ఎటువంటి రాద్ధాంతం చేయకుండా మనందరం సమిష్టిగా పనిచేయాలి. ఈ అక్రమ ప్రాజెక్ట్ల నిర్మాణంవల్ల ప్రభుత్వం ఇబ్బందులకు గురవుతున్నది. దాదాపు 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టి ఇన్ని ప్రాజెక్ట్ల నిర్మాణంచేస్తున్న ప్రభుత్వం ఈవిధంగా అక్రమ ప్రాజెక్ట్లు నిర్మిస్తుంటే చూస్తూ ఊరుకోదని తెలియచేస్తూ, తప్పకుండా ఈ ప్రాజెక్ట్ల నిర్మాణం ఆపి తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను కాపాడటానికి తప్పకుండా ప్రభుత్వం పనిచేస్తుందని మనవిచేస్తున్నాను.

MR. DEPUTY SPEAEKR: I have an announcement to make. Papers included in the agenda are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

1. A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

2. A copy of the report of the Comptroller and Auditor General of India (Revenue Receipts) for the year ended 31st March, 2008, as required under Clause (2) of the Article 151 of the Constitution of the India.

3. A copy in each of the 29th and 30th Annual Reports of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the years 2003-2004 and 2004-2005, as required under Section 619-A of the Companies Act, 1956, along with reasons for delay.

MR.DEPUTY SPEAKER: All the papers are laid on the Table.

## లఘుచర్చ (కొనసాగింపు)

## మన రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం గురించి

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, పొరుగు రాష్ట్రాల అక్రమ ప్రాజెక్ట్‌ల నిర్మాణాలపై గౌరవసభ్యుల ఆవేదన, ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి సహకరిస్తామని అంటూనే చాలా విషయాలు మాట్లాడారు. ఇందులో ఎవరికీ భేదాభిప్రాయాలు లేవనేది స్పష్టంగా అర్ధమౌతోంది. ప్రభుత్వం కూడా గుర్తిస్తోంది. దీంట్లో వేరే అభిప్రాయం ఉండనే ఉండకూడదనేది సభద్వారా అందరికీ తెలియచేసుకుంటున్నాను. మిత్రులు తుమ్మల నాగేశ్వరరావుగారు, అనిల్ కుమార్‌గారు, ఈటెల రాజేందర్‌గారు, సాంబశివరావుగారు, లక్ష్మీనారాయణగారు, రంగారెడ్డిగారు, జయప్రకాష్ నారాయణగారు, శైలజానాథ్‌గారు, గంద్ర వెంకట రమణారెడ్డిగారు గౌరవసభ్యులు మాట్లాడారు. ఈ 9 మంది సభ్యులు మాట్లాడిన నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం, ఇతర పక్షాలనుండి నేనెంతో ఆశించాను. ఈ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో సూచనలు, సలహాలు ఏమైనా వస్తాయేమోనని, వస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి అనుగుణంగా ప్రవర్తించటానికి, రూపకల్పన చేయటానికి, చర్యలు తీసుకోవటానికి ఉపయోగపడుతుందని భావించాను. ముఖ్యంగా రెండు సూచనలు మాత్రమే వచ్చాయి.

శ్రీ ఇ. దయాకరరావు: ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: చెప్తాను, చెప్తాను. నేను ఏవీ విడిచిపెట్టను, అన్నీ చెబుతాను. ఆల్ పార్టీ డెలిగేషన్ అని ఈటెల రాజేందర్‌గారు, సాంబశివరావుగారు, రంగారెడ్డిగారు, అట్లాగే ఒకరిద్దరు మాట్లాడినట్లు ఉన్నారు. దీంట్లో ప్రభుత్వానికి ఏమాత్రం భేదాభిప్రాయం లేదు. ఇప్పటికే గతంలో రెండుసార్లు అఖిలపక్ష నాయకులను దేశ ప్రధానివద్దకు, కేంద్ర జలవనరులశాఖామాత్యులవద్దకు తీసుకెళ్లాము.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఎప్పుడు తీసుకెళ్లారు సర్? He is lying.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: 2005, 2007 సంవత్సరాల్లో తీసుకెళ్లాము. ఏమి మట్లాడుతున్నావయ్యా, కూర్చో. వీరేదే చాలా గొప్పగా మాట్లాడతారని నేను అనుకుంటే ఏమి మాట్లాడకుండా, ఏమీ మాట్లాడనీయకుండా ఏదో చేశామని గొప్పగా చెప్పే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

ఉ.11.50

ఇంత సమస్యాత్మకమైన అంశాన్ని ఈ హౌస్‌లో ఇన్ని రోజుల నుంచీ తీసుకోకుండా, అత్యంత ప్రాధాన్యత గల అంశమని చెప్పిన మహానుభావులు, చివరి రోజున చివరికి జనం ఏమనుకుంటారోనని కనీసం ఒక గంటైనా మాట్లాడుదామని మాట్లాడుతూ, నిలబడి గట్టిగా అరిస్తే , వారేదో బాగు చేసినట్లు, మేమేదో బాగు చేయనట్టా?

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కె. దయాకర్‌రెడ్డి, శ్రీ దేవినేని మహేశ్వరరావు వెల్‌లోకి రావడానికి ప్రయత్నించారు.)

MR. DEPUTY SPEAKER : What is this? How will this help you ? దయచేసి వెళ్లి కూర్చోండి.

(గౌరవ ఉపసభాపతి సూచన మేరకు ఇరువురు సభ్యులు వెళ్లి తమ సీట్లలో ఆశీనులయ్యారు.)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సార్, వారు చేసిన సూచనలకు ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పవలసిన బాధ్యత నామీద వుంది. ఇంకా వాళ్లు ఏదైనా సాంకేతిక, న్యాయపరమైన సూచనలు చేస్తే పరిశీలించవలసిన అవసరం వుంది. ఈ విషయాల మీద ఇప్పటికే all party delegation ను రెండుసార్లు తీసుకెళ్లాం . మొన్న అసెంబ్లీలో వచ్చిన ప్రస్తావనకు అనుగుణంగా ప్రధానమంత్రిగారి ఎపాయింట్‌మెంట్ అడిగాం . మన అసెంబ్లీ సమావేశాలకు ఈరోజు చివరి రోజు . ఈ వారంలో ఎపాయింట్‌మెంటు ఇస్తామని వాళ్లు సూత్రప్రాయంగా అంగీకరించిన విషయాన్ని సభ దృష్టికి తీసుకరావడానికి నేను ప్రయత్నం చేస్తుంటే, మధ్యలో వీళ్లు లేచి గట్టిగా అరిస్తే నన్నేమి చేయమంటారు అధ్యక్షా? నేనేదో తప్పు చేసినట్లుగా, సమాధానం దాటవేస్తున్నట్లుగా, వాళ్లే ప్రజలకు మేలు చేస్తున్నట్లుగా చిత్రీకరించడానికి ఈ సభను వాడుకుంటే మాత్రం ఊర్కోను, నేను సమాధానం చెబుతాను. మూడు అంశాలున్నాయి ఇక్కడ . వాళ్లు మాట్లాడిన ప్రతి అంశానికి, ప్రతి మాటకు సమాధానం

చెబుతాను. అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతున్న మాట వాస్తవం . ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన రోజు నుంచీ ఆ విషయంలో రాజకీయపరంగా,పరిపాలనాపరంగా, చట్టపరంగా,రాజ్యాంగబద్ధంగా చేయవలసిన కార్య క్రమాలు ఈ రాష్ట్ర ప్రభుత్వమే మొట్టమొదటిసారిగా అన్ని చర్యలు తీసుకుంటూ కృతకృత్యులమవుతున్నాం, చర్యలు తీసుకుంటోందని మీద్వారా సభకు, ప్రజలకు తెలియజేస్తున్నాను. ఎక్కడా కూడా రాజీ పడడం లేదు. అక్రమ ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో ఈ ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. చర్యలు తీసుకుంటున్నాం . ఇక్కడ మూడు విషయాలున్నాయి. ఒకటి – బాబ్లీ ప్రాజెక్టు , రెండు – దీంతోబాటుగా మహారాష్ట్ర చేపట్టిన 13 అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం, మూడు – కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణానదిపై చేపట్టిన అక్రమ ప్రాజెక్టుల నిర్మా ణాలు . బాబ్లీ విషయంలో ఇప్పటి వరకు క్రానలాజికల్‌గా, మొన్న ప్రశ్న వచ్చిన సందర్భంగా, ఇంతకు ముందు అనేక సందర్భాలలో చాలా వివరాలు చెప్పాను,ఆ వివరాలు నేను చదివి వినిపించడానికి,తెలియజేయడానికి నాకైతే ఏమీ అభ్యంతరం లేదు. 2005 లో కేంద్ర జలవనరుల శాఖామాత్యులు, కేంద్ర జలసంఘం,ప్రధాన మంత్రిగారి దృష్టికి ఈ అక్రమ నిర్మాణాల విషయాన్ని తీసుకరావడం జరిగింది. చివరికి బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం నిలుపుదల చేయడానికి, ఇది జల వివాదాల లోకి లాగబడకుండా చేసే విధంగా, మిగతా 11 ప్రాజెక్టులతో సంబంధం లేకుండా , మొట్టమొదటిసారిగా దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో పిటిషన్ వేయ డమే గాకుండా , సుప్రీంకోర్టులో సమర్థవంతమైన వాదనలు వినిపించిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కానీ, జలసంఘం చేసిన సూచనలను గానీ, జలవనరుల మంత్రిత్వశాఖ ఆదేశాలను తుంగలోతొక్కిన మహారాష్ట్ర ప్రభుత్వం, ఒక ప్రాజెక్టులో ప్రాజెక్టు అంతర్భాగంగా ప్రపంచంలో ఎక్కడా వుండదనే విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకరావడం వల్లే మధ్యంతర ఉత్తర్వులు వచ్చాయనే విషయాన్ని గమనించా లని కోరుతున్నాను. నాకు తెలిసినంత వరకు, subject to correction, ఈ దేశంలో రాష్ట్రాల మధ్య జరుగు తున్న జల వివాదాల నేపథ్యంలో, అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాల నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఒక గిట్టని మాటను చెప్పడం ఇదే మొదటిసారి . ఇది ప్రాజెక్టులో ప్రాజెక్టు అంతర్భాగం కాబట్టి ఈ ప్రాజెక్టును మిగతా 11 ప్రాజెక్టు లతో అనుసంధానం చేయకుండా, కలపకుండా ఈ ప్రాజెక్టు మీద చివరి నిర్ణయం వచ్చేంతవరకు అవిశ్రాంత న్యాయ పోరాటం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పావులు కదుపుతున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను కూడా ఉల్లంఘించి మహారాష్ట్ర ప్రభుత్వం గేట్ల నిర్మాణం కొనసాగిస్తుంటే, మనం కంటెప్ట్ కేసు వేస్తే దానిపై స్పందించిన కోర్టు మహారాష్ట్రకు నోటీసులు ఇచ్చిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు . ఈ కేసు రేపు 8వ తారీఖున కోర్టు విచారిస్తున్న విషయాన్ని సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ రకంగా న్యాయపరమైన పోరాటం చేయడమే గాకుండా, ఇది ప్రాజెక్టులో ప్రాజెక్టు అంతర్భాగం కాబట్టే ఇలాంటి నిర్మాణాలు ఎక్కడా కూడా చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా కృషి చేసి నిలుపుదల చేస్తుంది. 11 ప్రాజెక్టుల విషయంలో – దీన్ని నీటి వివాదాల వైపు తీసుకపోవడానికి మహారాష్ట్ర ప్రయత్నం చేస్తుంటే, దీన్ని నీటి వివాదాల సమస్యగా సృష్టించబడకుండా,సుప్రీంకోర్టులో కేసు వేయలేదు. వచ్చే రోజుల్లో ఈ వివాదం విష యంలో రెండు కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది . ఒకటి – గౌరవ సభ్యులు మాట్లాడుతూ 1400 నీటివనరులలో 479 కే వున్నాయని, మిగతా వాటికి పూర్తి సమాచారం లేదని,1975 కంటె ముందు వాడుకున్న నీటివినియోగ వివరాలు ఆ రాష్ట్ర ప్రభుత్వం మరుగున పెడుతున్న విషయాన్ని, కేంద్రప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా, జలవనరుల సంఘం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశాలకు రాకుండా కాలయాపన చేస్తున్న విష యాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది కాబట్టే జల వివాదాల చట్టంలోని 9(ఎ) ను ఉపయోగించుకుని, కేంద్ర ప్రభుత్వమే ఈ సమాచారం సేకరించడమే గాకుండా అక్రమంగా నిర్మిస్తున్న, ఎక్కువగా నీటి విని యోగం చేస్తున్న ప్రాజెక్టులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోమని ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడమేగా కుండా కేంద్రం మీద ఒత్తిడి తీసుకొస్తామనే విషయాన్ని సభ ముందు తెలియజేస్తున్నాను. బాబ్లీ విషయంపై

ఈనెల 8వ తారీఖున సుప్రీం కోర్టులో హియరింగ్ వుంది, ఆ తర్వాత ఈ 11, 12 ప్రాజెక్టుల విషయంపై కూడా ముందుకెళతాం . ఒకవైపు తమ రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించకుండా, మరొక వైపు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ధిక్కరించడం, కేంద్రం చొరవ చూపినా వివరాలు ఇవ్వకపోవడం – ఈ విషయాలన్నింటినీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చి ఈ అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌వైజ్‌గా పోతున్నాను. ఒకటి – బాబ్లీ నిర్మాణం, రెండు– 11 ప్రాజెక్టుల నిర్మాణం, మూడు– కృష్ణా నది మీద కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు, గత చరిత్ర ఇవన్నీ కూడా నోట్‌లో వున్నాయి. ఈనోట్‌లో ఇచ్చిన విషయాలపై ట్రిబ్యునల్ ఈరోజు సమీక్ష జరుపుతోంది. వివరాలు కోరుతోంది, హియరింగ్ జరుపుతోంది. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ నిన్న కూడా మరొక దఫా ఈ మూడు రాష్ట్రాల వాదనలను విన్న వాస్తవాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇంకా వివరాలు చెప్పవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వం రాజీలేని ప్రయత్నం, రాజీలేని పోరాటం న్యాయపరంగా, చట్టప రంగా, పరిపాలనాపరంగా చేసి అన్ని చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నానే తప్ప మిగతా విషయాల జోలికి వెళ్లడం లేదు. ఇదే గాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలతో సంబంధం వున్న ప్రాజెక్టుల విషయంలో గానీ, జల వివాదాల విషయంలో గానీ ప్రత్యేక శ్రద్ధ చూపించి రాష్ట్ర ప్రయోజనాలను కాపా డడానికి పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణంతోబాటు ప్రత్యామ్నాయ మార్గాలు కనుక్కొంటుంది. ఆ రకమైన కార్య క్రమాలు జలయజ్ఞంలో వున్నాయనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పరమైన, న్యాయ పరమైన, చట్టపరమైన, రాజ్యాంగపరమైన వాటిల్లో ఏమైనా లోపాలు వున్నాయేమో చెబుతారని ఆశించాను . అది లేకుండా ప్రత్యామ్నాయ ప్రాజెక్టులు ప్రతిపాదించామనే మాట చెప్పారు. ఉదాహరణకు తెలుగుగంగ, యస్ఆర్‌బిసి లను పూర్తి చేసిన విషయా లేక ఇంకా పూర్తి కావాలా అన్న వివాదం లోకి పోవడం లేదు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పరిస్థితి చూస్తే – ఇది ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర మరియు మన రాష్ట్రం మధ్యన వుంది, ఈ వివాదాల మధ్య ఆరు దశాబ్దాల పాటు నిర్ణయం తీసుకోలేక, అనుమతులు తీసుకరాలేని పరిస్థితుల్లో ఈ పోలవరం ప్రాజెక్టును అంతర్రాష్ట్ర జల వివాదాల సుడిగుండం నుండి బయటకు తీసి, అన్ని అనుమతులు తీసుకొచ్చి, న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ చివరికి విజయం సాధించి, ఈ ప్రాజెక్టుకు అంతర్రాష్ట్ర వివాదాలు లేకుండా ప్రాజెక్టు పనులు మొదలుపెట్టిన చరిత్ర డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలోని ప్రభుత్వానికి వుందనే సంగతి మీకందరికీ బాగా తెలుసు . అదే విధంగా బాబ్లీ విషయం .
మ.12.00

జూరాల ప్రాజెక్టు ఎప్పుడు కట్టాము? దానిలో ఎన్ని నీళ్లు నిల్వ చేశాము? ఎన్ని నీళ్లు నిల్వ ఉంచాలి? దానిని కర్నాటక ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి 4 టిఎంసి నుండి 6 టిఎంసిల వరకు ఉంటే ఈ రోజు దానిని 8 టిఎంసి నుండి 9 టిఎంసిల వరకు పూర్తి చేసి, వచ్చే కొన్ని రోజులలో పూర్తి స్థాయిలో నీటి మట్టాన్ని నింపే విధంగా చర్యలు తీసుకునే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. అంతర్రాష్ట్ర విషయాల మీద రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ గురించి మనవి చేస్తున్నాను. సర్‌ప్లస్ వాటర్ ప్రాజెక్టు 11 అయితే గౌరవ శాసనసభ్యులు 6 ప్రాజెక్టు విషయంలో మొదలు పెట్టామని అన్నారు. నేనేదైనా మాట్లాడితే ఎదురుదాడి చేస్తున్నానంటారు. కృ ష్ణా వాటర్ ట్రిబ్యునల్ తుది గడువు 2000 సంవత్సరంతో ముగుస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదని అనుకోవడం పొరపాటు. ఆ విషయం తెలుసు. మనకిచ్చిన స్వేచ్ఛను పూర్తిగా వాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఏమిటంటే నేను విమర్శిస్తున్నారని అంటారు. సభలో కూడా గొడవ అవుతుంది. కాని రాష్ట్ర

ప్రజలకు బాగా తెలుసు. విజ్ఞులైన వారికి తెలుసు, నిపుణులైన వారికి తెలుసు. మిగులు జలాలను వాడుకునే విషయంలో, ఈ కృష్ణా జల వివాదాల అవార్డు పూర్తి అయ్యేలోగా ఏ చర్యలు తీసుకున్నామో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ 11 ప్రాజెక్టు విషయంలో అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే ఈ ప్రాజెక్టుకు రూపకల్పనతోపాటు పనుల పురోగతిన ఉన్న విషయాలు గుర్తు చేస్తున్నాను. గతంలో 20 సంవత్సరాలు ఈ అవార్డు ఉన్న నేపథ్యంలో ఏ ఒక్క రోజు కూడా ఈ స్వేచ్ఛను వాడుకుందామనే ఆలోచన ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలకు లేకపోవడమే ఈ రోజు మనకొచ్చిన కష్టాలని మీకు తెలియచేస్తున్నాను. వంశధార విషయంలో 40 సంవత్సరాల నుండి పెండింగులో ఉన్న సాంకేతికపరమైన ఇబ్బందులను పూర్తి స్థాయిలో తొలగించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనికి ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

జంధ్యావతి విషయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏషియాలోనే మొదటిసారిగా కొత్త టెక్నాలజీతో రబ్బర్‌డ్యామ్ నిర్మాణాన్ని కొనసాగించి కొంతమేరకు అయినా ఇతర రాష్ట్రాల అడ్డంకులను తొలగించే విషయం కూడా , రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా, రాష్ట్ర ప్రజలకు నీరందించే విధంగా చర్యలు తీసుకున్నాము. లెండీ విషయంలో మహారాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకున్నా ఆ ప్రాజెక్టు నిర్మాణంలో కొనసాగుతున్న విధానాన్ని తెలియ చేస్తాను. మెదక్ జిల్లాలో నారింజ వాగు, డైవర్షన్ కర్నాటక రాష్ట్రానికి మిగులు జలాలు పోయే స్కీమ్ విషయంలో పూర్తి స్థాయిలో ఇన్‌వెస్టిగేషన్ చేయించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. ఇచ్ఛంపల్లికి సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య వివిదాం నడచి అమలుకు నోచుకోలేని పరిస్థితిలో దానికి ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకున్నది. ఆదిలాబాద్‌లో కొత్త, మద్యతరహా ప్రాజెక్టు ఎల్లంపల్లి ప్రాజెక్టు, మంతెన, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా ఆ ఆయకట్టు క్రింద నిర్దేశింపబడిన ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడమే కాకుండా, త్రాగునీటి అవసరాలు తీర్చడానికి ఇతర రాష్ట్రాల అభ్యంతరాలకు లోబడి కాకుండా, నీటిని సమీక్షించే విధంగా కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చాలా కష్టతరం అయినవని అవి సాధ్యం కావడానికి చాలా సమయం పడుతుంది. వెంటనే ఈ కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తెస్తాను. అక్రమ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు కూడా ఆలస్యం చేయకుండా చేస్తున్న కార్యక్రమాలు మీ దృష్టికి తీసుకువచ్చాను. వివాదాల విషయంలో ఉన్న ప్రాజెక్టు ఆలస్యం చేయకుండా జలయజ్ఞంలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలు మీ దృష్టికి తెచ్చాను. మిగతా వాటిలో ట్రిబ్యునల్ విషయంలో ఇంకేమైనా సూచనలు ఇస్తారని అనుకున్నాను. ఇవ్వలేదు. దీనికంతటికీ మరో కారణం ఉంది. సమావేశాలలో చివరి రోజు కావడం వల్ల అక్రమ నిర్మాణాల విషయంలో ప్రతిపక్షాలు, ప్రజలకు ఏమి చేయలేదనుకుంటారని ఈ వివాదం తీసుకువచ్చారు. నేను మీ ముందు ధైర్యంగా నించున్నాను. మేము చేసిన పనులలో పొరపాటు ఏమిటి? ఇంకా ఏమైనా చేయవలసి ఉంటే చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా సలహాలు ఇస్తే నేను ఖచ్చితంగా అమలు చేసే వాడిని. ఒకవైపు మిగులు జలాల స్వేచ్ఛ ఉండి కూడా వాడుకోలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంటే, ఆ రోజున్న రాష్ట్ర ప్రభుత్వం ఆల్‌మట్టి విషయంలో ఏమి చేశారు?

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

వారు ఈ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు. మేము ఆపకపోతే నీళ్లు లేవు. ఈ రాష్ట్ర ప్రజలను కాపాడలేకపోయారు. మమ్ములను ప్రజలు నమ్మారు. ప్రజలు మిమ్ములను నమ్మరు. మేము చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆల్‌మట్టి విషయంలో 512 టిఎమ్‌సిలకు కేవలం 119 టిఎమ్‌సిల నీటిని వాడుకోవలసి వచ్చింది. 1978లోనే కేంద్ర జల సంఘం కేవలం 119 టిఎమ్‌సిలకు అనుమతి ఇస్తే దానిని వీరి

పరిపాలనలో నిర్లక్ష్యం కారణంగా పట్టించుకోని కారణంగా 519 అడుగులకు తీసుకుపోయారు. ముఖ్యమంత్రుల కమిటీ వేశాము. ముఖ్యమంత్రులు సాంకేతిక నిపుణుల కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టును సుప్రీంకోర్టులో వేస్తే మన రాష్ట్రం తల ఊపింది. అందుకే 524 కాకుండా 519 అయిందని చెప్పే దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఈ రాష్ట్ర ప్రయోజనాలకు గండి కొట్టారు. రాష్ట్ర ప్రజలను కాపాడలేకపోయారు. ఆరోజు ముఖ్యమంత్రుల కమిటీ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి చట్టబద్ధత లేదు. దానికి లీగాలిటీ లేదు. కేవలం అది రాజకీయ కోణంలో తమ వంతు పాత్రను పోషించే విధంగా, ఈ రాష్ట్రానికి దాసోహం చేసే విధంగా రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి 119 టిఎమ్‌సిలకు 178 టిఎమ్‌సిలు వాడుకునే విధంగా అంగీకరించారు. ఆ విధంగా అంగీకరిస్తే అంగీకరించారు. సుప్రీంకోర్టులో రివిజన్ పిటిషన్ వేయడానికి ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఉంది. కాని, ఏమి చర్యలు తీసుకోలేదు. ఆరోపణలతో సాధిద్దామని కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు అంతర్ రాష్ట్ర జల వివాదాల విషయంలో, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో మొదటి రోజు నుండి ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ అక్రమ నిర్మాణాలను గుర్తిస్తున్నాము. అక్రమ నిర్మాణాల గురించి కేంద్ర ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళుతున్నామని సభ్యులకు, ప్రజలకు తెలియ చేస్తున్నాను. శాటిలైట్ ఇమేజ్‌తో, మన రాష్ట్ర పర్యటనలతో ఈ అక్రమ నిర్మాణాల గురించి తెలుసుకున్నాము. గతంలో ఎక్కడా ఏమీ చేయలేదు. కృష్ణపైన కర్నాటక రాష్ట్రం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టులను 1992, 1993లో ప్రారంభం చేశాయి. అక్రమ ప్రాజెక్టుల గురించి 2003 వరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ఒక్క అభ్యంతరం కూడా రాలేదని మీకు తెలియ చేస్తున్నాను. 55 ప్రాజెక్టులు కడుతున్నారని మొన్న అక్కడికి వెళ్లి వచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు మూసుకుందని అన్నారు. వారు అధికారంలో ఉన్నన్ని రోజులు కళ్లు మూసుకుని ఆనాడు ఏమీ చేయలేక, ప్రతిపక్షంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయడం లేదని అంటున్నారు.

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

మార్కండేయ 1992లో, హిప్పర్గి 1993లో , భీమా 1993లో అదే విధంగా భీమా రివర్ మీద 2002లో బరాజెస్, అప్రతి ష్ట బాలకుదిరి-బిలో 9, బాలహట్టి, కురునగిరి, ఘటప్రభలో 2004 నాటికి పూర్తి అయ్యాయి. 2004 నాటికి కౌలూరు, బీరనూరు, జలరగిడి, అహుజా, చిడ్పూరు, అలిగే, కానాపూర్, బాకూరు, ముబర్‌వాడే, కదిరి ప్రాజెక్టుతోబాటు గట్టూరు, లాహోరు, హెద్దలహళ్లి, ఈ రకమైన ప్రాజెక్టు అన్నీ 2003 నాటికి పూర్తి అయ్యాయి..

మ 12.10

అధ్యక్షా, ముకుంద, మీరాబహల్, మల్కేడ్, ముద్దుబాల్, ముట్టగ, బంకూర్, ఇంగళిగి ఈ ప్రాజెక్టులన్నీ కూడా 2004 నాటికే పూర్తయిన విషయాన్ని మొన్న వాళ్లు చూసి వచ్చారు. కానీ ఇవన్నీ కూడా 2004 నాటికే పూర్తయ్యాయి. ఏ ఒక్క రోజు కూడా ఈ ప్రాజెక్టుల మీద కర్నాటకను అడ్డుకున్నది గానీ, ఆక్షేపణ తెలియజేసింది గానీ లేనే లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ఏదేమైనా ఈ రాష్ట్ర ప్రజలకు మీరందరూ కలసి ఇప్పుడు మాట్లాడిన విధంగా సహకరించి ఒక్క మాట మీద నిలబడి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడమే కాకుండా న్యాయస్థానంలో పోరాటాలకు సహకరించవలసిందిగా మిమ్ములను అభ్యర్థిస్తూ ఈ విషయంలో ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం ఇగో లేనే లేదని, ఏదైనా వుంటే అది......

( అంతరాయం )

అదే విధంగా ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో తీర్మానం ప్రవేశ పెడుతున్నారు. తీర్మానం విషయంలో గౌరవ సభ్యులు ఒకరి ద్వారా సూచన వచ్చింది. ఆల్ పార్టీ డెలిగేషన్‌ను తీసుకెళ్లడానికి కూడా వచ్చిన సూచనలకు ఇప్ప టికే నేను సమాధానం చెప్పాను. వారి సూచనలు, సలహాలు తీసుకొనడానికి ఈ ప్రభుత్వానికి ఏ విధమైన బేష జాలు లేవు. సాంకేతిక పరంగా గానీ, చట్టపరంగా గానీ, రాజ్యాంగ బద్ధంగా గానీ, పరిపాలనా పరంగా గానీ మేము చేసే ప్రయత్నాలకు ఇదమిద్ధంగా, ఇతోధికంగా ఏవైనా సూచనలు చేసినట్లయితే తప్పనిసరిగా వారి సూచ నలను, వారిని గౌరవించి కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని రాష్ట్ర ప్రజలను కాపాడడానికై తప్పనిసరిగా మీతోబాటుగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రి గారిది అయిన తరువాత I will give you opportunity for seeking clarification. కూర్చోండి.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, కర్నాటక, మహారాష్ట్రలు కడుతున్న చట్ట విరుద్ధమైన ప్రాజెక్టుల విషయంలో సుదీర్ఘమైన చర్చలో భాగంగా ప్రతిపక్ష పార్టీల నుంచి వచ్చిన సూచనల మేరకు...

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియంను చుట్టుముట్టి సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. DEPUTY SPEAKER : Don't come to the Podium. దయచేసి మీరు పోడియం దగ్గరకు రావద్దు, కూర్చోండి. ముఖ్యమంత్రి గారిది అయిపోయిన తరువాత మీకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తానని మొదటి నుండీ చెబుతున్నాను కదా. దయచేసి కూర్చోండి. When the Leader of the House is speaking, all of you should give respect. మీరు కూర్చోండి దయచేసి, please sit down. ఎందుకంటే సిస్టం అది కాదు కదా, తెలియకుండా అట్లా మాట్లాడవద్దు. తెలియకుండా దయచేసి మీరట్లా మాట్లాడవద్దు. ముఖ్య మంత్రి గారు మాట్లాడిన తరువాత నేను మీకు అవకాశం ఇస్తాను. మినిష్టరు గారిని క్లారిఫికేషన్స్ అప్పుడు అడ గండి. We are not closing the issue. కూర్చోండి, దయచేసి కూర్చోండి. Please go back. I am repeating once again. The subject is not being closed. I will give you opportunity. కూర్చోండి మీరు, ఇంతకంటే మీకేమి చెప్పనండి, దయచేసి కూర్చోండి.

డా. కె. రోశయ్య : మాట్లాడేటప్పుడు గౌరవ సభ్యులు ఒక మాట అన్నారు. ముఖ్యమంత్రి గారు వుంటే బాగుండేదని కూడా అటు నుండి సూచన వచ్చింది. వారు అవతల కౌన్సిల్‌లో బిజినెస్ అటెండ్ అవుతు న్నారంటే అక్కడ ఎక్కువ ఇంపార్టెంటా, ఇక్కడ ఇంపార్టెంటా అని కూడా అన్నారు. మేము ఏమీ పట్టించుకో కుండా ముఖ్యమంత్రి గారు అక్కడి బిజినెస్ చేసుకొని త్వరగా రండి అని కబురు పెట్టాము. ఇందాక చెప్పినటు వంటి మాటలు ఏమిటి? కృష్ణా, గోదావరి నదుల పైన ఎగువ ప్రాంతములో కడుతున్నటువంటి అక్రమ ప్రాజెక్టు లను సుప్రీం కోర్టు చెప్పినా కూడా ఆగకుండా నిర్మాణం చేస్తున్నారు. ఈ హౌస్‌లో యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేస్తే బాగుంటుందని అన్నారు. ఆ రిజల్యూషన్ చేయడానికి ముఖ్యమంత్రి గారు వచ్చి రిజల్యూషన్ చదు వుతూ వుంటే.....

( అంతరాయం )

సర్, ఇదేమిటో నాకు అర్థం కావడం లేదు. సమస్య పరంగా ప్రయత్నం చేయడం కాదు మీకు కావలసింది, పబ్లిసిటీ కావాలి. ముఖ్యమంత్రి గారు సభా నాయకుడిగా మీరడిగితే చేసినట్లు కావాలి, తీర్మానం చేసిపెడితే మీరు కోరిన విధంగా ఇదెక్కడి రభసో నాకు అర్థం కావడం లేదు. వారు తీర్మానాన్ని పెట్టమని మీరడిగారు. మరలా ఇప్పుడు తీర్మానం ప్రతిపాదించే దానికి తయారైతే అది వద్దంటారా? ఏం పద్ధతండీ ఇది?

( తెలుగు దేశం పార్టీ సభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టి సభకు అంతరాయం కలుగజేయసాగారు )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సభా సాంప్రదాయాలు మీరందరూ కూడా తెలుసుకోవాలి. ఈ విధంగా మీరు ప్రవర్తించకండి, దయచేసి మీరు కూర్చోండి. That is not correct. I don't want name you. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. I don't want name the Members. కూర్చోండి మీరు. Please sit down. మీరు కూర్చోండి, మీరు వెళ్లి అక్కడ కూర్చోండి. ముఖ్యమంత్రి గారిది ముందు మీరు వినండి.

డా.యన్. జనార్ధన రెడ్డి : ముఖ్యమంత్రి గారి సమాధానం తరువాత పెట్టమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : 30 రోజులు సభ ఈ విధంగానే జరిగింది. చివరి రోజున కూడా మనం అట్లాగే జరిపించుకుందామంటే అది చాలా దురదృష్టకరం.

శ్రీ ఇ. దయాకరరావు : స్పీకర్ సర్, రెండు సూచనలు చెబుతాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నేను మీకు క్లారిఫికేషన్‌కు ఖచ్చితంగా అవకాశం ఇస్తాను. ముఖ్యమంత్రి గారిది అయిపోయిన తరువాత I will give you, please sit down. కూర్చోండి, నేను మీకు క్లారిఫికేషన్ ఖచ్చితంగా ఇస్తాను.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇవాల్టి చర్చలో ప్రతిపక్ష సభ్యులు చాలా మంది మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఈ సమస్య పైన ఒక ఏకగ్రీవ తీర్మానం చేస్తే బాగుంటుందనే సలహా ఇచ్చారు. ప్రభుత్వానికి ఏ విధమైన బేషజాలు లేవు. మంచి కార్యక్రమం చేయడానికి ప్రభుత్వంతో సహకరించడానికి ముందుకు వచ్చినప్పుడు తప్పకుండా సహృదయంతో ప్రభుత్వం స్వీకరిస్తుంది. మేము చేస్తున్న వత్తిడికి, మేము చేస్తున్న కార్యక్రమాలకు ఇది పూర్తిగా తోడ్పడుతుంది. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. దానితోబాటుగానే ఈ అఖిల పక్షానికి సంబంధించిన పార్లమెంటు సభ్యులతో ఒకటి,రెండు సార్లు ప్రధాన మంత్రి గారిని కలవడం జరిగింది. నేను ప్రభుత్వం తరపున చాలాసార్లు, రెండు మూడు సార్లు సంబంధిత మంత్రులతో, ప్రధాన మంత్రితో కూడా మాట్లాడడం జరిగింది. మళ్లీ కూడా అఖిలపక్షానికి ఎప్పుడైనా అవకాశం వున్నప్పుడు ప్రైం మినిష్టరు సమయాన్ని బట్టి నేను గాని, నాకు వీలుకాకపోతే మా మంత్రి గారిని తప్పకుండా అఖిలపక్షాన్ని తీసుకుపోయే విషయంలో దానికి పూర్తిగా సిద్ధమే. ఇందులో బేషజాలకు వుండవలసిన అవసరం మాకేమి వున్నది. తప్పకుండా మీ అందరి సంపూర్ణ సహకారాన్ని కోరుతున్నాము. ఇందులో ఏ మాత్రం తేడా వుండదు. సో, సభ అనుమతిస్తే, మీరు అనుమతిస్తే, మీ అనుమతితో రిజల్యూషన్ చదువుతాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

## ప్రభుత్వ తీర్మానము
## మన రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం గురించి

MR. DEPUTY SPEAKER : Let us listen him first.

DR Y.S. RAJASEKHARA REDDY : Sir I beg to move:

"That the States of Maharashtra and Karnataka are constructing several Irrigation Projects illegally beyond their entitlement of water. They are constructing Babli Project even in Cviolation of the Supreme Court Orders. This House therefore, unanimously resolves to condemn the action of the States of Maharashtra and Karnataka. This House also unanimously resolves to request the Government of India to impress upon the States not to violate the inter-State Agreement and stop illegal construction of the Projects immediately."

MR. DEPUTY SPEAKER: Motion moved.

( అంతరాయం )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కూర్చోండి, ఆయన మాట్లాడాక I will give you. Only one Member from each Party,

డా. యన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): ఒక్క మెంబర్ అంటే ఎట్లా సార్ ఇది? ఇది చాలా పెద్ద సీరియస్ ఇష్యూ, అంతా మీరు చెప్పినట్లుగా కావాలంటే ఎట్లా?

( అంతరాయం )

మ.12.20

పొన్నాల లక్ష్మయ్య గారు చాలా చక్కగా మాట్లాడారు. వారు వాస్తవాలను అప్పుడప్పుడూ మరచిపోతుంటారు. ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉండడం చాలా సంతోషం. బచావత్ అవార్డు ప్రకారం అరవై టి.యం.సిల నీటిని మాత్రమే వాళ్లు వాడుకోవాలి. మహారాష్ట్రకు సంబంధించి జైక్వాడి ప్రాజెక్టు నుండి ఎస్.ఆర్.ఎస్.పి వరకూ అరవై టి.యం.సిల నీటినే వాడుకోవాలి. అరవై టి.యం.సిల కంటే వాళ్లు అదనంగా వాడుకుంటున్నారు. నేను ఈ విషయం గురించి గతంలో కూడా అడిగాను. వాళ్లు అదనంగా ఎంత నీటిని వాడుకుంటున్నారు, ఈ విషయంలో మీ దగ్గర రిపోర్ట్ ఏదైనా ఉందా? అక్రమ ప్రాజెక్టుల గురించి రిపోర్ట్ ఇచ్చారు. 12 నుండి 16 ప్రాజెక్టులు కట్టారని అన్నారు. ఇంకా ఒకటి, రెండు ప్రాజెక్టులను గురించి వారు మరచిపోయారు. నాందేడు జిల్లాలో ఉమ్రీద్ తాలుకాలోని బెలగామ్ దగ్గర ఒక ప్రాజెక్టుకు 135 కోట్ల రూపాయలతో అయిదారు రోజుల క్రితం ఒక టెండరును పిలిచారు. అంతేకాకుండా ఇంకొక దానికి అరవై కోట్ల రూపాయలతో టెండరు పిలిచారు. వాళ్లు పది, పన్నెండు టి.యం.సిల నీటికి వాడుకోడానికే ఈ ప్రాజెక్టులను కడుతున్నామని చెబుతున్నారు. వాళ్లు ఎన్ని టి.యం.సిల నీటిని వాడుకోడానికి ఆ ప్రాజెక్టులను కడుతున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ ప్రాజెక్టులు ఆల్‌రెడీ కంప్లీట్ అయ్యాయి. మా లెక్క ప్రకారం 450 చదరపు

కిలోమీటర్ల పొడువున ఇరవై కిలోమీటర్ల చొప్పున ఒక ప్రాజెక్టును కట్టారు. ఒక్క చుక్క నీరు కూడా ఆ ప్రాజెక్టును దాటి ఇక్కడికి రాకుండా, వారు ఎన్ని టి.యం.సిల నీటిని వాడుకునే అవకాశం ఉంది. మీరు రిపోర్ట్ తెప్పించుకున్నారా? అక్కడ ఎన్ని లిఫ్ట్‌లను పెట్టారో తెలుసుకున్నారా? మీరు బాగా తెలివైనవారు. మీరు బాగా కష్టపడుతున్నారు. ఈ వివరాలు చెప్పాలి. ముఖ్యమంత్రి గారు వినాలి. ముఖ్యమంత్రి గారు, లక్ష్మయ్య గారు బాగా పనిచేస్తున్నారని అనుకుంటున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద 18 లక్షల ఎకరాలు సాగవుతున్నాయి. ఇప్పుడు లక్ష కోట్ల రూపాయలు పెట్టినా అలాంటి ప్రాజెక్ట్ రాదు. 18 లక్షల ఎకరాలు ఇప్పుడు ఎడారి కాబోతుంది. అయిదు సంవత్సరాల నుండి మీకు వివిధ స్థాయిల్లో రిప్రజెంటేషన్స్ ఇస్తున్నాము. మీరు కూడా వివిధ స్థాయిల్లో పైకి రిప్రజెంటేషన్స్ పంపిస్తున్నారు. పొరపాటు ఎక్కడ జరిగింది? ఒక బాబ్లీ ప్రాజెక్టుకు సంబంధించి 09.09.2004న భూమి పూజ మొదలుపెట్టారు. అప్పుడే మీ దృష్టికి తీసుకొచ్చాము. అప్పటి నుండీ మీ దృష్టికి తీసుకొస్తూనే ఉన్నాము. బాబ్లీ ప్రాజెక్టు కట్టడం పూర్తి అయ్యింది. 16 ప్రాజెక్టులు కూడా కట్టడం పూర్తి అయ్యాయి. మాకు చిత్తశుద్ధి ఉందని లక్ష్మయ్య గారు గొప్పగా చెప్పుకుంటున్నారు. Aurangabad జైలులో మేము ఉంటే, ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సి.ఇ వద్ద నుండి ఒక లెటర్ తీసుకొచ్చారు. ఆ అక్రమ ప్రాజెక్టులను ఆపండి అన్నప్పుడు మేము జైలు నుండి బయటకి వచ్చాము. మేమందరం జైలులో ఉన్నాము. మహారాష్ట్రతో మీకు సంబంధం లేదు. మన రాష్ట్రానికి వచ్చి పోలీసులు విపరీతంగా మమ్మల్ని కొట్టారు. కాళ్లు, చేతులు విరిగాయి. రక్తంతో మేము అందరం అప్పటి హోం మినిస్టర్ అయిన జానారెడ్డి గారికి చూపిస్తే వారు ఏ విధమైన యాక్షన్ తీసుకోలేదు. ముఖ్యమంత్రి గారు ఈనాడు తీర్మానం చేశారు. నేను సబ్జక్ట్ నుండి డీవియేట్ కావడం లేదు. మీరు వాస్తవాలు చెప్పండి. ఎదురు దాడి చేసే ప్రయత్నాన్ని ఆపండి. ఇది రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం. అయిదు సంవత్సరాల నుండి వివిధ స్థాయిలలో రిప్రజెంటేషన్లు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇది ఆపదలచుకుంటే పెద్ద పని కాదు. బచావత్ అవార్డు ప్రకారం మనకు హక్కు ఉంది. మన హక్కులను కాపాడుకోవాలి. బాబ్లీ ప్రాజెక్టు విషయంలో సుప్రీంకోర్టు ఎందుకు ఆపలేకపోయిందన్న దానికి చాలా ఆధారాలున్నాయి. మీరు అయిదుగురు అడ్వకేట్లను పెట్టారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఒక్క అడ్వొకేట్‌ని పెట్టింది. ముఖ్యమంత్రి గారు అన్నట్లు మన అడ్వకేట్లు ఫెయిల్ అయ్యారు. మీరు ఏమి చేస్తున్నారని మందలించడం జరిగింది. ముఖ్యమంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్‌ని చూపిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మళ్లీ డిబేట్‌లోకి వెళ్తే కష్టం. కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ ఇ. దయాకర్ రావు: "తాగునీరు ఇస్తే తప్పా ", ఇది కాంగ్రెస్ పార్టీ వాళ్ల స్టేట్‌మెంట్. మాకు కష్టం లేకపోతే బాబ్లీ ప్రాజెక్టును అంగీకరిస్తాము. వెంకటేశ్వర రావు గారు ఇచ్చారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, అక్రమ ప్రాజెక్టుల గురించి ఈ సభలో ఉన్నటువంటి వారికి భేదాభిప్రాయాలు లేవు. ఇప్పటి వరకూ చర్చ జరిగింది. గౌరవ మంత్రివర్యులు స్పష్టంగా సమాధానం చెప్పారు. సభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీ సభ్యులందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి జలవనరుల గురించి ఒక రిజల్యూషన్ చేస్తే బాగుంటుందని చెబితే, ముఖ్యమంత్రి గారు పెద్ద మనసు చేసుకొని రిజల్యూషన్‌ని మూవ్ చేశారు. ఆ రిజల్యూషన్ మీద గౌరవ సభ్యులు మాట్లాడితే బాగుంటుంది. మళ్లీ చర్చలోకి వెళ్తే ఎట్లా? నదీజలాల మీద వారికే ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారు. వాళ్లు పరిపాలన చేసిన సమయంలో నదీజలాల గురించి, ప్రాజెక్టుల గురించి ఏ విధంగా చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసు. సభలో ఉన్నటువంటి అందరికీ తెలుసు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, .........

డా.ఎన్. జనార్థన్‌రెడ్డి (మైక్ లేకుండా): సార్, మేము మాట్లాడేటప్పుడు మీరు మధ్యలో అటువైపు నుండి ఇద్దరిద్దరి చేత మాట్లాడిస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య: జనార్థన రెడ్డి గారూ, కోపగించబాకండి. మేము పర్మిషన్ తీసుకొని మాట్లాడాలి. మీరు మాట్లాడడానికి ఏ విధమైన పర్మిషన్ అవసరం లేదు.

డా.ఎన్. జనార్థన్‌రెడ్డి (మైక్ లేకుండా): మాకు పర్మిషన్ ఇవ్వలేదు.

శ్రీ కె. రోశయ్య : అసలు మీకెందుకు పర్మిషన్? జనార్థన్ రెడ్డి గారూ, మీరు చాలా గౌరవనీయులు. మీకు సొంత పర్మిషన్ ఉంటుంది. మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు continuous గా మాట్లాడుతూనే ఉంటున్నారు. మీకు ఎవరి పర్మిషన్ కావాలి?

అధ్యక్షా, ఈ ఇష్యూ పైన అందరికీ ఆందోళన ఉంది. దీని మీద మాట్లాడవలసిన వారు మాట్లాడారు. ఉదయం 8.30 నుండి 9.30 వరకూ క్వశ్చన్ అవర్, ఉదయం 9.30 నుండి 10.30 వరకూ ఈ ఇష్యూని టేకప్ చేద్దాము తరువాత అప్రాప్రియేషన్ బిల్ గురించి డిస్కస్ చేద్దామని అనుకున్నాము. సార్ ఇప్పుడు మధ్యాహ్నం 12.30 అయ్యింది. అంటే మనల్ని మనం కంట్రోల్ చేసుకోవడం సాధ్యం కాక ఒక గంట అతిక్రమించింది. ఇన్ని ప్రాజెక్టులు కడుతుంటే, సభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తే బాగుంటుందని అంటే, ఆ తీర్మానాన్ని సంబంధిత మంత్రో లేక నేనో ప్రవేశపెట్టకుండా ముఖ్యమంత్రి గారిని, మీరే ప్రవేశపెడితే బాగుంటుంది, దానికి ఇంపార్టెన్స్ ఉంటుందని రిక్వస్ట్ చేశాము. వారు వచ్చి, ప్రవేశపెట్టారు. సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తరువాత మళ్లీ దానిపైన చర్చ ఏమిటి అధ్యక్షా? దయాకర్ రావు గారూ, మీ దగ్గర సమాచారం ఉంటే, మీరు వేరే విధంగా గవర్నమెంట్‌కి పంపించండి.

(అంతరాయం)

సార్ ఏమిటిది? ప్రాజెక్టులు కడుతుంటే ఆపలేదని అంటారు. స్పీకర్ గారి అనుమతి తీసుకుని మేము మాట్లాడుతున్నాము. అసలు మిమ్మల్ని ఆపలేకపోతున్నాము.

మ.12.30

మీ ఇష్టం. ఏమి పద్ధతండీ ఇది? నేనేమంటున్నానంటే దయాకరరావుగారిని, గౌరవ పూర్వకంగా తమ దగ్గర అదనపు సమాచారం ఏదైనా ఉంటే, ఆ సమాచారం మన రాష్ట్ర వాదనను బలపరచే విధంగా ఉంటే దయచేసి always you have got the freedom. మీరు పంపించండి. ఆ సమాచారాన్ని కూడా ఉపయోగించుకొని మన కేసు ఇంకా బలంగా వాదించడంకోసం ప్రయత్నం చేద్దాం. మనలో మనం వాదులాడుకోవడం ద్వారా బయటివారికి మనలో ఐక్యత లేదని, ఏకగ్రీవంగా తీర్మానం చేసుకోవడంలో కూడా విఫలమయ్యారని, చేయలేకపోయారని, ఒకరిని ఒకరు విమర్శించుకుంటున్నారనే అప్రతిష్టాకరమైన మాటరాకుండా చూడమని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : Please conclude in one minute. Please conclude.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు (పాలకుర్తి)ః అధ్యక్షా, నామీద దయ ఉంచండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః నేను మీ పార్టీకి ఇచ్చిన టైంకన్నా ఎక్కువ మాట్లాడారు. సమయాన్ని బట్టి మనం నడుచుకుంటూ వెళ్లాలి. దయచేసి ముగించండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు ః అధ్యక్షా, రోశయ్యగారు పెద్దలు, మంచి సూచనలు చెప్పారు. లక్ష్మయ్యగారు ఎదురుదాడి చేసినపుడు మీరు చెప్పి ఉంటే నేను చాలా సంతోషపడేవాడిని. వారు చేతులు, కాళ్లు ఊపుకుంటూ మాట్లాడారు. ఎందుకు ఊపారో నాకు, సభలో ఎవరికీ అర్థం కాలేదు. నేను నేరుగా విషయాన్ని అడుగుతున్నాను. మీరు సుప్రీంకోర్టులో ఫెయిలయ్యారని అడగదలచుకోలేదు. అయిదు సంవత్సరాల ఏమీ చేయలేకపోయారని అడగదలచుకోలేదు. నేను చేతులెత్తి మొక్కుతున్నాను. ముఖ్యమంత్రిగారు సభలో తీర్మానం ప్రవేశాపెట్టారు. ఒక్క బాబ్లీ ప్రాజెక్టుమీద మాత్రమే సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఆ ప్రాజెక్టు కట్టడాలను ఆపే ప్రయత్నం చేశారు. బాబ్లీ ప్రాజెక్టు మాత్రమే కాకుండా మహరాష్ట్ర ప్రభుత్వం మరో పదహారు ప్రాజెక్టులను అక్రమంగా నిర్మిస్తుంది. కర్ణాటక నిర్మిస్తున్న 55 ప్రాజెక్టుల విషయం కూడా స్పెసిఫిక్‌గా మీరు పేర్లతో సహా చెప్పండి.. ప్రతి ప్రాజెక్టుకు ఎంత నీటిని నిల్వ చేయడానికి అనుమతి తీసుకున్నారు? ఎంత నీరు వాడుకుంటున్నారు?

MR.DEPUTY SPEAKER: Maharashtra and Karnataka are constructing several Irrigation Projects illegally అని మొదటి లైన్‌లోనే స్పెసిఫిక్‌గా ఉంది. తొందరగా ముగించండి. I am only trying to facilitate the Member. Please complete.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు ః అధ్యక్షా, ప్రధాన మంత్రిగారి దగ్గరకు మీరు అన్ని పార్టీల డెలిగేషన్‌ను తీసుకవెళ్లాలని చెప్పాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః అది ఒప్పుకున్నారు కదా.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. లక్ష్మయ్యగారు అఖిల పక్షాన్ని తీసుకవెళితే పరిష్కారమయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు, వారితోబాటు సంబంధిత అధికారులందరూ కలసి రెప్రజెంట్ చేశారు. ప్రధానమంత్రికి కూడా రెప్రజెంటేషన్స్ మీరు వెళ్లి ఇచ్చారు. ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ప్రధానమంత్రిగారిని కలిసినట్లు ప్రెస్ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. బాబ్లీతో సహా 12 ప్రాజెక్టులకు ఆపమని రెప్రజెంటేషన్లు ఇచ్చామని చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః దయాకరరావుగారూ, కంప్లీట్ చేయండి. లేదంటే, I will withdraw the mike. Please complete.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు ః అధ్యక్షా, అదే చెబుతున్నాను. ప్రధానమంత్రిగారు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను, రెండు రాష్ట్రాల అధికారులను పిలిచి చర్చించి చేద్దామని చేస్తే ఆగుతుంది తప్ప.......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దయాకరరావుగారూ, ఆపండి ఇక.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : అధ్యక్షా, ఒక్క నిమిషం వినండి. తొమ్మిదవ తేదీనాడు సుప్రీంకోర్టులో కేసు ఉంది.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Any additional information you have, you give it to the Government. We have gone one hour over the agreed time. దయచేసి కూర్చోండి.

డా.నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, కంప్లీట్ చేయడానికి దయచేసి రెండు నిమిషాల సమయం ఇవ్వండి.

MR.DEPUTYSPEAKER: I am requesting you several times to conclude. You cannot hijack the time of the House like this. అలా చేయడం కరెక్ట్ కాదండీ. క్లారిఫికేషన్స్ సమయంలో మీరు ఉపన్యాసాలు చేస్తే ఎట్లా? కూర్చోండి.

డా.నాగం జనార్ధనరెడ్డి : స్పీకర్ సార్.................. కంక్లూడ్ చేయనివ్వండి.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You are not cooperating. నేను పదే పదే మీకు విజ్ఞప్తి చేసాను. అయినా కానీ మీరు..................

(అంతరాయం)

It is very unfortunate. ఈ విధంగా సభా సమయాన్ని వినియోగించుకోవడం కరెక్ట్ కాదు.

(అంతరాయం)

(శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలని కోరసాగారు)

I will give you only if you conclude. Please conclude.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : అధ్యక్షా, అదే చెబుతున్నాను. ఇపుడు కేసు సుప్రీంకోర్టులో ఉంది. మీకు కొన్ని ఆధారాలు పంపిస్తున్నాను. మహారాష్ట్ర నిర్మిస్తున్న ప్రాజెక్టుల ఫోటోలు, సీడీలతో సహా మొత్తం డీటైల్స్ ఉన్నాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మంత్రిగారు అవే కదా కోరింది.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : వాటిని సుప్రీంకోర్టులో వేయడానికి మన రాష్ట్రం నుంచి ఒక అడ్వకేట్‌ను కూడా పంపించాం. సుప్రీంకోర్టులో ఆ ఆధారాలన్నింటిని అందజేయడానికి మీ దగ్గర పెట్టడం జరుగుతుంది. మహారాష్ట్రలో నిర్మిస్తున్న ప్రాజెక్టులన్నింటిని గురించి కేంద్రంతో చర్చించడానికి ప్రతిపక్ష నాయకులను కూడా మహారాష్ట్రకు తీసుకెళ్లి చూపించే ఏర్పాటుచేయాలి. ఆవిధంగా చూపించడంవలన వారికి కూడా అవగాహన

పెరుగుతుంది. ఆ విధంగా చేస్తే బాగుండేది, కానీ అలా చేయలేదు. మహారాష్ట్రలో ప్రాజెక్టులకు చూసేందుకు అన్ని పార్టీల వారిని తీసుకవెళ్లే ఏర్పాటు ఎందుకు చేయలేకపోయారు? అన్ని పార్టీల సభ్యులతోబాటు అధికారులను కూడా పంపి ఉంటే........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దయాకరరావుగారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : అధ్యక్షా, కేంద్రంలో మీరు కేంద్ర జల వనరుల శాఖ మంత్రిగారిని కలిసి రెప్రజెంటేషన్ ఇచ్చారు. దానిపైన రిపోర్టు తీసుకరమ్మని కేంద్ర జల సంఘానికి పంపించడంతో కేంద్ర జల సంఘం అధికారులు మహారాష్ట్రకు వెళ్లారు. వారి వెంట మహారాష్ట్ర అధికారులు వెళ్లారు కానీ మన రాష్ట్ర అధికారులు కూడా వెళ్లి ఉంటే మంచి రిపోర్టు వచ్చే అవకాశం ఉండేది. వారికి మంచి మంచి సూచనలు ఇవ్వడానికి వీలుండేది. లక్ష్మయ్యగారు మహారాష్ట్ర వెళ్లడానికి భయపడ్డారు. వారు రావద్దు అంటే వెనక్కి వచ్చారు. (మైక్ ఆపివేయబడింది) .

శ్రీ ఎ.మహేశ్వరరెడ్డి (నిర్మల్): అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని ప్రజారాజ్యం పార్టీ తరపున ఏకగ్రీమంగా ఆమోదిస్తున్నాం, బలపరుస్తున్నాం. ఎందుకంటే గోదావరి నదిపై మహారాష్ట్ర పదహారు ప్రాజెక్టులు, కృష్ణా నదిపై కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 55 ప్రాజెక్టులు అక్రమంగా నిర్మిస్తుండడంద్వారా ఎగువ రాష్ట్రాలు వందల టీఎంసీల నీటిని దోచుకుంటున్నారు. అలాగే బాబ్లీతో సహా పదహారు ప్రాజెక్టులను గోదావరిపై మహారాష్ట్ర నిర్మిస్తుండడంవలన మన రాష్ట్రంలోని దాదాపు పన్నెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు నష్టం వాటిల్లే అవకాశముంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 112 టీఎంసీలు కాగా ఇసుకమేటల వల్ల ప్రస్తుత సామర్థ్యం కేవలం 82 టీఎంసీలు మాత్రమే ఉంది. బాబ్లీతో సహా పదహారు ప్రాజెక్టులద్వారా కేవలం తొమ్మిది టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేస్తున్నట్లు చెబుతున్నారు కానీ నిపుణులు చెప్పినదాని ప్రకారం దాదాపు 30 టిఎంసీల నీరు అక్కడ నిల్వ చేయడమే కాకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా, ఇతరత్రా అంతకన్నా ఎక్కువ నీటిని వాడుకునేందుకు అవకాశముండడంతో మన రాష్ట్రంలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు వచ్చే నీటిని నిరోధించగలుగుతారు. దాని పర్యవసానంగా తెలంగాణాలోని దాదాపు అయిదారు జిల్లాలలోని రైతాంగానికి సంబంధించిన భూములపై ఆ ప్రభావం పడుతుంది. ఆ భయంతో ఆయా ప్రాంతాల ప్రజలు బాధలు పడుతున్నారు. అలాంటి సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి, అవసరమైతే అన్ని పార్టీల డెలిగేషన్‌ను ఆహ్వానించి ఢిల్లీకి తీసుకవెళ్లి అక్కడ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి ఈ ప్రాజెక్టులను ఆపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాం. కానీ ఒక విషయమేమంటే, ఇపుడు తీర్మానం ప్రవేశపెట్టడం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది. మనకు కేంద్రంపై పూర్తి స్థాయిలో పట్టు ఉంది కాబట్టి ఆ రకమైన వత్తిడి తీసుకొచ్చి అయినా మహారాష్ట్ర నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను ఆపివేయడంకోసం ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీలతో కూడిన డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకవెళ్లి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచమని తెలంగాణ రాష్ట్ర సమితి పక్షాన డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి.మల్లేష్ : అధ్యక్షా, ఈరోజు చివరి నిమిషంలో ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి ఈ సభలో తీర్మానవం ప్రవేశపెట్టినందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రధానంగా చెప్పవలసింది ఏమంటే, ఒకవేళ తనకు వీలు కాకపోతే సంబంధిత మంత్రిగారిని పంపిస్తానని చెప్పారు. విశాలమైన రాష్ట్ర ప్రయోజనాలు, అందులో తెలంగాణకు సంబంధించిన ప్రత్యేక ప్రయోజనాలున్నాయి.
మ.12.40

ముఖ్యమంత్రి గారు స్వయంగా వస్తే, ఢిల్లీలో ప్రధానమంత్రిని ప్రభావితం చేసే రాష్ట్రం మనది. 32 మంది ఎంపీలను పంపిన రాష్ట్రం మనది. మన హక్కులను మనం కాపాడటానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఇది వారి వల్లనే మనకు సాధ్యమయ్యే అవకాశం ఉన్నది. అంత కంటే ముందు నా సూచన ఏమిటంటే మన రెండు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు అక్కడుండాలి. ఎక్స్‌పర్ట్‌లైన అధికారులు కూడా అందులో ఉండాలి. ముందస్తు ప్రిపరేషన్‌తో చర్చ చేయవలసిన అవసరం ఉంది. అందుకు సత్వరమే అలాంటి చర్యను చేపట్టాలి. అయితే మనకు ఒక చిక్కు ఉంటుంది. అసలు చిక్కు ఎక్కడుందంటే మహారాష్ట్రలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల వలన అక్కడి వాళ్ల అంత ముందుకు వచ్చే పరిస్థితి ఉండక పోవచ్చు. కారణం ఏమంటే ఎన్నికల వల్ల వాళ్లకు ఓట్లు కావాలి, సీట్లు కావాలి. అక్కడ ఈ ప్రెషర్ వలన ఇబ్బందికరమైన సమస్య ఉంటుంది. అందుకు ముఖ్యమంత్రి గారు ఎక్కువ చొరవ తీసుకొంటే ఈ సమస్యను సున్నితంగా పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుంది. ఇటు పక్క అయినా, అటు పక్క అయినా మా ఆందోళన అంతా ఈ ప్రాజెక్టులకు సంబంధించిన విషయంలో మన హక్కులను కాపాడటానికి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి ముఖ్యమంత్రి గారు చొరవ చాలా అవసరం ఉంటుంది. అందుకు ముఖ్యమంత్రి గారు స్పందించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు డాక్టర్, కానీ ఈ మధ్యలో ప్రాక్టీస్ చేయడం లేదు. అయితే కడుపు నొప్పి ఉందంటే తలనొప్పికి టాబ్లెట్ వేసినట్లు ఈ తీర్మానం ఉంది. ఎందుకంటే, ఈరోజు ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానంలో యుపిఏ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ గారి క్రియాశీలక మద్దతు అని రాశారు. నిన్న ఎన్‌టిపిసి–బిహెచ్ఈఎల్‌కు సంబంధించినటువంటి నోట్ ఇచ్చినప్పుడు కూడా ముఖ్యమంత్రి గారు సోనియా గాంధీ గారి సహకారంతో అని రాశారు. నేను ఈ సందర్భంగా అడిగేది, ఈ ప్రాజెక్టుల విషయంలో మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నదని ప్రభుత్వం అంగీకరిస్తున్నది. ఈ రాష్ట్రం అనేక రకాలుగా ఈ అక్రమ ప్రాజెక్టుల వల్ల నష్టపోతున్నామని ప్రభుత్వం అంగీకరిస్తున్నది కాబట్టి నేను కోరేది ఒక్కటే. ఈ విషయంలో సోనియా గాంధీ గారు జోక్యం చేసుకోవలసిన అవసరం ఉంది. నిన్న ఢిల్లీలో సోనియా గాంధీ గారితో మాట్లాడారని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు ప్రజల డబ్బుతో పేపర్ యాడ్స్ ఇస్తున్నప్పుడు సోనియా గాంధీ గారి ఫొటో వేస్తారు. బడ్జెట్ పెడుతున్నప్పుడు సోనియా గాంధీ గారి పేరు చెబుతారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానిస్తారు. ఆ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు వారితో చేయిస్తారు. మరి ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నప్పుడు సోనియా గాంధీ గారు జోక్యం చేసుకోవడంలో, ఈ రాష్ట్రానికి న్యాయం చేయడంలో ఎందుకు ముఖ్యమంత్రి గారు గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ చొరవ తీసుకోరని మీ ద్వారా అడుగుతున్నాను. అందుకే సుప్రీం కోర్టుని ఉల్లంఘిస్తూ ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో యుపిఏ ఛైర్‌పర్సన్ జోక్యం చేసుకోవలసిందిగా నేను మీకు తీర్మానంలో అమెండ్‌మెంట్స్‌ను ప్రతిపాదిస్తున్నాను. కాబట్టి ఈ తీర్మానంలో అది జోడించి ఈ తీర్మానాన్ని పాస్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. అదే విధంగా కృష్ణా నదిపైన 55, గోదావరి మీద 13 అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నాయని మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో ఉంది. ఆ ప్రాజెక్టుల పేర్లు ఈ తీర్మానంలో ఉంటే బాగుంటుంది. కృష్ణా నది మీద 55, గోదావరి మీద 13 వాటి పేర్లతో సహా ఈ తీర్మానంలో ఉంటే బాగుంటుంది. ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు అన్నీ పార్టీలకు సంబంధించిన అఖిల పక్ష నాయకుల్ని ప్రధాన మంత్రి గారి అపాయింట్‌మెంట్ తీసుకొని తీసుకు వెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. వీలయితే నేను వస్తాను అన్నారు. వీలయితే కాదు, ఇది ముఖ్యమైన సమస్య కాబట్టి జాతీయ స్థాయిలో పోరాడవలసిన సమస్య కాబట్టి ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలోనే, ఆ రకంగా అఖిల పక్షం వెళితే దానికి ఒక వెయిట్ వస్తుంది. తరువాత, ప్రధాన మంత్రి గారి లెవల్లో ముగ్గురు ముఖ్యమంత్రుల సమావేశం దానికి సంబంధించిన CWC అధికారుల సమావేశం జరగాలి. అక్కడ ఒక సమగ్రమైన చర్చ జరగటం వలన....ఎందుకంటే మీరు మొదటి ప్రాధాన్యత జలయజ్ఞం అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నారు. అందుకనే ఈ యజ్ఞం మొత్తం దీని మీద చేయండి. మీరు చేసే యజ్ఞానికి ఎక్కడి కంటే అక్కడకి వచ్చి మేము కూడా యజ్ఞం చేయటానికి సిద్ధంగా ఉన్నాం. ఇది చాలా ఇంపార్టెంట్ సమస్య. దీనికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి. అన్నీ పార్టీల వాళ్లను కలుపుకోండి. కేంద్రం మీద, CWC మీద బలమైన ఒత్తిడి తీసుకొని రావడానికి కావలసిన యజ్ఞం అంతా చేయండి. మీకు అన్ని విధాలా మేము సహకరిస్తాం.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, మొదటగా ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. దీనిలో పేర్లు గానీ, సంఖ్య గానీ ప్రస్తావించడం ఉచితం కాదు. ఎందుకంటే evolving situations లో రేపొద్దున సంఖ్య మారుతుంది. పేర్లు మారతాయి. కాబట్టి ఈ తీర్మానంలో పేర్లు, సంఖ్య పెట్టడం మంచిది కాదు. ప్రభుత్వానికి ఆలోచించే అవకాశం ఉంటే, నేను కేవలం సాంకేతికమైన చిన్న సవరణలను మాత్రమే ప్రతిపాదిస్తున్నాను. దానిలో 5 వలైనులో "this House unanimously resolves to condemn the actions" అన్నారు కానీ the illegal actions అని ఉంటే బాగుంటుంది. ఎందుకంటే నేను చాలా సాంకేతికంగానే చెబుతున్నాను. అలాగే last but one line లో " this House also resolves to request the Government of India to impress upon the States not to violate the legally binding Inter-state agreement " అన్నారు. కానీ agreements అని ఉంటే బాగుంటుంది. ఎందుకంటే కృష్ణా వాటర్స్ వేరు, గోదావరి వాటర్స్ వేరు, రెండు agreements ఉన్నాయి. దీనిలో స్పిరిట్ ఏమీ మారదు. కేవలం మనం రేపొద్దున సుప్రీం కోర్టులోనో ఇంకెక్కడన్నా ఉపయోగించుకోవడానికి ఉపయోగ పడుతుందేమో ఆలోచించండి. మీరు ఓకే అనుకుంటే అది మీరు చేయవచ్చు.

అధ్యక్షా, సోనియా గాంధీ గారి పేరో, మరొకరి పేరో ఈ తీర్మానంలో ప్రస్తావన సబబైంది కాదు. ఎందుకంటే అధికార పార్టీ వారు ఏమి చేసుకుంటారో అది చేసుకోవచ్చు కానీ మనం భారత ప్రభుత్వంతో, ఒక రాజ్యాంగ బద్ధమైన సంస్థతో డీల్ చేస్తున్నాం కానీ వ్యక్తులతో కాదు. చివరగా నేను ఇరిగేషన్ మంత్రి గారి నుంచి, ప్రభుత్వం నుంచి రెండే, రెండు క్లుప్తమైన క్లారిఫికేషన్స్ కోరుతున్నాను. మొట్ట మొదటిది అప్పర్ భీమాలోనూ, కోయినాలోనూ 120 టిఎంసీల నీటిని అప్పణంగా ఎవరికీ ఉపయోగించకుండా పశ్చిమానికి డైవర్ట్ చేసి అరేబియా సముద్రంలోకి కలుపుతున్నాం. దాన్ని ఈసారి కృష్ణా వాటర్ ట్రైబ్యునల్‌లో.... ఆ నీరు వృధా

కాకుండా, ఆ ప్రాజెక్టుల నుంచి రోజుకి 40 నుంచి 50 మిలియన్ యూనిట్ల విద్యుత్ వస్తుంది, 60 నుంచి 100 రోజుల పాటు వస్తుంది. 365 రోజులూ రాదు. మనందరికీ తెలుసు. మంత్రి గారిని దాన్ని గురించి స్పష్టంగా ఏమన్నా చర్య తీసుకొంటున్నారా? రెండవ విషయం, లిస్ట్-1 56 క్రింద భారత ప్రభుత్వానికి ఒక ట్రిబ్యునల్ ఒకసారి ఆదేశం ఇచ్చిన తరువాత మనం మళ్లీ కోర్టుకు వెళ్లటం తప్ప మరొక మార్గం లేకుండా పోతున్నది. భారత ప్రభుత్వంలో పార్లమెంటు ఒక చట్టాన్ని చేసి enforceable గా భారత ప్రభుత్వానికి అధికారం ఉండే విధంగా పార్లమెంటులో ఒక చట్టం చేస్తే రేపొద్దున అవసరమైతే 355 అధికారాన్ని ఉపయోగించి రాష్ట్రాన్ని ఆదేశించవచ్చు. ఇవాళ ఆ పరిస్థితి లేదు, కేంద్ర ప్రభుత్వం సమావేశం పెట్టి బాబూ చూడండని చెప్పటం తప్ప. అలాంటి చట్టాన్ని పెట్టటం కోసం దయచేసి రాష్ట్ర ప్రభుత్వం ఏమన్నా భారత ప్రభుత్వాన్ని కోరుతుందా? ఈ రెండూ నిర్దిష్టమైన కోరికలు నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తీర్మానంలో మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని ఆలోచించమని కోరుతున్నాను. ఈ తీర్మానంలో కృష్ణా, గోదావరి రెండూ కలిపి పెట్టారు. గోదావరికి సంబంధించి బాబ్లీ ప్రాజెక్ట్ గురించి మాత్రమే మీరు పెట్టారు. Including that, 13 ప్రాజెక్టులు కడుతున్నారు. ఇంకా 4 అదనంగా కడుతున్నారని సమాచారం వస్తున్నది. దాని పైన ఎక్కడా మెన్షన్ లేదు. ముఖ్యమంత్రి గారు కూడా వినాలి. 02.04.2004లో కృష్ణా ట్రిబ్యునల్‌లో వేశారు. ట్రిబ్యునల్ దగ్గరకి మన గవర్నమెంటు వాళ్లు వెళ్లారు. కర్ణాటక గవర్నమెంటు వాళ్లు వెళ్లారు. మహారాష్ట్ర గవర్నమెంటు వాళ్లు కూడా వెళ్లారు. Karnataka and Maharastra filed I.As., to stop A.P.Projects based on surplus water. Maharastra filed I.A. on submersion due to Almatti and Andhra Pradesh filed I.A. on illegal projects of Maharastra and Karnataka. The Tribunal after hearing the arguments of the State disposed of all the I.As., by an order dated 09.06.2006 declining the relief prayed by the States. మీరు అడిగారు, వాళ్లు ఇప్పటికే రిజెక్ట్ చేశారు. అది కూడా 09.06.2006 లో రిజెక్ట్ చేశారు. నేను ఈ రోజు ఈ సభ ద్వారా మిమ్మల్ని అడుగుతున్నాను, ఈ ట్రిబ్యునల్‌లో జరిగేటప్పుడు మీరు (గవర్నమెంటు) ఎప్పుడైనా all parties ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకున్నారా? మీరెప్పుడూ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు.

మ.12.50

అంటే మూడు రాష్ట్రాల్లో ఎంతెంత వాటర్ వాడుతున్నారో డేటా మీరు అడిగారు, వాళ్లు ఇచ్చారు. 55 ప్రాజెక్టులని మేం చెబుతున్నాం, మంత్రి గారు లిస్టులో 50 ఇచ్చారు. ఇవన్నీ కూడా మనం సంపాదించిన డేటా గాని, లేకపోతే ట్రిబ్యునల్ ద్వారా వచ్చిన, other states నుంచి వచ్చిన ఇన్ఫర్మేషన్‌కి ట్యాలీ అయ్యిందా? అవి కాకుండా ఇల్లీగల్‌గా ఏమైనా ప్రాజెక్టు వాళ్లు కడుతున్నారా? వాళ్లు క్లెయిమ్ చేసిన డేటా కంటే ఎక్కువ కడితే, దాన్ని మనం ట్రిబ్యునల్ దగ్గరకు తీసుకువెళ్లామా? దీంట్లో మనం చూస్తే 13 ప్రాజెక్టులను ఏ విధంగా తీసుకువస్తారు? ఒక్క బాబ్లీ ప్రాజెక్టుని మాత్రం మీరు తీసుకువచ్చారు. రెండవది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఈ రోజు ఈ తీర్మానంలో కృష్ణా వాటర్ అంశం తీసుకుపోయినప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మళ్లీ ట్రిబ్యునల్ దగ్గరకి పోవాలే తప్ప, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏమన్నా చేసే అవకాశం వుందా? మమ్మల్ని కూడా ఎడ్యుకేట్ చేస్తే మాక్కూడా వుపయోగపడుతుంది. ఎందుకంటే, మనం ఒక తీర్మానం పాస్ చేసేటప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి కృష్ణా ట్రిబ్యునల్ క్రొత్తగా కాన్స్టిట్యూట్ చేసిన మాట వాస్తవం అవునా, కదా? అయితే, మీరు ఆర్గ్యూ చేస్తున్నారక్కడ. ఇంకా పటిష్టంగా ఏవిధంగా ఆర్గ్యూ చేయాలి, ఏ పాయింట్స్‌లో మనం మిస్ అవుతున్నాం. ఇటీవల 55 ప్రాజెక్టు, మొత్తం bridges cum barrages అన్నీ వచ్చాయి. ఇటీవల

మొయిలీ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ – కర్ణాటక ఇల్లీగల్ ప్రాజెక్ట్సేమీ కట్టడం లేదు అని ఒక సెంట్రల్ లా మినిస్టర్‌గా ఆయనొక స్టేట్‌మెంట్ ఇచ్చారు. న్యాయసమ్మతంగానే, న్యాయంగానే కడుతున్నామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ రోజు ట్రిబ్యునల్ ఇచ్చిన తరువాత, మీరు ఏఏ ప్రాజెక్టులను ఎక్చేంజ్ చేసుకున్నారు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర. మీరు ఇంకొకటి కూడా చేసారు. అది కూడా మీరు చెప్పాలి. ఆ వార్తలన్నీ మేం పేపర్లో చూశాం. మీరు ట్రిబ్యునల్‌కు ఒక అండర్‌టేకింగ్ లెటరిచ్చారు. భవిష్యత్తులో సర్ప్లస్ వాటర్ మేము అడగం అని ఇచ్చారు. మనం కట్టే ప్రాజెక్టులన్నీ సర్ప్లస్ వాటర్‌తోనే కడుతున్నాము. ఆ సర్ప్లస్ వాటర్ మీద మేము రైట్స్ అడగమని మీరొక అఫిడవిట్ ఇచ్చారు. అది వాస్తవమా? అది వాస్తవమైనప్పుడు, దీని యొక్క రిపర్‌కషన్స్ ఏమిటి? ఇంప్లికేషన్స్ ఏమిటి? ఆ విషయాలు కూడా చెప్పి, ఈ తీర్మానాన్ని మేము సమర్థిస్తాము. తప్పకుండా ఇది పాస్ చేయాలి. అవసరమైతే మనం ఒత్తిడి తీసుకురావాలి. అమెండ్‌మెంట్స్ కూడా పెట్టి, అవసరమైతే రెండు తీర్మానాలు వేరువేరుగా పెట్టి, మీరు కృష్ణా ట్రిబ్యునల్ పెట్టినప్పుడు, ట్రిబ్యునల్‌లో వున్నప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏదైనా ఇంటర్‌ఫియర్ అయ్యి, వాళ్లేదన్నా రికమెండ్ చేస్తారా? ఆ విధంగా చేయగలుగుతామా? లేక ట్రిబ్యునల్‌ను ఇంకా ఎఫెక్టివ్‌గా పెడతారా? గోదావరిపైన వచ్చిన బాబ్లీ, అదిగాకుండా 13 other projects, మళ్లా 4 క్రొత్త ప్రాజెక్టులు కడుతున్నారు. అవన్నీ స్టాప్ చేయడం కోసం గట్టిగా మనం ఏం ఒత్తిడి తేగలుగుతామో అది కూడా హైలైట్ చేస్తే బాగుంటుంది ముఖ్యమంత్రి గారు.. మేమందరం మాట్లాడినాము. అప్పుడు మీరు లేరు. మీరు వస్తూనే తీర్మానం ప్రవేశపెట్టారు. మేం మనస్ఫూర్తిగా ఇక్కడ రాజకీయాలకంటే అతీతంగా మన హక్కులను మనం కాపాడుకోవాల్సిన అవసరం వుంది. మేం హోల్ హార్టెడ్‌గా గవర్నమెంట్‌లో మీరున్నారు కాబట్టి, మహారాష్ట్రలో మీ గవర్నమెంట్ వుంది, ఢిల్లీలో మీ గవర్నమెంట్ వుంది. ఈ రోజు ఒక విధంగా ఆలోచిస్తే, మహారాష్ట్ర మొత్తం బాబ్లీపైనైతే, 5 హెచ్‌పి మోటార్ ఒకటి పెడితే, ఆ పక్కా, ఈ పక్కా 1 క్యూసెక్కు వాటర్ డిశ్చార్జి చేస్తుంది. 10 వేలు పెడితే, పదివేల క్యూసెక్కులు పోతుందంటే, ఒక్క దినానికి ఒక టిఎంసీ నీళ్లు వాడుకునే విధంగా వాళ్లు ఇల్లీగల్‌గా పంప్‌సెట్లు పెట్టి వాటర్‌నంతా లిఫ్ట్ చేస్తున్నారు. మేము చెప్పిన ప్రాజెక్టులే కాకుండా. వీటన్నింటిపైన ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో... రోశయ్య గారు టైం చూసుకుంటున్నారు అధ్యక్షా. ఒక అర్థగంట అటూ, ఇటూ అయినా పర్వాలేదు. ఇంకొకపక్క, మేము ఇక్కడ రాజకీయం చేయడం లేదని మంత్రి గారు అన్నారు. కడపటి రోజున మేము ఈ ఇష్యూ టేకప్ చేస్తున్నామని అన్నారు. Day one.. ఈ అసెంబ్లీ ప్రారంభమైనప్పటి నుంచి మేము..

MR. DEPUTY SPEAKER : Let's not go into that subject. Leave it there.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వినండి అధ్యక్షా. స్పీకర్ గారూ .. మీరు కూడా వినాలి..

MR. DEPUTY SPEAKER : Are we in the mood for unanimous Resolution in the House or not? మీరు కూడా అర్థం చేసుకోవాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : రికార్డ్స్ స్ట్రెయిటెన్ కావాలి. మేము ఈ రోజు కూడా గన్‌పార్క్ నుంచి ధర్నా చేసి వచ్చాము. ఒక్కరోజు కాదు,చాలా రోజులు చేసాం. అసెంబ్లీలో పోరాడాం, బిఏసీలో చెప్పాం, మీ దగ్గరకొచ్చి చెప్పాం, స్పీకర్ గారి దగ్గరకొచ్చి చెప్పాం. అన్ని చేసిన తరువాత వచ్చింది, దాని గురించి ఇంక డిస్ప్యూట్ అవసరం లేదు. ఈ రోజు అక్కడ ఎన్నికలున్నాయి. ఎన్నికలున్నప్పుడు, ఇంకొక్క నెలలోపల వాళ్లు అన్ని ప్రాజెక్టులు ఇనాగురేట్ చేయబోతున్నారు. ఇప్పటికే నీళ్లను వదిలిపెడుతున్నారు. అంతలోపల ఏవిధంగా ఒత్తిడి తేగలుగుతామో మీరు ఆలోచించండి. మేం మీకు పూర్తిగా సహకరిస్తాం. గట్టిగా ఒత్తిడి తీసుకువచ్చి, ఎట్టి

పరిస్థితుల్లో ఈ ఇల్లీగల్ ప్రాజెక్టులను ఆపడానికి ఏం చేస్తారు? అదేమాదిరిగా కృష్ణాదానిపైన మీరు మమ్మల్ని ఎడ్యుకేట్ చేయవలసిన అవసరముంది, చేయమని వారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, పూర్తి సమాచారం ఇచ్చిన నేపథ్యంలోపల మళ్లీ కొన్ని క్లారిఫికేషన్లు అడిగారు. సంతోషం. దయాకర్‌రావు గారు, ఈ 60 టిఎంసీల అడిషనల్ వాటర్, తరువాత Report on illegal Umri Project , వీటి గురించి క్వాంటిటీస్ కూడా అడిగారు. నా దగ్గర వివరాలు అన్నీ వున్నాయి. Even project wise కూడా. వారు అడిగిన దానికి డీటేల్సు కూడా టోటల్‌గా వున్నాయి. 42 టిఎంసీలు..

MR. DEPUTY SPEAKER: He is supposed to furnish you some additional information. దాని మేరకు మీరు ఆయనకి సమాధానం చెప్పండి.

SRI PONNALA LAKSHMAIAH : Sir, additional information is also there. Government is fully aware of it and all these facts are put on record also. తరువాత మహారాష్ట్ర మన భూభాగంలోకి వచ్చి, లాఠీచార్జీ చేసిందనే మాట ప్రస్తావన తీసుకొచ్చారు. ఇది వాస్తవమే. దీన్ని మన గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర హోం మంత్రి గారి దృష్టికి ప్రత్యేకంగా ఫోటోలతో తీసుకెళ్లి, ఇది అన్యాయమని, ప్రజాస్వామ్య ప్రభుత్వాలున్న ఈ దేశంలో ఒక రాష్ట్ర ప్రభుత్వం, ఇంకొక రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి రావడం అక్రమమని, ఇది నివారించాలని ప్రత్యేకంగా ఢిల్లీకి ఈ విషయం మీద పోయిన సంగతిని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా అడ్వకేట్స్ ఫెయిలైనారు, ఫెయిలైనారు అని ఒక తప్పుడు సంకేతమిచ్చేలా ప్రతిసారి మాట్లాడుతున్నారు. ఇది దురదృష్టకరం. ఏం మాకు అడ్వకేట్స్ ఫెయిలవ్వాలని వుంటుందా ఈ ప్రభుత్వానికి? వారు(ప్రధానప్రతిపక్షం) కేసు వేసారు అధ్యక్షా. ఇప్పటివరకు సుప్రీంకోర్టులో ఎన్నిసార్లు హియరింగ్ అయ్యిందో తెలుసనుకుంటాను. ఏ ఒక్కనాడైనా వాళ్ల తరపున, వాళ్ల అడ్వకేట్ నోరువిప్పి మాట్లాడగలిగిన అవకాశం వచ్చిందేమో తెలియజేస్తే, మన ప్రభుత్వం నియమించిన లాయర్లు ఫెయిలైనారంటే, ఈ దేశ చరిత్రలో..

(గౌ. సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు గారు తమ స్థానం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

దయచేసి కూర్చోండి. మీరు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. ఎందుకంటే, ప్రజలకు తప్పుడు సమాచారం చేరవేస్తున్నారు. ఏదో ప్రభుత్వం గుడ్డిగా వుంది. ప్రభుత్వం సరిగ్గా పనిచేయడం లేదు, మీ అడ్వకేట్లు సరిగ్గా పనిచేయడం లేదు, ఇది ఎటువంటి అరోపణండీ? ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి..

(ఈ దశలో తె.దే.పా. గౌ. సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి మరియు శ్రీ ఇ. దయాకరరావు గార్లు తమ స్థానం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER : Please sit down. What is this?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ రాష్ట్ర ప్రభుత్వం డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా అన్ని చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నామీద వుంది కాబట్టి చెబుతున్నాను. దీనికి మీరు రియాక్ట్ కావాల్సిన పనిలేదు. అందుకే, ఒకవేళ అడ్వకేట్స్ ఫెయిలైనారు, ఫెయిలైనారు అనేమాట గనుక నిజమైతే, ఈ దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇస్తుందా అధ్యక్షా? అడ్వకేట్సే ఫెయిలైపోతే, కంటెప్ట్ కేసులో సుప్రీంకోర్టు ఒక రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నోటీసు గతంలోగాని, ఇప్పుడు గాని ఎప్పుడైనా ఇచ్చిన దాఖలాలున్నాయా? ఎందుకండీ వూరికే మాట్లాడతారు

అడ్వకేట్స్ ఫెయిలైనారని? ఏదో ఒక్కసారి అట్లా ఆ సుప్రీంకోర్టులో కూర్చుని, ఒక పేపర్ ఇలా చూపెడితే జడ్జిమెంట్ వచ్చిందని మీరు అనుకుంటే, ఆ న్యాయవ్యవస్థను అగౌరవపరిచిన వారు మీరు అవుతారు? దయచేసి ఆ పని చేయకండి. అదేవిధంగా అందరినీ తీసుకువెళ్లాలని అంటున్నారు. అందుకే, all party delegation తప్పనిసరిగా తీసుకువెళ్లే కార్యక్రమం చేస్తాము. ఇంకేవో చిన్నచిన్న విషయాలు మాట్లాడారు. మహేశ్వర్‌రెడ్డి గారు సమర్థించారు. రాజేందర్ గారు సమర్థిస్తూ, చేతులు కాలిన తరువాత అనే మాటన్నారు.. సరే, ఆ ఆకులు పట్టుకునే దానికి ఇంకేం చేయాలో చెబితే బాగుండేది గాని, సూచన రాలేదు. అట్లాగే సాంబశివరావు గారు, కిషన్‌రెడ్డి గారు ఈ రెసల్యూషన్‌లో కొంత అమెండ్‌మెంట్ వుంటే బాగుంటుందనే మాట అన్నారు. ఇక్కడ ఈ అమెండ్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇక్కడ నుంచి వెళ్లి చేస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. అదేవిధంగా, సిపిఎం నుంచి రంగారెడ్డి గారు ప్రాజెక్టు పేర్లతో సహా వుంటే బాగుంటుంది, సీఎం గారు కూడా వస్తే బాగుంటుందని అంటున్నారు. ఈ రెసల్యూషన్‌లో చాలా స్పష్టంగా అన్ని ఇల్లీగల్ ప్రాజెక్ట్స్ మీద కూడా, కేవలం ఇక్కడ జయప్రకాశ్ నారాయణ్ గారు మిగతా విషయాలు కూడా మాట్లాడారు. దీన్లో ప్రాజెక్టుల పేర్లు అవసరం లేదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా ఒక్క బాబ్లీయే మెన్షన్ చేసారనే మాట.. దీనికి ఆ కంటెక్స్ట్ చదివినట్టయితే బాగుంటుంది. "The States of Maharastra and Karnataka are constructing several irrigation projects illegally beyond their entitlement. They are constructing the Babli project even in violation of the Supreme Court orders. అందుకోసమే, దయచేసి ఇది గుర్తించాలని కోరుతున్నాను. అందుకే ఈ రెసల్యూషన్ విషయంలో.. జయప్రకాశ్ నారాయణ్...

(ఈ సందర్భంలో కృష్ణా వాటర్ గురించి చెప్పండి సార్ – అంటూ తె.దే.పా. గౌ. సభ్యులు శ్రీ కె. దయాకర్‌రెడ్డి గారు అన్నారు)

చాలా తొందరగా వుంది. జనానికేదో మేం చేసాం, మేం చేసాం అని చెప్పాలని. ఇంకా నాలుగున్నర సంవత్సరాలుంది. ఏం పర్వాలేదు. జయప్రకాశ్ నారాయణ్ గారు, ఈ westward diversion గురించి ప్రత్యేకంగా ప్రస్తావన తీసుకువచ్చారు. దీంట్లో 125 టిఎంసీలు westward diversion వున్న మాట వాస్తవం. దీనికి ఈ ట్రిబ్యునల్‌లో కేవలం 25.8 టిఎంసీలు మాత్రమే డైవర్షన్‌కు అనుమతించాలని, మిగతా వాటర్‌ని అనుమతించకూడదని, ఒకవేళ అనుమతిస్తే, ఈ బ్యాలెన్స్ వాటర్ మహారాష్ట్ర అలొకేటెడ్ వాటర్‌లో భాగంగా ట్రీట్ చేయాలనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. దీని తరువాత కేంద్ర ప్రభుత్వం ఏదైనా చట్టం తీసుకువస్తే బాగుంటుంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంతరాష్ట్ర జలవివాదాల విషయంలో ప్రత్యేకంగా సమీక్షిస్తున్న విషయాన్ని కూడా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.00

ట్రిబ్యునల్స్ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా వెళ్లితే, సుప్రీంకోర్టులో వ్యాజం వేసే అవకాశముందనే విషయాన్ని కూడా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు మొత్తం ప్రాజెక్టులు 55 ఉన్నాయా అనే విషయం అడిగారు, అవన్నీ కూడా ఉన్నాయనే విషయాన్ని చెబుతూ, మళ్లీ మొయిలీ గారి స్టేట్‌మెంట్ గురించి అడిగారు, మొయిలీ గారుగాని, ఏ వ్యక్తిగాని, ఏ పౌరుడుగాని, ఈ దేశంలో ఎవరు గాని, ఈ రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏది చేసినా చెల్లదు, రాష్ట్ర ప్రభుత్వం ఊరుకోదూ.. ఆ దిశ లోపల కార్యక్రమాలు చేస్తున్నదని ఇంతకుముందే ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ హౌస్‌లో చెప్పాము. ఈ అండర్ టేకింగ్ విషయం కూడా మాట్లాడారు, ఈ అండర్ టేకింగ్ విషయం దురదృష్టకరం. ఇది ఏ రకమైన

పరిస్థితులలో ట్రిబ్యునల్ అడుగుతున్నది? దీని పర్యవసానాలేమిటీ? మొత్తం చర్చ పెట్టుకుంటే బాగుంటుందని విన్నవిస్తున్నాను. ఇది మనకిచ్చిన స్వేచ్చను వాడుకోలేని స్థితిలో 6 ప్రాజెక్టులు మాత్రమే నిర్మాణంలో ఉన్న వాస్తవం, మిగతా 5 ప్రాజెక్టులు నిర్మాణానికి మొదలు కాకముందే ఉన్న విషయాన్ని ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొని, దీనికి బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే, ఒక్క మన రాష్ట్రమేకాదు మిగతా రాష్ట్రాలలో కూడా జరుగుతున్న ఇల్లీగల్ ప్రాజెక్టుల విషయంలో అదే రకంగా, ట్రిబ్యునల్ ఇచ్చిన విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి. అదేవిధంగా మహారాష్ట్రలో ఎలక్షన్స్ ఉన్నాయని పదే పదే మాట్లాడుతున్నారు. ఏది ఏమైనా ఈ సభ లోపల సాంకేతిక న్యాయపరమైన విషయాలలో కూడా రాజకీయాలు చూపించాలనే ఆలోచన మంచిది కాదని నేను తెలియజేస్తున్నాను. ఎన్నికలున్నా.. ఎన్నికలు లేకపోయినా.. రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కాబట్టి, దానికి అనుగుణంగా అందరం కలిసి అఖిలపక్ష సమావేశాన్ని తీసుకొని వెళ్లేవిధంగా, రాష్ట్ర ప్రజలను కాపాడుకునేవిధంగా సమిష్టిగా కృషి చేద్దామనే విషయాన్ని మరొక్కసారి వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : ''సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో యుపిఏ ఛైర్ పర్సన్ జోక్యం చేసుకోవలసిందిగా నేను తీర్మానంలో అమెండ్‌మెంట్స్‌ను ప్రతిపాదిస్తున్నాను''

MR.DEPUTY SPEAKER : The Question is :

''సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో యుపిఏ ఛైర్ పర్సన్ జోక్యం చేసుకోవలసిందిగా నేను తీర్మానంలో అమెండ్‌మెంట్స్‌ను ప్రతిపాదిస్తున్నాను''

(PAUSE)

The motion was negatived and the amendment was lost.

MR.DEPUTY SPEAKER : The Question is :

" That the States of Maharashtra and Karnataka are constructing several Irrigation Projects illegally beyond their entitlement of water. They are constructing Babli Project even in violation of the Supreme Court Orders. This House therefore unanimously resolves to condemn the action of the States of Maharashtra and Karnataka. This House also unanimously resolves to request the Government of India to impress upon the States not to violate the inter-state agreement and stop illegal construction of the projects immediately."

(PAUSE)

The Motion was adopted and the Resolution was unanimously passed.

MR. DEPUTY SPEAKER : I am in receipt of petitions from Sri Jaipal Yadav garu, Sri R. Chandrasekhar Reddy garu, Sri G. Kishan Reddy garu and Sri J. Ranga Reddy garu and the petitions are before the House.

(ఈ సందర్భంలో సూచనలు చేయడానికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ ఉప-సభాపతిగారిని గౌరవ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయకర్‌రావుగారు అభ్యర్థించసాగారు)

## ప్రభుత్వ బిల్లు

## 2009, పారిశ్రామిక వివాదముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

Sri RAMREDDY VENKAT REDDY (MINISTER FOR COOPERATION) : Sir, I beg to move:

" That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009."

MR. DEPUTY SPEAKER : Motion moved. The Question is :

"That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## అప్రాప్రియేషన్ బిల్లుపై - చర్చ (ఆమోదించబడినది)

DR. K. ROSAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2009".

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2009".

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.5) Bill, 2009".

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009".

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009".

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2009".

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009".

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009".

(PAUSE)

The Motion was adopted and the Appropriation Bills 3 - 10 were introduced.

DR. K. ROSAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2009 be taken into consideration".

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2009 be taken into consideration".

"That the Andhra Pradesh Appropriation (No.5) Bill, 2009 be taken into consideration".

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 be taken into consideration".

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 be taken into consideration".

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2009 be taken into consideration".

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 be taken into consideration".

"That the Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 be taken into consideration".

MR.DEPUTY SPEAKER: Motion moved. Now discussion.

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, రోశయ్య గారు ప్రవేశపెట్టిన అప్రాప్రియేషన్ బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఎందుకంటే అది అప్రాప్రియేషన్ బిల్లు కాదు, గత 5 సంవత్సరాలుగా జరుగుతున్న ప్రభుత్వం యొక్క విధానాలు, ప్రభుత్వం యొక్క కార్యక్రమాలు చూస్తే, ఇది అప్రాప్రియేషన్ కంటే మిస్సప్రాప్రియేషన్ బిల్లంటే బాగుంటుందని నా యొక్క అభిప్రాయం. ఎందుకంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విధానాలు, మనం ఒక్కసారి చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధానాలుగాని, పథకాలు గాని, ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఎవరైతే ఉన్నారో, ప్రభుత్వంలో ఉన్న వారికి సన్నిహితులు ఎవరైతే ఉన్నారో, వారు వారియొక్క స్వార్థ ప్రయోజనాల కోసం వీటిని వినియోగించుకొని, తమ యొక్క వ్యక్తిగతమైన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకున్నారనేది వాస్తవమని ఈ సభ దృష్టికి తమరి ద్వారా తీసుకువస్తున్నాను. ఎందుకంటే, ఇవాళ్ల, మనం ఒక్కసారి ఆలోచన చేస్తే, చాలా మంది ఉన్నారు, మనం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వానికి ఈ రాష్ట్రానికి సంబంధించిన సంపద ఏదైతే ఉందో, ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులు ఏవైతే ఉన్నాయో, తమ వారికి కట్టబెట్టి, ఏ విధంగా వారు కోటీశ్వరులౌతున్నారనేది ఒక్కసారి గుర్తుచేయాల్సిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే, గౌరవనీయులైన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఏవిధంగా వారి కుమారులు, వారి బంధువులకు సంబంధించిన కంపెనీలను మనం చూస్తే, ఈ రాష్ట్రంలో మనం చూశాం, రఘురామ్ సిమెంట్స్‌కావచ్చు, సాక్షి పేపర్ కావచ్చు, సాక్షి ఛానల్ కావచ్చు, హైడల్ ప్రాజెక్ట్స్ కావచ్చు, దీనిలో పెట్టుబడులు పెట్టిన వారెవరని నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ..

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు కొందరు శ్రీ డి.నరేంద్ర కుమార్ గారి ప్రసంగానికి అంతరాయం కలిగించసాగడంతో, తే.దే.పా. గౌరవ సభ్యులు శ్రీ ఎం. నర్సింహులుగారు అభ్యంతరం వ్యక్తంచేయ సాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః నరేంద్ర కుమార్ గారూ.. ఒక్క నిమిషముండీ.. రోశయ్య గారూ..

శ్రీ కె.రోశయ్య : నర్సింహులు గారు, నేను వారి అనుమతి తీసుకొని, నరేంద్ర కుమార్ గారి అనుమతి కూడా తీసుకొని మాట్లాడుతున్నాను, మీరు కూర్చొని మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం, ఇది ఎట్లా అలవాటైంది? ఏం పద్ధతండీ ఇది? బాగలేదు ఇది. జనార్ధన్ రెడ్డిగారి లాగానే మీరు తయారై ఆ పేరెందుకు తెచ్చుకుంటారు? (ఈ సందర్భంలో డా.నాగం జనార్ధన్ రెడ్డిగారి ప్రక్కన కూర్చొనివున్న శ్రీ ఎం.నర్సింహులు గారు వారితో మాట్లాడుతూ కనిపించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఈ సైడ్ కాన్వర్సేషన్స్ మానేద్దామండీ, దయచేసి, please don't do that. ఎందుకు అట్లా డిస్టర్బ్ చేస్తారు సభను.

శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి : మీకు (శ్రీ కె.రోశయ్యగారిని ఉద్దేశించి) అవకాశం ఎవరిచ్చారు?

శ్రీ కె.రోశయ్య : వారిని (శ్రీ డి.నరేంద్ర కుమార్ ) రిక్వెస్ట్ చేశాను they agreed, డెప్యూటీ స్పీకర్ గారి దగ్గర పర్మిషన్ తీసుకున్నాను. నేను సభ్యులందరికీ తమరి ద్వారా మనవి చేసేది, గం.1.30 లోపల ఇది కావాలి. ఉపన్యాసాలు అంటే మామూలుగా చేస్తున్నవే, ఇది, అప్రొప్రియేషన్ అవసరం మీకందరికీ తెలుసు, అప్రొప్రియేషన్ బిల్లు పాసై, కౌన్సిల్లో కూడా పాసైన తరువాత, గవర్నర్ గారు బయటకు వెళ్లబోతున్నారు, సాయంకాలం లోపల వారి సిగ్నేచర్ తీసుకుంటే తప్ప రేపటి నుంచి ఒక్క రూపాయి కూడా డ్రా చేయడానికి వీలుండదు. ఈ టెక్నికాలిటీ తెలిసిన మీరందరూ కూడా దయచేసి సహకరించి, అనేక సార్లు మాట్లాడుకున్నాం, ఎన్నో సమస్యలు మాట్లాడారు, మళ్లీ మాట్లాడినవే మాట్లాడుకోవడం కాకుండా, Please see the urgency, కో-ఆపరేట్ చేయండి, ఇది ఎక్కడైనా ఏ సభలోనైనా అప్రొప్రియేషన్ అనేది most important. కనుక, దయచేసి సహకరించమని కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, రోశయ్యగారు ఏం ఒక్క రూపాయి డబ్బులు ఖర్చుపెట్టడానికి అడగడం లేదు, లక్ష కోట్ల బడ్జెట్‌కి సంబంధించి, అనుమతి తీసుకొని ఖర్చుపెట్టడానికి ఆయన ఆలోచన చేస్తున్నారు. కాబట్టి, దానిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు కనీసమైన, ప్రధానమైన అంశాలు ఏవైతే ఉన్నాయో వాటిని తమరి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం మేం చేస్తున్నాం. ఎందుకంటే, ఈ రాష్ట్ర ఆర్థికమంత్రిగా అపారమైన అనుభవం ఉండి, దాదాపు 15 సార్లు బడ్జెటు ప్రవేశపెట్టిన అనుభవం వారికి ఉందని చాలా మంది ఈ సభలో వారి గురించి చెప్పారు. అటువంటి అనుభవం ఏదైతే ఉందో, అది ఈ రాష్ట్ర సంపదను కాపాడేందుకు, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడాలని మనసా, వాచా, నేను కోరుకుంటున్నాను. తప్పనిసరిగా, మా సలహాలు సూచనలు కూడా తమరి దృష్టికి తీసుకువస్తాను. ఎందుకంటే, నేను కోరేది ఒక్కటే, ప్రభుత్వంలో ఉన్న వాళ్లం మనం, మరి మన ద్వారా ఎవరెవరైతే ఫేవర్లు పొందారో.. మన ద్వారా ఎవరైతే లబ్దిపొందారో.. వాళ్లు వచ్చి మన కంపెనీలలో పెట్టుబడులు పెట్టడం, మన యొక్క సంపద పెరుగుతున్న పరిస్థితుల్లో, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉంటుందనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఇవ్వాళ, ఈ యొక్క రాష్ట్ర బడ్జెట్ లక్ష కోట్లైతే, వారి యొక్క వ్యక్తిగతమైన ఆర్థిక వ్యవస్థ, లక్ష కోట్లు దాటిపోయిందనే పరిస్థితులు బయట చెబుతున్నప్పుడు, ఏవిధంగా ఈ యొక్క అనుమతులు పొందిన వారు, ప్రభుత్వం ద్వారా వారి యొక్క ఉపయోగాలు పొందిన వారందరు కూడా, వారి వారి కంపెనీలలో తిరిగి పెట్టుబడి పెడుతున్న మాట వాస్తవం కాదా! అందువల్లే, ఈ

యొక్క అప్రాప్రియేషన్ బిల్లుని నేను మిస్సప్రాప్రియేషన్ బిల్లుగా చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని నేను తెలియజేస్తున్నాను.

మ.1.10

అధ్యక్షా, నేను రోశయ్య గారిని కోరేదేమంటే ఈనాడు రాష్ట్రంలోని పరిస్థితులను ఒకసారి అవలోకనం చేసుకోవలసిన అవసరం మనకందరికీ ఉన్నదని నేను తెలియజేస్తున్నాను. ఒకవైపు ప్రస్తుత పరిస్థితులను గమనించినట్లైతే రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులున్నాయి,కరవు వుంది, పెరుగుతున్న ధరలు, అదే విధంగా నిరుద్యోగ సమస్య ఉన్నది. ఇటువంటి సమస్యలు రాష్ట్రంలో ఉన్నప్పుడు నేను రోశయ్య గారిని ఆశించిందేమంటే రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ స్వరూపాన్ని మార్చుకొని సభ ముందుకు వచ్చి ప్రజల ఆలోచనలకు అనుగుణంగా మీరు కేటాయింపులు అడుగుతారని మేం ఆశిస్తే, రోశయ్య గారి నుండి కనీస స్పందన కూడా లేకపోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. ఈరోజు వరకు రాష్ట్ర పరిస్థితులను గమనించినట్లైతే దాదాపు 450.9 నార్మల్ వర్షపాతం పడాల్సి వుంటే ఇప్పటి వరకు 266.9 MM వర్షపాతం మాత్రమే పడింది. ఇప్పటికి కూడా రాష్ట్రంలో 41% మైనస్ వర్షపాతం వున్నది. రాష్ట్రంలో వర్షాలు బ్రహ్మాండంగా పడుతున్నాయి, ఆర్థిక పరిస్థితులు బ్రహ్మాండంగా ఉన్నాయని మాట్లాడుకునే పరిస్థితులలో ఇప్పటికి కూడా 41% మైనస్ వర్షపాతం తగ్గిన మాట వాస్తవం కాదా అన్నది చెప్పాల్సిన అవసరముందని నేను కోరుతున్నాను.

అలాగే రాష్ట్రంలో ఉన్న పంటల విస్తీర్ణం మనం చూసినట్లైతే దాదాపు 79 లక్షల నార్మల్ విస్తీర్ణం ఉంటే 2007 సంవత్సరంలో 69 లక్షల హెక్టార్లలో పంటలు వేయడం జరిగింది. 2008 సంవత్సరంలో 68 లక్షల హెక్టార్లలో పంటలు వేయడం జరిగింది. ప్రస్తుత సంవత్సరానికి రాష్ట్రంలో కేవలం 49 లక్షల హెక్టార్లలో మాత్రమే పంట వేశారన్నది గుర్తు పెట్టుకోవాల్సిన అవసరమున్నది. రాష్ట్రం ఇటువంటి తీవ్రమైన పరిస్థితులలో ఉన్నప్పుడు ప్రభుత్వం స్పందించి కష్టాలలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే విధంగా ఎవరైతే దీని మూలంగా ఉపాధిని కోల్పోయిన చేతి వృత్తులవారు ఉన్నారో వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం ముందుకు వస్తుందని మేం భావిస్తే కనీసం దాని వైపు దృష్టి సారించకపోవడం చాలా బాధాకరమని నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ సభలో మొన్న కూడా కరవు మీద చర్చ జరిగింది.

రైతులు ఆత్మహత్యలు ఏ విధంగా చేసుకుంటున్నారంటే చెట్టుకు ఉరితాళ్లు వేసుకున్న ఫోటోలు పత్రికలలో వచ్చినప్పుడు కనీసం మానవత్వం ఉన్న మనుషులుగా స్పందించాల్సిన బాధ్యత మన మీద ఉంటే ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని నేను తెలియజేస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే మన రాజకీయ లబ్ది కోసం రాష్ట్ర రైతాంగాన్ని బలి చేయొద్దని చెబుతున్నాను. ఎందుకంటే నాకు అర్థం గాని అంశం ఒకటే. ఈ సభలో తొమ్మిది రోజుల పాటు కరవు మీద చర్చించడం జరిగింది. రాష్ట్రంలో కరవు మండలాలను డిక్లేర్ చేయమని విపక్షాల వారందరం కోరాం. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం కోరడానికి ప్రభుత్వపరంగా ముందుకు రమ్మంటే ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో కరవు ప్రకటిస్తే ఏంటి ప్రకటించకపోతే ఏంటి అన్నారు.

ఇప్పటి వరకు ఏయే రాష్ట్రాలు కరవును ప్రకటించాయో, అక్కడికి కేంద్ర బృందాలు పర్యటిస్తున్నాయా లేదా అన్నది చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఉత్తర్ ప్రదేశ్, బీహార్, కర్నాటక, జార్కండ్ మొదలైన రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ బృందాలు పర్యటించి, వర్షాభావం వల్ల ఆయా రాష్ట్రాలలో జరిగిన నష్టాన్ని అంచనా

వేస్తున్న మాట వాస్తవమా కాదా అనేది ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను తెలియజేస్తున్నాను.

ఎందుకంటే ముఖ్యమంత్రి గారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు మనసుంటే మార్గం ఉంటుందని చాలా సార్లు చెప్పేవారు. రాష్ట్రంలో కరవు వల్ల ఇంత పెద్ద యెత్తున నష్టం జరిగి లక్షల ఎకరాలలో పంట వేయకుండా వాటి మీద ఆధారపడిన చేతి వృత్తుల వారు దెబ్బ తిన్నప్పుడు ప్రభుత్వ పరంగా ఏం స్పందించిందని ఆలోచిస్తే, ముఖ్యమంత్రిగారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు చెప్పిన మాట ఏమైందో, ఆయన స్పందించే హృదయం ఎందుకు స్పందించడం లేదని నేను అడుగుతున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు డబ్బుల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు "beg borrow steal" అనే మాట చెప్పారు. ఇవ్వాళ ఇంత పెద్ద విపత్తు రాష్ట్రంలోని ప్రజానీకానికి వస్తే మీరు ఇచ్చింది ఎంత అని అడుగుతున్నాను. కేవలం 66 కోట్ల రూపాయలను మీరు ఇచ్చి వేల కోట్ల రూపాయల విలువ చేసే రైతాంగం వేసిన పంటలు నష్టపోయి, విత్తనాలు నాటితే అవి మొలకెత్తక రైతులు తీవ్రమైన నష్టంలో రాష్ట్ర రైతాంగం ఉంటే మీరు నామ మాత్రంగా డబ్బులు విదిల్చి మేమేదో బ్రహ్మాండంగా చేస్తున్నామని మాట్లాడటం ఎంత వరకు సబబని నేను ప్రశ్నిస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పిందేమంటే రాష్ట్రానికి కరవు ప్రకటించకపోయినా నష్టం లేదని చెప్పారు. కరవు ప్రకటించిన మిగతా జిల్లాలలో కేంద్ర బృందాలు తిరిగి పర్యటించి నష్టాన్ని అంచనా వేసి ఆ యొక్క అవసరాలు ఎంతున్నాయని అడుగుతున్న పరిస్థితులలో మీరు గనుక మన రాష్ట్రంలో కరవు ప్రకటించకపోతే దానికి బాధ్యులు మీరు కాదా అని అడుగుతున్నాను.

గత అయిదు సంవత్సరాల కాలంలో రాజశేఖర్ రెడ్డి గారి పాలనను గురించి ఇక్కడున్న సభ్యులు దేవుడి పాలనతో పోల్చారు. అలాగే స్వర్ణ యుగం ఎక్కడైనా ఉందా అంటే ఇక్కడే ఉందన్నారు. ముఖ్యమంత్రి గారు వారి పరిపాలనను దేవుడి పాలన అనుకున్న తరుణంలో ఇటువంటి కరవు వచ్చిందని చెబితే, వారేమైనా నామూషీగా ఫీల్ అయి కరవును ప్రకటించడం లేదా అని అడుగుతున్నాను. దయచేసి ముఖ్యమంత్రి గారు అటువంటి ఫాల్స్ ప్రెస్టేజ్‌కు పోవద్దని కోరుతున్నాను. రాష్ట్ర ప్రయోజనాన్ని, రాష్ట్రంలో ఉన్న రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, రైతాంగాన్ని, ప్రజలను ఆదుకునే విధంగానే ఉండాలి తప్పితే రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం యొక్క చర్యలు ఉండటం చాలా బాధాకరమని నేను తెలియజేస్తున్నాను.

రాజశేఖర్ రెడ్డి గారు ఆనాడు ప్రతిపక్షంలో ఉండగా అనంతపురం జిల్లాలో అప్పటి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందరు కూడా ఇల్లిల్లు తిరిగి జోలె పట్టి చాలా మంది రైతాంగానికి నష్టపరిహారం ఇస్తామని ఇరవై రెండు వేలో ఎంతో ఇచ్చారు. గడచిన ఎనిమిది నెలల కాలంలో 380 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఎంత మంది రైతులకు మీరు నష్టపరిహారం ఇచ్చారని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 380 మంది రైతుల ఆత్మహత్యలు ముఖ్యమంత్రి గార్కి కనబడలేదా అని నేను అడుగుతున్నాను. ఒకవేళ కనబడినా ఉదాసీనతతో ఉన్నారా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చెప్పని విధంగా రాజశేఖర్ రెడ్డి గారు ఒక గొప్ప మాట చెప్పిందేమంటే రాష్ట్రంలో కరవు ప్రకటిస్తే ఋణాలు రావని చెప్పారు.

నేను మా జిల్లాలో కూడా డి.ఆర్.సి మీటింగుకు వెళ్లినప్పుడు మా జిల్లాలోని బ్యాంకర్లు స్పష్టంగా చెప్పిందేమంటే పంట వేయగానే ఋణం ఇవ్వమని చెబితే మీరు కరవు మండలాలుగా ప్రకటిస్తే రైతాంగానికి ఏదైనా లాభం జరుగుతుంది తప్ప నష్టం లేదనే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని తెలియజేస్తున్నాను.

ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకొచ్చి కళ్లు తెరవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో తక్షణమే కరవు మండలాలుగా ప్రకటించండి. కేంద్రానికి కరవు గురించి నివేదికలు పంపించండి. రాష్ట్రంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు ఏవైతే ఉన్నాయో వాటిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదుకునే విధంగా చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా రాజశేఖర్ రెడ్డి గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత గడచిన అయిదు సంవత్సరాలు వర్షాలు బాగా పడ్డాయి. కేవలం ఈ ఒక్క సంవత్సరం వర్షాభావ పరిస్థితులకే ప్రభుత్వం ఎంత అల్లాడుతుందనేది మనం చూస్తున్నాం.

రాజశేఖర్ రెడ్డి గారు కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు మేం ఈ రాష్ట్రంలో పెద్దయెత్తున జలయజ్ఞం చేయబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తేదీ అంటే 01.06.2004 రోజున రాష్ట్రంలో ఎనిమిది ప్రాజెక్టులను రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని, అంతే కాకుండా మిగతా పద్దెనిమిది ప్రాజెక్టులను అయిదు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని అటు గవర్నర్ గారి ప్రసంగంలోనూ, ఇటు రోశయ్య గారి బడ్జెట్‌లోనూ చెప్పడం జరిగిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా ఆరోజు ఇదే సభలో ఇరిగేషన్‌పైన చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారు చాలా సార్లు చెప్పే మాట ఏమిటంటే విశ్వసనీయత అనేది ఉంటే దానికి మారు పేరు నేను అంటుంటారు. ఇచ్చిన మాట ఏదైనా ఉంటే వెనక్కి వెళ్లేది లేదని అంటారు. ఈ సభలో రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. అయిదు సంవత్సరాల కాలంలో 65 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని నిండు సభలో చెప్పారు. అయిదు సంవత్సరాలు అయిపోయింది, రెండవసారి కూడా ముఖ్యమంత్రి అయ్యారు. ఆరవ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. మరి ఎన్ని లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారో చెప్పగలరా అని అడుగుతున్నాను.

ఎందుకంటే ఇవ్వాళ ఒక విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఆరోజు ప్రాజెక్టులను తీసుకున్నప్పుడు ముఖ్యమంత్రి గార్కి మేం చాలా విలువైన సూచనలు, సలహాలు ఇచ్చాం. ముఖ్యమంత్రిగారు ఆరోజున మేం ఏదైనా సూచనలు, సలహాలు ఇచ్చినా ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే విధంగా వారు మాట్లాడిన పరిస్థితి. ప్రాజెక్టుల గురించి మేము ముఖ్యమంత్రి గార్కి కేవలం సూచనలు ఇచ్చాం. మీరు తీసుకున్న విధానాలు మరియు ఇ.పి.సి సిస్టమ్ ఏదైతే ఉందో దాని క్రింద మీరు తీసుకుంటున్నారు కనుక ఇది రాష్ట్రానికి ఒక గుదిబండలాగా మారిపోతున్నదని చెప్పాం. అంతే కాకుండా, రాష్ట్ర ఖజానా మీద ఆర్థిక భారం పడబోతుందనే పరిస్థితులలో ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పిన మాట ఒకసారి మీ దృష్టికి తీసుకొస్తున్నాను.
మ. 1.20

ఐదు సంవత్సరాలైపోయింది. రెండవసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆరవ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఎన్ని లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారో చెప్పగలరా అని చెప్పి నేను అడుగుతున్నాను. ఎందుకంటే,

(అంతరాయం)

ఎందుకంటే, ఇవాళ ఒక విషయం నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఆరోజు సభలో ప్రాజెక్టులను చర్చకు తీసుకున్నప్పుడు ముఖ్యమంత్రిగారికి మేము చాలా విలువైన సూచనలిచ్చాం. చాలా సలహాలిచ్చాం. ఆరోజున ముఖ్యమంత్రిగారు మమ్మల్ని ఒక మాట అన్నారు. మేమందరం కూడా ఏమైనా సూచనలిచ్చినా, సలహాలిచ్చినా మీరు ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే విధంగా ఆరోజున ఈ సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడినటువంటి పరిస్థితి వుంది. మేము ముఖ్యమంత్రిగారికి సూచనలిచ్చాం ఆరోజు. అయ్యా, మీరు తీసుకున్న విధానలేవైతే వున్నాయో, ఈ.పి.సి. అనే సిస్టమ్ ఏదైతే వుందో, అది మీరు దీని క్రింద తీసుకుంటున్నారు. ఇది రాష్ట్రానికి ఒక గుదిబండలాగ మారిపోతుంది. రాష్ట్ర ఖజానా మీద ఆర్థికభారం పడబోతుంది అనే పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పిన మాట ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(సభలో గౌ.ముఖ్యమంత్రిగారు నిలబడి మాట్లాడబోగా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: యస్, ముఖ్యమంత్రిగారు, ఒక నిమిషం నరేంద్రకుమార్ గారు,

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: ఇప్పుడు నాకు ఇచ్చినటువంటి ఇన్‌ఫర్మేషన్ ప్రకారం మ.1.30 ని.లకు అప్రాప్రియేషన్ బిల్లుపై ఓటింగ్ పెట్టుకోవాలని అన్నారు. ఇప్పుడు ఇవన్నీ మాట్లాడుతూ వుంటే,

డా.నాగం జనార్ధన్ రెడ్డి: 1.30కి అప్రాప్రియేషన్ బిల్లుపై ఓటింగా సార్. రాత్రిళ్లుకూడా మాట్లాడిన రోజులున్నాయి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అవును 1.30 గంటలకే ఓటింగ్.

(అంతరాయం)

ఇటువంటివన్నీ మాట్లాడుకుంటుంటే, మళ్లీ మేము జవాబు చెప్పాలంటే చాలా టైమ్ పడుతుంది. కాబట్టి మిమ్మల్నల్లా నేను కోరేదేమిటంటే, ఇప్పుడు కరువు గురించి మాట్లాడినాడండి. కరువు గురించి మేము జవాబు చెప్పాలి. ప్రాజెక్టుల గురించి మాట్లాడితే, ఇప్పుడు మళ్లీ ప్రాజెక్టుల గురించి జవాబు చెప్పాలి. ఇవన్నీ జవాబు చెప్పడానికి మాకు కూడా సమయం ఇవ్వాలి. ఏదైనా కూడా ఒక చర్చకు సంబంధించి మిగిలిన వాళ్లు అందరూ మాట్లాడలేకపోయినా కూడా, మ.1.10 ని.లకు గౌరవ సభ్యులు, తెలుగు దేశం పార్టీకి చెందిన శ్రీ నరేంద్రకుమార్ గారు మొదలుపెట్టారు. అయితే, వారికి పది నిమిషాల టైమ్ ఇచ్చినప్పుడు మళ్లీ మాకు పది నిమిషాల టైమ్ అయినా ఇవ్వాలి కదా! మేము జవాబు చెప్పుకోడానికి. సో, జవాబు చెప్పుకోడానికి మాకు సమయం ఇవ్వండి. మ.1.30 ని.లకు బిల్లుపై ఓటింగ్ పెట్టండి.

(మైక్ లేకుండా ప్రతిపక్షపార్టీ సభ్యుడైన శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి గారు మాట్లాడుతూ, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అన్నాడు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, జనార్థన్‌రెడ్డి గారు ఒక మాట అన్నారు, రాత్రి వరకు కూడా మాట్లాడిన రోజులున్నాయని. ఆరోజులు వేరండి. ఎందుకంటే అప్పుడు కౌన్సిల్ లేదు. ఇక్కడ వుండే ఒక్క సభే. ఈ సభలో బిల్లును పాస్ చేసుకోవడం. రెండవది ఏమిటంటే, నేను మొట్టమొదట్లోనే అప్పీల్ చేశాను తమ ద్వారా సభకు కూడ. యాక్చువల్‌గా ఇవాళ సాయంకాలం నుంచి గవర్నర్ గారికి ఏదో ప్రోగ్రామ్ వున్నది. వారు బయటికి వెళ్లు

తున్నారు. వారిని రిక్వెస్ట్ చేస్తే, మీరు ఈరోజు రాత్రి బిఫోర్ 7.30 – 8.00 గంటల లోపల మీరు ఫైల్ తీసుకు రండి, నేను సంతకం పెట్టి వెళ్లిపోతానని అన్నారు. అందువల్ల, నేను ఇందాకే రిక్వెస్ట్ చేశాను. ప్రొద్దున నుంచే నేను చెబుతున్నాను. మనం ఉదయం గం. 8.30 – 9.30 ఒకటి, 9.30 – 10.30 ఒకటి అట్లా అడ్జస్ట్ చేసుకుని ఇదిటేకప్ చేద్దామని చెప్పి ఉదయం చెప్పాను. రోజు చెబుతున్నాను. కానీ, పరిస్థితులు వేరే సమస్యలపై వెళ్లి, నేనేమి తప్పు పట్టడం లేదు. అన్నీ అవసరమే. ఇది ఒక టెక్నికల్‌గా అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకోవడమనేది సాంప్రదాయం. మీరు లోక్‌సభలో కూడా చూడండి. అప్రాప్రియేషన్ బిల్లు నార్మల్‌గా, టైమ్‌ను బట్టి, టైమ్ వుంటే చెక్ చేసుకోవచ్చు.

(మైక్ లేకుండా ప్రతిపక్షపార్టీ సభ్యుడైన శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారు మాట్లాడుతూ, రాత్రి కూడా టైమ్ వుంది కదా! అని అన్నాడు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: అవునండి. చెప్పారు కదా! మంత్రిగారు దాని గురించి సమాధానం చెప్పారు కదా, అప్పుడు కౌన్సిల్ లేదని వారు చెప్పారు కదా!

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: సార్, నేను మొట్టమొదట్లోనే చెప్పాను. టైమ్ మామూలుగా ఇతర విషయాలపై మళ్లించి ఆలస్యం జరిగింది. ఇప్పుడైనా నా రిక్వెస్ట్ ఏమిటంటే, తాము ఒకటిన్నర ఆ టైమ్‌లో ముగిసి, నన్ను జవాబు చెప్పించి ఓటింగ్ పెట్టండి. తరువాత కావాలంటే మరల సాయంకాలం ఏమైనా విషయాలుంటే వేరే మాట్లాడమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఒక్క నిమిషమండి.

(మైక్ లేకుండా డా.నాగం జనార్ధన్‌రెడ్డి గారు గట్టిగా మాట్లాడాడు.)

Nagam Janardhan Reddy garu, just being loud is not enough in this House.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి: మీకు వినపడలేదేమోనని గట్టిగా చెప్పాను సార్.

MR.DEPUTY SPEAKER: No, please sit down. When I am talking, you should listen to me - what I am saying.. దయచేసి మీరు కూర్చోండి. What the Minister garu has mentioned….., I think is very much in the mood of the House. సభలో ప్రాజెక్టులపై చర్చకు గాను ఒక గంట సమయాన్ని కేటాయించుకున్నాం. దానికన్నా ఎక్కువగా మనం దానిపై సమయాన్ని కేటాయించుకోవాల్సిన సందర్భం వచ్చింది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా దాన్ని ఏకీభవించారు. తీర్మానం చేయడం కూడా జరిగింది. So, it is only a request from the Treasury Benches to kindly cooperate and wind up early, so that the Finance Minister can reply. దాంట్లో కూడా మనం అంతకన్నా టెక్నికల్ గా వెళ్లాల్సిన అవసరం లేదు. So, let us try to finish a little early, so that we can give the opportunity to the Hon'ble Finance Minister to come back on the appropriation bill. చెప్పండి, చంద్రశేఖర్‌రెడ్డి గారు,

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి: సార్, రూల్ 158 అప్రాప్రియేషన్ బిల్లు డిస్కస్ చేయాలని వుంది. అది కూడా డిమాండ్స్ అయిపోయిన నెక్స్ట్ డే అప్రాప్రియేషన్ మీద సేమ్ డే డిస్పోజ్ చేయమని వుంది. రూల్ 158, క్లాజ్ (iv) క్రింద ఏమని చెప్పారంటే, రిపిటిషన్ వుండకూడదు. డిమాండ్స్ ఒకవేళ డిస్కషన్ అయివుంటే రిపిటిషన్ వుండకూడదు. అన్‌ఫార్చునేట్లీ ఏ డిమాండ్స్‌పైన డిస్కషన్ జరగలేదు. Under Rule 158, Clause (iii) same day dispose చేయమని వుంది, same after noon అని కాదు. same day అంటే దాని మీనింగ్ ఏమిటంటే, డిమాండ్స్‌లో డిస్కషన్ అయి వుంటే, రిపిటిషన్ వుండకూడదని వుంది. ఇది చాలా ఇంపార్టెంట్ సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చంద్రశేఖర్‌రెడ్డి గారు, I want to advise you, Let us not go into the technicalities Considering today is situation. ఈరోజు వున్న పరిస్థితులను బట్టి, ఆర్థిక మంత్రిగారు ఒక రిక్వెస్ట్ చేశారు. దాన్ని మీరందరూ కూడా గౌరవిస్తే బాగుంటుందని అందరి అభిప్రాయం. ఎందుకంటే మనం ఉదయం ప్రాజెక్టులపై ఒక గంట చర్చిద్దామని మొదలుపెడితే దానిపై చర్చ సుమారుగా మూడు గంటల సమయం పట్టింది. Three hours we have discussed on that subject. So, please try to cooperate with the Government. It's a technical issue. Yes, Narendra Kumar garu, please conclude.

శ్రీ డి. నరేంద్రకుమార్: సార్, ఇది 15.12.2004వ తేదీన ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పిన స్టేట్‌మెంట్. ఆరోజు ఏమి చెప్పారంటే, రెగ్యులర్ కాంట్రాక్టు సిస్టమ్‌లో అయితే, వంద రూపాయల పనులకు ఆరు రేట్లు అధికంగా పే చేస్తారు. ఎస్టిమేట్లు ఒక రకంగా వుంటాయి. అగ్రిమెంట్లు ఒక రకంగా వుంటాయి. అగ్రిమెంటు వంద రూపాయలకైతే, చాలా ప్రాజెక్టుల్లో నాలుగు వందలు, ఆరు వందల కోట్లకు ఏ విధంగా పెరిగిపోయాయో అని చెప్పి చెప్పారు. తరువాత ఈ.పి.సి.లో క్వాలిటీ కంట్రోల్ గురించి కూడా ఆయన ఒక మాట చెప్పారు. క్వాలిటీ కంట్రోల్‌ను అతి ప్రధానంగా చేసే కార్యక్రమమే, మేము చేస్తున్నాం. ఐ.ఐ.టి. ఖరగ్‌పూర్ లాంటి సంస్థలు, టాటా కన్సల్‌టెంట్‌లాంటి సంస్థలు ఎగ్జిక్యూషన్‌లో ప్రతి ఈ.పి.సి. ని చేస్తాయని చెప్పి ముఖ్యమంత్రిగారు చెప్పారు.

అధ్యక్షా, నేను కోరేదేమిటంటే ముఖ్యమంత్రి గారిని, ఈరోజు మీరు, మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు సంవత్సరాల కాలం అయింది. ఆరోజు మేము మీ దృష్టికి తీసుకువచ్చాం. ఎందుకంటే ఈ.పి.సి. ఏదైతే తీసుకున్నారో, అది సరైన విధానం కాదు. దీనిలో పెద్దయెత్తున రాష్ట్ర ప్రభుత్వం మీద ఆర్థిక భారం పడబోతోంది. దీనివల్ల రాష్ట్ర ఖజానా పెద్దయెత్తున దోపిడికి గురౌతుందని చెప్పి మీ దృష్టికి తీసుకుని వచ్చాం. దాంట్లో ఆరోజున క్యాటగిరి-I, క్యాటగిరి-II అని కాంట్రాక్టర్లను పెట్టి, క్యాటగిరి-Iలో ఎవరైతే నవగ్రహాల సేవారు ఎవరైతే వున్నారో, తమకు కావల్సిన వారిని ప్రీ బిడ్ క్వాలిఫికేషన్స్‌లో తీసుకుని వచ్చి, వారికి కోట్ల రూపాయల పనులను అప్పజెప్పి, ఏ విధంగా ఇవాళ రాష్ట్ర ఖజానాపై ఆర్థిక భారం పడుతున్నటువంటి పరిస్థితుల్లో రోశయ్యగారికి ఆలోచించాల్సిన అవసరం వుందా, లేదా, అని చెప్పి నేను తెలియజేస్తున్నాను. నేను కోరేది ఒకటే, ఆర్థికశాఖ మంత్రిగారిని. ఈ.పి.సి. ప్రవేశపెట్టిన తరువాత, ఈ.పి.సి. క్రింద ఎన్ని టెండర్లు పిలిచారు. పిలిచిన తరువాత ఎంత పెరిగినాయి ఒక్క టెండర్ కూడా. దాని మీద మీరు ఖచ్చితంగా ఈ సభ ముందు ఒక ప్రకటన చేయాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను. ఇంకొకటి, నేను చెప్పేదేమిటంటే, ఇది బడ్జెట్. గౌరవనీయులైన రోశయ్య గారు, మీరు కూడా వినాలి సార్ నేను చెప్పేది. 2008-09వ సంవత్సరానికి మీ యొక్క బడ్జెట్ ప్రసంగం ఇది. దీనిలో రోశయ్య గారు ఏమి చెప్పారు ఆరోజు. పేజి నెంబర్ 12 సార్. గోదావరి నది నుంచి 160

టి.ఎం.సి.ల నీటిని మళ్లించి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో 12.20 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి దాదాపు రూ.17,875.00 కోట్ల వ్యయంతో ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును చేపడతామని చెప్పారు.

అధ్యక్షా, ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు టెండర్లు పిలిచేనాటికి ఎన్ని కోట్లు అయింది. రూ.38,000.00కోట్లు అయింది. అంటే, ఇది ఏమి ఈ.పి.సి., ఇది ఏమి మాయాజాలమని నేను అడుగుతున్నాను. ఎందుకంటే, మనం చూశాం. పి.సి.సర్కార్ యొక్క ఇంద్రజాలాన్ని మనం చూశాం. మీయొక్క బడ్జెట్‌లో ఈ సభలో మీరు చేసిన ప్రకటన ఏమిటి? టెండర్లు పిలిచే విషయంలో, ఇంకా నేను రోశయ్య గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు ఫిక్స్ చేసిన బెంచ్ మార్క్ ఏదైతే వుందో, ఐ.బి.ఎం. వ్యాల్యు రూ.34,000.00 కోట్లు అయితే,

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నరేంద్ర గారు కంక్లూడ్ చేయండి మీరు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: ఏంటిసార్ ఇది. ఈ.పి.సి. ఏ విధంగా దోపిడికి గురౌతుందని నేను చెబుతున్నాను. ఇవి మా మాటలు కాదు.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రోశయ్యగారు,

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నా మనవి ఒక్కటే. ఏమిటంటే, ఇలాంటివన్నీ కూడా, ఈ.పి.సి.కానివ్వండి, ఇలాంటివన్నీ కూడా డిమాండ్స్ మీద చర్చిస్తే, అర్థవంతంగా వుంటుంది. ప్రభుత్వం కూడా జవాబు చెప్పడానికి వీలుంటుంది. డిమాండ్స్ అన్నీ కూడా చర్చకే రాకుండా, అన్ని వదలిపెట్టేసి, అప్రాప్రియేషన్‌లో ఇరిగేషన్ డిమాండ్ మీద, అగ్రికల్చర్ డిమాండ్ మీద, రైన్‌ఫాల్ మీద, డ్రౌట్ మీద ఇవన్నీ కూడా డిస్కస్ చేసి, అప్రాప్రియేషన్ బిల్లులో ఎట్లా అప్రాప్రియేట్ అవుతుంది. మీరు చెప్పారు. ఏమనంటే, ఇది అప్రాప్రియేషన్ బిల్లు కాదు, మిస్‌అప్రాప్రియేషన్ బిల్లు అని. అది ఏమనంటే, తొమ్మిదేళ్లు మిస్‌అప్రాప్రియేషన్ బిల్లులు జరిగాయి. ఇప్పుడు ఇది అప్రాప్రియేషన్ బిల్లు జరుగుతూ వుంది. తేడా అర్థం చేసుకోండి.

(సభలో ట్రెజరీ బెంచి సభ్యులచేత చప్పట్లు)

స్పీకర్ సార్, నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఒకటిన్నర గంటలకు ఇది పూర్తిచేయాలి. ఇది ఇక్కడ పూర్తి అయి, ఈ ప్రాసెస్ అంతా అయిపోయి, కౌన్సిల్‌కు సాయంకాలం నాలుగు గంటలకు వెళ్లాలి. కనుక మరొకసారి కూడా తమరి ద్వారా అందరిని నేను కో ఆపరేట్ చేయమని అడుగుతున్నాను. డిమండ్స్ మీద చర్చ కావాలని మీ దగ్గర నుంచి వచ్చిన డిమండ్ కంటే, నేను ప్రతి రోజు,ప్రతి సందర్భంలో వాదించుకుంటూ వచ్చాను. టైమ్ అంతా వేస్ట్ చేసుకుంటున్నాం, డిమాండ్స్ మీద చర్చ చేయమని. ఆఖరుకు ఏ ఒక్క డిమాండ్ మీద కూడా చర్చ జరుగకుండానే మనం కాలక్షేపం చేశాం.

(అంతరాయం)

సార్, అప్రాప్రియేషన్ బిల్లు అనేది Constitutional obligation. ఈ చర్చ అట్లాంటి ఆబ్లిగేషన్ కాదు. అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలి. ఎక్కడైనా సరే, గవర్నమెంట్‌లో ఎవరు వున్నప్పటికి కూడా, అప్రాప్రియేషన్ బిల్లుకు వుండే ప్రాధాన్యతను గుర్తించి దయచేసి అపోజిషన్ పార్టీ కూడా, వాళ్లు కో ఆపరేట్ చేయాలి, అందరూ కో ఆపరేట్ చేయాలి, హౌజ్ అంతా. అప్రాప్రియేషన్ బిల్లు పూర్తిచేసి రెండవ హౌజ్ వుంది మనకు అప్పర్ హౌజ్. అక్కడకు కూడా బిల్లును తీసుకెళ్లి పాస్ చేయించుకోవాల్సిన అవసరం వుంది. అన్నిటికంటే మించి గవర్నర్ గారి సిగ్నేచర్ కూడా ఆబ్‌టైన్ చేయాలి.

మ.1.30

ఎప్పుడైనాసరే గవర్నమెంటులో ఎవరు వున్నప్పటికి కూడా అప్రాప్రియేషన్ బిల్లుకు వుండే ప్రాధాన్యతని గుర్తించి అపోజిషన్ పార్టీ వాళ్లు కోపరేట్ చేయాలి, అందరూ కోపరేట్ చేయాలి, ఈ హౌస్ అప్రాప్రియేషన్ బిల్లు పూర్తి చేసిన తరువాత మనకు అప్పర్ హౌస్ వున్నది అక్కడకి కూడా తీసుకుని వెళ్లి పాస్ చేయించుకోవలసిన అవసరం వుంది. అన్నీటి కంటే ముఖ్యంగా గవర్నగారి సిగ్నేచర్ కూడా అబ్టైన్ చేయాలి.

MR. DEPUTY SPEKER: Considering the exigencies that the Hon'ble Minister has expressed in this House, I request you all to cooperate and go on with the business and let us complete the business quickly. Narendra Garu, please conclude.

శ్రీ డి.నరేంద్రకుమార్: రోశయ్యగారు ఎంతో జ్ఞాని నేను కాదు, ఎందుకంటే ఆయనకు వున్న అంత అనుభవం లేదు నా వయస్సు. నేను వారికి చెప్పేది ఏమంటే, స్పీకర్‌గారి దగ్గరకు డిమాండ్స్ మీద చర్చ కావాలి కాబట్టి సాయంత్రం పూట కూడా సభను నడపండని మేము ఏన్నోసార్లు వెళ్లినాము. డిమాండ్స్ అన్నిటి మీద చర్చ జరుపుదాము తప్పనిసరిగా ఈ సభలో అన్ని అంశాలు చర్చ జరిగేందుకు మేము సహకరిస్తామని చెప్పాము. రోశయ్యగారికి నేను చెప్పేది ఏమంటే , ఇది ఎవరిది సర్ (ఒక పుస్తకాన్ని సభలో చూపిస్తూ ) రోశయ్యగారు ఈ సభలో చెప్పింది సర్, ఈ సభలో చెప్పారు ఆయన, 12 లక్షల 20 వేల ఎకరాలకు 17,875 కోట్ల రూపాయలు ప్రాథమికమైన అంచనా వేశామని చెప్పారు. అంచనావేసిన తరువాత ఎట్లా వుంటుంది ఒక 5 శాతం అటు ఇటు వుంటుంది. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు మీద టెండర్లు 38 వేల కోట్ల రూపాయలు, ఇది ఎవరి డబ్బు? ప్రజల డబ్బు, ఈనాడు ప్రజాధనం దుర్వినియోగం అవుతావుంటే ఆర్థిక మంత్రిచెప్పింది దానిని ఆయన దృష్టికి తీసుకొని వస్తే........................

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,ఆ 38 వేల కోట్ల రూపాయలు టెండర్లు పిల్చిన తరువాత జరిగిన ఎన్నికల్లో ఎవరు గెల్చారు అండీ, ఏవరండీ గెల్చింది? ఎంతసేపు వున్నా కూడా ప్రజలయొక్క తీర్పు అంటే అసలు గౌరవం లేని వాళ్లు, ప్రజల తీర్పు అంటే ఏ కొంచెము గౌరవం వున్నా కూడా ఇట్లా అనవసరమైన మాటలు అన్ని మాట్లాడరు. ఇవాళ 1.30 గంటలకు తప్పనిసరిగా అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి ఓటింగ్ కావాలని చెప్పి నిన్నటి నుంచి చెబుతూనే వున్నారు కదా? ఇవాళ ఉదయం 9.30గంటలకు క్వొశ్చన్ అవర్ అయిపోవాలని చెప్పి అంటే 9.30 గంటలకు అప్రాప్రియేషన్ బిల్లు మొదలు పెడదామని అన్నాము. కాని మళ్లీ ప్రాజెక్టులకు సంబంధించి కావాలని చాలా ముఖ్యమైన చర్చ ప్రతిపక్షాలు అడుగుతున్నారు అంటే సరే గంటలో పూర్తి చేయాలనిచెప్పి 9.30 నుంచి 10.30 వరకు చర్చ పూర్తి చేసుకొని, 10.30 గంటలకు అప్రాప్రియేషన్ బిల్లు మొదలు పెట్టి వుంటే ఇప్పటికి 1.30 గంటలకు ఓటింగ్ అయ్యేది. అట్లా కాకుండా, ఇప్పుడు ఈ చర్చలు అన్నీ చేయా

లంటే వీలు లేదు,సమయం లేదు. కాబట్టి I request you to call Mr. Rosaiah to reply briefly and ….

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీరు కన్‌క్లూడ్ చేయండి Please conclude. When the Government has requested you to conclude repeatedly ఇన్ని సార్లు ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు మిమ్మలను రిక్వెస్టు చేస్తున్నప్పుడు You should also take it as your duty to cooperate with the Government. దాని గురించి ప్రత్యేకంగా చెప్పారు. because you are going into the details, which should have taken up in the demands. Please conclude Narendra garu.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెబుతూ రాష్ట్ర ప్రజలు అధికారం ఏవరికి ఇచ్చారని, ఇక్కడ వుండే మా నాయకుడు ప్రజలు మీకు అధికారం ఇచ్చారు మేము అభినందిస్తున్నాము అని కూడా చెప్పారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చారంటే ★★• ఏమన్నా లైసన్సు ఇచ్చారా? ప్రజలు మిమ్ములను ★★

(అంతరాయం)

ఎందుకంటే ఇది ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసిన జలయజ్ఞం వెబ్‌సైట్‌లోకి వెళ్లి తీసుకున్నది. దానిలో చెప్పిన మాట 12 లక్షల ఎకరాలకు నీరు అందించేందుకు 38 వేల కోట్ల రూపాయలు అని చెప్పి. రోశయ్యగారిని నేను కోరేది ఏమంటే ఆర్థిక మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వం అ అంటే ఏమిటి ఒక ట్రస్టీ, ప్రజల ధనాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంటే, నిలువు దోపిడి, ప్రభుత్వ ఖజానాని దోచుకుంటూ వుంటే ఇవాళ ఆర్థిక మంత్రిగారు నేను చూస్తావుంటానని అంటే ఎట్లా సమంజసం? ప్రాజెక్టులు వున్నాయి చెప్పాలి కాని ఒక్క ప్రాణ హిత- చేవెళ్ల ప్రాజెక్టు మాత్రమే మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నేను కోరేది రాష్ట్ర ప్రజలయొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని జలయజ్ఞం పేరుతో జరుగుతున్న ఈ దోపిడిని, ఇపిసి సిస్టమ్ క్రింద వేల కోట్ల రూపాయల దోపిడిని ఆర్థిక మంత్రిని అరికట్టమని చెప్పి చేతులు ఎత్తి మిమ్ములను వేడుకుంటున్నాను. ఈ సభలో చాలా సార్లు చెప్పారు.

ఈ సభలో ఈ ప్రభుత్వం పెట్టిన స్టేట్‌మెంటు, నేను అడుగుతున్నా ను 2004-07 సంవత్సరాలలో జలయజ్ఞం క్రింద 40వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత 12 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామని సభలో స్టేట్‌మెంటు పెట్టారు. కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చామని చెప్పారు. 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత మీరు స్టేట్‌మెంటు పెట్టిన తరువాత 4 ఎకరాలకు అయినా అన్నీ ప్రాజెక్టుల క్రింద నీరు ఇచ్చారా అని నేను అడుగుతున్నాను.

MR. DEPUTY SPEAKER : One member from Praja Rajyam.

(interruptions)

Narendra Garu, I will be forced to withdraw your mike. Please conclude immediately. You have taken sufficient time. Please conclude.

• Expunged as ordered by the Chair

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఈ సభలో మనం ఎందుకు వున్నాము. 12 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామని ఈ సభలో స్టేట్‌మెంటు పెట్టారు. రోశయ్యగారు ఈ సభలో పెట్టిన ఎకానమిక్ సర్వే చూస్తే 1998-99లో 22 లక్షల 86 వేల హెక్టార్లకు కెనాల్స్ క్రింద నీరు ఇస్తే 2007-08లో 22.50 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. మరి మీరు చెబుతున్న జలయజ్ఞ ఫలాలు ఏమైనట్లు?

MR. DEPUITY SPEAKER : Mr. Kannababu from Praja Rajyam

(అంతరాయం)

శ్రీ కె. కన్నబాబు: అధ్యక్షా, అనుమతి ఇచ్చినందుకు కృతజ్ఞతలు,

(అంతరాయం)

ఇది ఏమన్నా రెండు పార్టీల వ్యవహారమా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: అందరు కూర్చోండి. First of all, all of you sit down. Please cooperate. That is not the way to do it.

శ్రీ కె. కన్నబాబు(కాకినాడ-రూరల్): అధ్యక్షా, ఈ బడ్జెటు సమావేశం ముగింపు రోజున ఎవరు అవు నన్నా, కాదన్నా ,రాజ్యాంగం ప్రకారం వున్న అబ్లిగేషన్ ద్వారా ఖచ్చితంగా మనం ఈ ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదించుకుంటాము.

మ.1.40

అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశాలు నాలాంటి 147 మంది కొత్త శాసన సభ్యులకు తొలి సమావేశాలు. మాకు ఎలాంటి అనుభవం కలిగిందో మా ద్వారా మీరు తెలుసుకోండి.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి స్పీకర్ సార్ ఇది ఏమిటి అని కామెంట్స్)**

SRI K.ROSAIAH : Sub-Rule 4 of Rule 158 pertaining to Appropriation Bill, of Rules of Procedure and Conduct of Business in the A.P.Legislative Assembly, reads as follows:

(4) The debate on an Appropriation Bill shall be restricted to matters of public importance of administrative policy implied in the grants covered by the Bill which have not already been raised while the relevant demands for grants were under consideration.

(5) The Speaker may, in order to avoid repetition of debate, require m embers desiring to lake part in discussion on Appropriation Bill to give advance intimation of the specific points they intend to raise, and he may withhold the permission for raising such of the points as in his opinion appear to be repetition of the matters discussed on demand for grants or as may not be of sufficient public importance. సార్, చాలా క్లియర్‌గా ప్రోసీజర్స్ వున్నాయి. రిపిటేడ్‌గా చెబుతున్నాను డిమాండ్ పైన చర్చించాల్సినటువంటి అంశాలు మీరు జనరలైజ్ చేసి ఒకటి కాదు. వర్షం పడలేదని అన్నారు రిలవెంట్, కరువు డిక్లేర్ చేయలేదు రిలవెంట్, ఏమి ఏమిటో ఎక్కడో సంపాదించి మీ ప్రైవేట్ కంపెనీలో పెట్టుకున్నారని అంటారు. వారు ఆ మాట అంటే మా వాళ్ల

ఏమి అంటున్నారంటే అక్కడ 10 ఎకరాలు, ఇక్కడ 10 ఎకరాలు తీసుకొని సంపాదించుకున్న వాళ్లు వున్నారని వాళ్లు అంటున్నారు. ఎక్కడికి పోతుంది సార్, అప్రాప్రియేషన్ బిల్లు మీద డిబేట్ ఇదా?

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఒక నిమిషం వినండి. నార్మల్లీ మనకు సమయం వుంటే తప్పకుండా ప్రతిఒక్కరూ చర్చించుకోవడానికి అవకాశం వుండేది. కాని, considering the situation, you should appreciate, the Government has come forward to give you 3 hours of time on the Babli and Krishna waters issues. Considering all this, you should cooperate and understand with the present situation .

Kannababu Garu please conclude.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె. కన్నబాబు: అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశాల మొత్తం చివరి రోజున కొత్త సభ్యుల తరపున ఒక విషయం ముందు మాట్లాడదలుచుకున్నాను. మాకు ఏమి అనిపిస్తుందంటే ఈ సీనియర్‌లను గనుక మేము ఆదర్శంగా తీసుకుంటే.........

(తెలుగు దేశం పార్టీ సభ్యులు ముఖ్యమంత్రి గారి కనుసన్నలలో సభ నడిస్తే ఎట్లా సార్ అని కామెంట్స్)

మేము ఎందుకు వచ్చామో మరిచిపోయి, వారిని అనుసరించాల్సిన పరిస్థితి గానీ వస్తే, మేము కూడా బయట నవ్వుల పాలు అవుతాం. నిజంగా ఈ సమావేశాలలో మనం ప్రజా సమస్యల మీద చర్చించామా? ఏదైనా ఒక సమస్యకైనా పరిష్కారాలు కనుగొన్నామా? మొత్తం మీద చూస్తే ఎలాగు వుందంటే తమల పాకుతో నీవు ఒకటి అంటే తలుపు చెక్కతో నేను రెండు అంటా అనే ఒక సామెత గుర్తుకు వస్తుంది.

(తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి డి. నరేంద్ర కుమార్‌కు రెండు నిమిషాలు మాట్లాడడానికి మైక్ ఇవ్వవలసిందిగా కోరసాగారు)

వాళ్లను వీళ్లు వీళ్లు వాళ్లను తిట్టి పొడుచుకోవడం తప్పించి, ప్రజా సమస్యల మీద ఈ సెషన్‌లో ఒక దాని మీద ఒక కన్‌క్లూజన్‌కు రాలేకపోయాం. లక్ష మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను పెట్టారు. మొదటి త్రైమాసికం చూసుకుంటే 3 వేల కోట్ల రూపాయల ఆదాయం తగ్గిపోయింది. దీని బట్టి చూస్తే ఖచ్చితంగా ఈ ఏడాది లక్ష కోట్ల బడ్జెట్ ..........

MR.DEPUTY SPEAKER: Repeatedly you the 4 Members only are coming to the podium and 4 of you are being used all the time to go to the podium. Please do not interrupt the proceedings of the House like this. It is not correct. I cannot appreciate. If you want to be here, I will start reading the Bill.

**The Andhra Pradesh Appropriation (No.3,4,5,6,7,8,9 and 10) Bills, 2009**

Sri K. Rosaiah (Minister for Finance) : Sir, I beg to move that –

"The Andhra Pradesh Appropiation No.(3) Bill, 2009 (L.A.Bill No. 14 of 2009"

"The Andhra Pradesh Appropriation No.(4) Bill, 2009 (L.A.Bill No. 15 of 2009"

"The Andhra Pradesh Appropriation No.(5) Bill, 2009 (L.A.Billl no. 16 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (L.A.Bill lNo.17 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (L.A.Bill no. 18 of 2009)"

"The Andhra Pradesh Appropriation (N o.8) Bill, 2009 (L.A.Bill lNo. 19 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (L.A.Bill No.20 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (L.A.Billl No. 21 of 2009)"

be taken into consideration.

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is that –

"The Andhra Pradesh Appropriation (No3) Bill, 2009 ( L.A. Bill No.14 of 2009)

"The Andhra Pradesh Appropriation No.(4) Bill, 2009 (L.A.Bill No. 15 of 2009"

"The Andhra Pradesh Appropriation No.(5) Bill, 2009 (L.A.Billl no. 16 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (L.A.Bill lNo.17 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (L.A.Bill no. 18 of 2009)"

"The Andhra Pradesh Appropriation (N o.8) Bill, 2009 (L.A.Bill lNo. 19 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (L.A.Bill No.20 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (L.A.Billl No. 21 of 2009)"

be taken into consideration."

I shall now put the motion to vote.

(Pause)

The motion was adopted and the Bills were considered.

**Clause 2, Schedule Clause 1, Enacting Formula and Long Title**

MR.DEPUTY SPEAKER:- The Question is:

**(Pause)**

That Clause 2, Schedule Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause-2, Schedule Clause-1, Enacting Formula and long title were added to the Bill.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Finance to move for passing the Bills.

SRI K. ROSAIAH ( Minister for Finance) : Sir, I beg to move that --

"The Andhra Pradesh Appropriation (No3) Bill, 2009 ( L.A. Bill No.14 of 2009) "

"The Andhra Pradesh Appropriation No.(4) Bill, 2009 (L.A.Bill No. 15 of 2009"

"The Andhra Pradesh Appropriation No.(5) Bill, 2009 (L.A.Billl no. 16 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (L.A.Bill lNo.17 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (L.A.Bill no. 18 of 2009)"

"The Andhra Pradesh Appropriation (N o.8) Bill, 2009 (L.A.Bill lNo. 19 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (L.A.Bill No.20 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (L.A.Billl No. 21 of 2009)"

Be passed.

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is that--

"The Andhra Pradesh Appropriation (No3) Bill, 2009 ( L.A. Bill No.14 of 2009)

"The Andhra Pradesh Appropriation No.(4) Bill, 2009 (L.A.Bill No. 15 of 2009"

"The Andhra Pradesh Appropriation No.(5) Bill, 2009 (L.A.Billl no. 16 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (L.A.Bill lNo.17 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (L.A.Bill no. 18 of 2009)"

"The Andhra Pradesh Appropriation (N o.8) Bill, 2009 (L.A.Bill lNo. 19 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (L.A.Bill No.20 of 2009)"

"The Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (L.A.Billl No. 21 of 2009)"

Be passed."

(Pause)

The motion was adopted and the Appropriation Bills 3 to 10 were passed.

MR.DEPUTY SPEAKER: I have received notices of breach of privilege and contempt of the House from Sri K.Rosaiah, Minister for Finance and Legislative Affairs and Sri Bhatti Vikramarka Mallu, Government Chief Whip that Sri P.Kista Reddy and others with regard to a false and misleading report published in the Andhra Jyhothi Daily dated 27th August,2009 about the proceedings of the House.

Under Rule 173 of Rules of Procedure, the Hon'ble Speaker has referred the matter to the Committee of Privileges for examination, investigation and report.

పదమూడవ శాసనసభ రెండవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

## STATISTICS FOR THE SECOND SESSION
## FROM 24.07.2009 TO 01.09.2009

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | ::: | 27 |
| 2. | No. of Hours for which the Assembly worked | ::: | 128 Hrs. 10 Mts. |
| 3. | No. of starred Questions answered orally | ::: | 220 |
| 4. | No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | ::: | 80 |
| 5. | No. of Short Notice Questions answered | ::: | 13 |
| 6. | No. of supplementaries answered | ::: | 625 |
| 7. | No. of Notices Under Rule 344 admitted and Statements made by the Ministers | ::: | 1 |
| 8. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 01.09.2009. | ::: | 24 |
| 9. | No. of answers to Starred Questions placed on the Table of the House on 01.09.2009. | ::: | 87 |
| 10. | No. of answers to SNQs placed on the Table of the House on 01.09.2009. | ::: | 41 |
| 11. | No. of Speeches made by the Members | ::: | 245 |
| 12. | No. of Statements made by the Ministers | ::: | 26 |
| 13. | No. of Bills Introduced | ::: | 15 |
| 14. | No. of Bills Passed | ::: | 14 |
| 15. | No. of Short Discussions discussed | ::: | 4 |

## PARTY POSITION IN THE ASSEMBLY AS ON 01.09.2009

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 155 |
| 2. | Telugu Desam Party | ::: | 92 |
| 3. | Praja Rajyam Party | ::: | 18 |
| 4. | Telangana Rashtra Samithi | ::: | 10 |
| 5. | All India Majlis Ittehad-Ul-Muslimeen | ::: | 7 |
| 6. | Communist Party of India | ::: | 4 |
| 7. | Bharatiya Janata Party | ::: | 2 |
| 8. | Communist Party of India (Marxists) | ::: | 1 |
| 9. | Lok Satta Party | ::: | 1 |
| 10. | Independents | ::: | 3 |
| 11. | Nominated | ::: | 1 |
| 12. | Vacant | ::: | 1 |
| | **Total** | ::: | **295** |

**MR.DEPUTY SPEAKER: With the consent of the House, I adjourn the House SINE DIE.**

At 1.48 p.m. the House was adjourned SINE DIE.